ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha

'రేవ్'లో పాల్గొన్న ఇద్దరు నటులకు డ్రగ్స్ పాజిటివ్ 3లో

జులై 4న బ్రిటన్ పార్లమెంటు ఎన్నికలు 5లో

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
24-5-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 114 పేజీలు: 12 వెల: 6.50

# అల్లర్ల కేసులో మరికొందరు?



**● విచారణ జరుపుతున్నామన్న సిఇఒ ఎంకె మీనా ● మాచర్ల ఘటనలో పిన్నెల్లిపై కఠినమైన సెక్షన్లతో కేసులు ● ఇప్పటిదాకా వచ్చింది ప్రాథమిక నివేదికే ● ఇసి నుంచి ఎటువంటి విడియో బహిర్గతం కాలేదు ● 25 నుంచి స్ట్రాంగ్‌రూమ్‌ల పరిశీలన: సిఇఒ**

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** పల్నాడు జిల్లాలో ఎన్నికల పోలింగ్ సందర్భంగా చోటు చేసుకున్న హింసాత్మక ఘటనల్లో మరి కొందరి ప్రమేయంపై విచారణ నిర్వహిస్తున్నామని ఎపి ఎన్నికల సంఘం ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా స్పష్టం చేసారు..మాచర్ల నియోజకవర్గం పరిధిలోని పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో ఇవిఎం ధ్వంసం చేసిన ఘటనలో ఎంఎల్‌ఎ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాత్ర ఉందనే స్పష్టమైన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు.వెబ్ క్యాస్టింగ్ ద్వారా ఇది గుర్తించామన్నారు.సిసి పుటే జీలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇవిఎంలను ధ్వంసం చేసిన ఘటనలో సరైన సమాచారం ఇవ్వనందున విధుల్లో ఉన్న పీవో,ఏపీవోలను సస్పెండ్ చేయాలని ఆదేశించినట్లు స్పష్టం చేసారు.గురువారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్ట్ విషయంలో ఇసి సీరియస్‌గా ఉందన్నారు.త్వరలో అరెస్ట్‌పై ప్రకటన చేస్తామన్నారు.ఆయన అరెస్ట్ విషయంలో ఎస్పీ,డీఎస్పీలతో కూడిన 8 మంది పోలీసు బృందాలు పనిచేస్తున్నాయన్నారు. పిన్నెల్లిని ఎట్టి పరిస్థితుల్లో వదిలేది లేదన్నారు. ఘర్షణలకు బాధ్యులైన వారి విషయంలో తమకు వివక్ష లేదన్నారు. నేరంతో సంబంధం ఉన్న ఎవ్వరు తప్పించుకోలేరని తెలిపారు. మాచర్ల నియోజకవర్గంలో ఉన్న సున్నిత పరిస్థితుల రీత్యా టిడిపి నేతలు ఘర్షణల్లో గాయపడిన తమ కార్యకర్తలను పరామర్శించేందుకు అక్కడకి వెళ్తామనడం మంచిది కాదన్నారు.ఇప్పుడిప్పుడే పరిస్థితులు అదుపులోకి వస్తున్నాయన్నారు.. పరామర్శలకు ఈ సమయంలో వెళ్లొద్దని రాజకీయ నేతలకు విజ్ఞప్తి చేసారు. బయటి నుంచి నేతలె వరూ పరామర్శకు వెళ్లకూడదు. ఎవరిని ఆ గ్రామాలకు వెళ్లనీయ వద్దని సూచనలు జారీ చేసారు. పాల్వాయిగేట్ పోలింగ్ కేంద్రంలో పిన్నెల్లి ఇవిఎంను ధ్వంసం చేసిన దృశ్యాలు ఇసి >>2



# పిన్నెల్లికి హైకోర్టులో ఊరట


## జూన్ 4 తర్వాతే ఆయనపై చర్యలు

**నోటీసు ఇస్తే చాలదా? అంత అత్యుత్సాహం ఎందుకు?: ఇసిని ప్రశ్నించిన హైకోర్టు**

**పిన్నెల్లి ముందస్తు బెయిలు పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం**

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** మాచర్ల ఎంఎల్‌ఎ పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై జూన్4వరకు ఎటువంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశించింది. ఆయనతో పాటు,ఆయా నియోజకవర్గాల్లో అభ్యర్థులుగా పోటీ చేసిన జెసి అస్మిత్‌రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితర నేతను అరెస్ట్ చేయవద్దని తెలిపింది. జూన్ 5వ తేది ఉదయం 10గంటల వరకు వారిపై చర్యలు వద్దన్నది.పిన్నెల్లి విషయంలో ఎలక్షన్ కమీషన్ ఎందుకు అత్యంత ఉత్సాహం ప్రదర్శించిందని హైకోర్టు ప్రశ్నించింది. ఆయన ఆపాదించిన కేసులన్ని ఏడేళ్ల శిక్ష పరిధిలోని వన్నారు.ఇందుకు సంబందించిన అంశంలో సుప్రీంకోర్టు వారిని టచ్ చేయవద్దని స్పష్టమై ఆదేశాలు ఇచ్చిందన్నారు. పిన్నెల్లికి నోటీసు ఇస్తే సరిపోతుంది. ఎందుకు ఉన్నతాధికారులతో బృందాలు ఏర్పాటు చేయాలా! చట్టం గురించి ఆలోచించారా? అని హైకోర్టు అసహనం ప్రదర్శించింది. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థి కౌంటింగ్ రోజు ఉండకుండా చేస్తారా, ఎన్నికల సంఘం ప్రధాన అధికారి తన పరిధికి మించి వ్యాఖ్యానించడం సరికాదని పిన్నెల్లి తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకుని వెళ్లారు. తనపై ఉన్న తాజా కేసుల్లో ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు.వేసవి ప్రత్యేక సింగిల్ బెంచిలో ఆయన తరపున న్యాయవాది లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేసారు.

ఎపిలో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎంను ధ్వంసం చేసిన ఘటనలో నేరారోపణను ఎదుర్కొంటున్న ఆ అసెంబ్లీ సిట్టింగ్ ఎంఎల్‌ఎ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ముందుస్తు బెయిల్ కోసం ఎపి హైకోర్టును ఆశ్రయించారు.పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలో పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో జరిగిన ఘటనను కేంద్రం ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించింది. వెబ్‌క్యాస్ట్ ఆధారంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ ఘటనలో కీలక పాత్ర ఎంఎల్‌ఎ పిన్నెల్లిదని వ్యాఖ్యానించింది. ఈనెల20న ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలీసులు పిన్నెల్లిని ఎ-1 నింది >>2



# 11 అంతర్జాతీయ నగరాలు కనుమరుగు!

## సముద్ర తీర నగరాలకు ముంపు ముప్పు

**పర్యావరణవేత్తల హెచ్చరికలు**

**న్యూఢిల్లీ, మే 23:** ప్రపంచ వ్యాప్తంగా ఉష్ణోగ్రతల్లో వస్తున్న మార్పులు, సముద్ర మట్టాలు కూడా పెరుగుతున్నాయి. దీనితో కోస్తాతీరప్రాంత నగరాలకు ముంపు ముప్పు ఎప్పుడూ ఎదురవుతోంది. రానున్న కాలంలో ప్రపంచంలోని కొన్ని దేశాలకు సంబంధించిన నగరాలు మాయం అయ్యే ప్రమాదం కూడా ఉందని వాతావరణ శాస్త్రవేత్తలు అధ్యయనంలో తేలింది. ఇప్పటికే కొన్ని నగరాలు కుచించుకునిపోతున్నాయి. సముద్రమట్టాలుపెరుగుతుండటంవల్లనే కోస్తాను మరింత కోతకు గురిచేస్తున్నాయి. ఈ ప్రభావంతో తీరప్రాంత నగరాలు మటుమాయం అవుతున్నాయి. మరికొన్నినగరాల్లో అత్యధికంగా భూగర్భజలాలను వెలికితీయడంవల్ల ఒత్తిడిపెరిగిపోతున్నది. భూమిపై ఒత్తిడిపెరిగి కుచించుకుపోతున్నట్లు తేలింది. మొత్తం 11 నగరాలు ఈకోవకు చెందినవేనని తేలింది. ప్రపంచ ఆర్థికవేదిక అధ్యయనంలో కూడా ఈ నగరాలకు ముంపు ముప్పు మరింతగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇండోనేసియాలోని జకార్తా >>2

# 'రెమాల్' తుఫాను హెచ్చరిక

## రాష్ట్రంపై ప్రభావం తక్కువే

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినట్లు విజయవాడ వాతావరణ శాఖ కార్యాలయం వెల్లడించింది. దీని ప్రభావంతో రాబోయే రెండు రోజుల్లో ఇది ఈశాన్య దిశగా కదులుతూ శుక్రవారం ఉదయానికి వాయుగుండంగా, శనివారం సాయంత్రానికి తుపానుగా బలపడి ఈశాన్య, వాయవ్య బంగాళాఖాతానికి చేరుకునే అవకాశముందని తెలిపింది. ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తా తీరాలకు సమీపంలో అల్పపీడనం ఉందన్నారు.ఇది వాయుగుండంగా మార్పు చెందితే క్రమంగా తుపానుగా బలపడుతుందని వాతావరణ శాఖ తెలిపింది.అదే జరిగితే దీనికి ఒమన్ సూచించిన 'రెమాల్' అనే పేరును పెట్టనున్నారు.

అయితే రేమాల్ తుఫాను ప్రభావం రాష్ట్రంపై పెద్దగా ఉండదన్నారు. ఒడిశా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. రుతుపవనాల విస్తరణ ఈ అల్పపీడనంపై ఆధారపడి ఉంటుందని చెబుతున్నారు. సముద్రం అల్లకల్లోలంగా మారనున్న నేపథ్యంలో మత్స్యకారులు ఆదివారం వరకు సముద్రంలో చేపల వేటకు వెళ్లకూడదని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది.

అల్పపీడనం ప్రభావం ఎపిలోను రాష్ట్రవ్యా >>2

# ఆ వార్డుల్లో రీపోలింగ్ జరపండి

## హైకోర్టును ఆశ్రయించిన మంత్రి అంబటి, చెవిరెడ్డి

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల పోలింగ్ పై మంత్రి అంబటి రాంబాబు ఎపి హైకోర్టును ఆశ్రయించారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో 236,237,253,254 వార్డుల్లో రీ పోలింగ్ నిర్వహించాలని పిటిషన్ దాఖలు చేశారు. ప్రతి వాదులుగా ఇసి, సిఇఒ సహా ఐదుమందిని చేర్చారు. ఈ పిటిషన్ను ధర్మాసనం విచారణ చేపట్టింది.ఇదే అంశంపై ఒంగోలు పార్లమెంటు వైకాంగ్రెస్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు.ఈ పిటిషన్‌ను హైకోర్టు విచారణకు స్వీకరించింది.ఈ రెండు పిటిషన్లు కలిపి హైకోర్టు సమ్మర్ వేకేషన్ ప్రత్యేక కోర్టు విచారణ జరుపుతుంది.

ఎన్నికల పోలింగ్ సమయంలో పోలీసుల సహకారంతో టిడిపి కార్యకర్తలు పలు పోలింగ్ కేంద్రాల్లో దాడులు నిర్వహించారని, రిగ్గింగ్ చేసారని ఆయన ఆరోపించారు.ఇదే అంశంపై ఆయన ఇటీవల సిట్ బృందం విచారణ సందర్భంలో వారిని కలుసుకుని పిర్యాదు చేసారు.

ఇసికి ఈ అంశంపై ఫిర్యాదు చేసారు.ఈ క్రమంలో ఇదే అంశంపై అంబటి రాంబాబు హైకోర్టును ఆశ్రయించారు.పిటిషన్ ప్రతి వాదులుగా ఉన్న ఇసి, సిఇఒ,మరో అయిదుగురికి హైకోర్టు నోటీసులు చేసే అవకాశం ఉంటుందన్నారు. దీనిపై శుక్రవారం హైకోర్టు వేకేషన్ కోర్టు విచారణ చేపట్టే అవకాశం ఉంది.

ఇప్పటికే రాష్ట్రంలో ఎక్కడా రీపోలింగ్ నిర్వహించే పరిస్థితులు లేవని ఎపి సిఇఒ ముఖేష్‌కుమార్ మీనా ప్రకటించిన నేపథ్యంలో సత్తెనపల్లిలో రీపోలింగ్ కోరుతూ అంబటి హైకోర్టును ఆశ్రయించారు.ఆయన పిటిషన్‌పై హైకోర్టు ఎలా స్పందిస్తుందనే అంశం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# నేటినుంచి టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

**విజయవాడ, మే23, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఈ నెల 24 నుంచి జూన్ 3 వరకు నిర్వహించనున్న పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహిస్తున్నారు.మొత్తం 1,61,877 మంది హాజరుకానున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకుడు దేవానందరెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు పరీక్షలు ఉంటాయన్నారు. హల్ టిక్కెట్లును విద్యార్థులు నేరుగా డౌన్‌లోడ్ చేసుకొనేందుకు వీలుగా వెబ్‌సైట్‌లో ఉంచామని తెలిపారు.ఇప్పటికే 90శాతం వరకు వీటిని తీసుకున్నట్లు వివరించారు.పబ్లిక్ పరీక్షల్లో కొన్ని సబ్జెక్టులులో ఉత్తీర్ణులు కానివారు. కారణాంతరాల వలన పరీక్షలు రాయలేని వారికి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల్లో అవకాశం కల్పించామన్నారు. దీని వలన విద్యార్థులకు ఒక విద్యాసంవత్సరం వృధా కాకుండా వెంటనే ఇంటర్, సమాంతర కోర్సుల్లో చేరే అవకాశం ఉంటుందన్నారు.

అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 24,25,27 తేదీల్లో మొదటి, ద్వితీయ, తృతీయ భాషాసబ్జెక్టులు, 28,29,30,31 తేదీల్లో గణితం, భౌతికశాస్త్రం, జీవశాస్త్రం, సాంఘికశాస్త్రం పరీక్షలు ఉంటాయని వివరించారు. జూన్ 1,3 తేదీల్లో ఓఎస్ఎస్ పేపర్-1,2 నిర్వహిస్తున్నామని వివరించారు. ఈపరీక్షలు సందర్భంగా పరీక్షా కేంద్రాలవద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసామ న్నారు. పరీక్షలు రాసే విద్యార్థులు నిర్దేశిత సమ యానికల్లా ముందే ఎగ్జామ్స్ సెంటర్‌కు చేరుకోవాలన్నారు.ప్రతి పరీక్షాకేంద్రంలోను చూచి రాతకు అవకాశం ఇవ్వకుండా సాంకేతిక నిఘా ఉంటుందన్నారు. పరీక్షా పేపరుకు సంబంధించి >>2

# కౌంటింగ్‌కు గట్టి భద్రత



గురువారం ఓట్ల లెక్కింపుపై జిల్లా కలెక్టర్లతో మాట్లాడుతున్న సిఇఒ మీనా

**కచ్చితమైన ఫలితాలు త్వరితగతిన ప్రకటించేలా ముందస్తు ఏర్పాట్లు**

**పోస్టల్ బ్యాలట్ల లెక్కింపునకు ప్రత్యేక టేబుళ్లు**

**పోలీసులు నిరంతరం అప్రమత్తం**

**అధికారులకు ఆదేశాలిచ్చిన సిఇఒ మీనా**

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి వచ్చేనెల 4వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ ఖచ్చితమైన ఫలితాలను త్వరితగిన ప్రకటించేలా అన్ని ముందస్తు ఏర్పాట్లు ప్రణాళికా బద్ధంగా చేసుకోవాలని సూచించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ఓట్ల లెక్కిపునకు చేస్తున్న ఏర్పాట్లను సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెదురు మదురు సంఘటనల మినహా అందరి సమిష్టి కృషితో ఈనెల 13న రాష్ట్రంలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. అదే స్ఫూర్తితో వచ్చే నెల 4న జరగనున్న ఓట్ల లెక్కిపు కార్యక్రమానికి ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేసుకుని విజయవంతంగా నిర్వహించాలని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులను ఆయన కోరారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద పటిష్టమైన >>2



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

# తిరుమలనుంచి వస్తూ లారీని ఢీకొన్న కారు

## ఒకరు మృతి, నలుగురికి తీవ్ర గాయాలు

**దుత్తలూరు,మే 23,ప్రభాతవార్త:** దుత్తలూరు మండలం దుత్తలూరు సమీపంలోని 565 జాతీయ రహదారిలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందగా మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి.ప్రకాశం జిల్లా సియస్ మండలం ఉప్పలపాడుకు చెందిన ఒక కుటుంబానికి చెందిన మొక్కు తీర్చుకునేందుకు కారులో తిరుమలకు వెళ్లారు. >>2

# అబూజ్‌మడ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

## ఏడుగురు మావోయిస్టులు మృతి

**చర్ల, ప్రభాతవార్త :** ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని దండకారణ్యం వరుస ఎన్‌కౌంటర్‌లతో దద్దరిల్లుతోంది. నక్సల్స్‌తో శాంతి చర్చలకు తాము సిద్ధమే అని ప్రకటించిన ఛత్తీస్‌ఘడ్ హోం శాఖ మంత్రి విజయ్‌శర్మ ప్రకటించిన కొద్ది గంటల్లోనే కాల్పులు చోటు చేసుకోవడం గమనార్హం. మావోయిస్టుల కంచుకోట అయిన అబూజ్‌మడ్‌లో మావోయిస్టులు పెద్ద ఎత్తున సమావేశం అయ్యారని తెలుసుకున్న పోలీసు అధికారులు ఉమ్మడి ఆపరేషన్ చేపట్టింది. నారాయణపూర్, బీజాపూర్, దంతెవాడ జిల్లాలోని సరిహద్దులో అబుజ్‌మద్ ప్రాంతం ఉంది. ఈ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయ్యారన్న దాంతో సుమారు 1000 మంది వరకు డీఆర్‌జీ, కోబ్రా, ఎస్‌టీఎఫ్ భద్రతా బలగాలు ఆపరేషన్ చేపట్టాయి. రేకవాయ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు తారసపడడంతో ఇరువురి మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఇరువురి మధ్య కొన్ని గంటల పాటు జరిగిన కాల్పుల అనంతరం ఏడు మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఆటో మెటిక్ ఆయుధాలతోపాటు పెద్ద సంఖ్యలో మావోయిస్టుల వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

# ప్రధాని రోడ్‌షోలో ఎందుకు భద్రతా వైఫల్యం!

## రాష్ట్ర డిజిపికి సిఇసి లేఖ

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో ప్రధాని నరేంద్రమోడీ ఎన్డీఎ పక్షాల నాయకులతో రోడ్‌షో సందర్భంగా చోటు చేసుకున్న అంశాలపై వివరణ ఇవ్వాలని ఎపి డిజిపికి కేంద్ర ఎన్నికలసంఘం లేఖ రాసింది. నరేంద్ర మోడీ, ఎన్డీఎ నేతలు చంద్రబాబు,పవన్ కల్యాణ్‌తో కలిసి విజయవాడలో రోడ్‌షోను ఈ నెల8న నిర్వహించారు.బందర్‌రోడ్డులో సాగిన ఈ రోడ్‌షోకుముందు, తరువాత డ్రోన్లపైన తిరిగాయి. దాంతో అప్రమత్తమయిన పోలీసులు వాటిని ధ్వంసం చేసారు.

భద్రతా వైఫల్యం కారణంగానే ఇలా జరిగిందని పిఎంఒ వర్గాల ద్వారా కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు అందింది. పిఎం నరేంద్రమోడీతో పాటు ఎన్‌డీఎ నాయకులు పవన్‌కల్యాణ్, చంద్రబాబు ఆయన వాహనంపై ఎక్కి ఈ రోడ్డుషోలో ప్రజలకు అభివాదం చేస్తూ నగరంలో దగ్గర,దగ్గర ఆరుకిలోమీటర్లు పర్యటించారు. అనూ >>2



గురువారం బుద్ధపూర్ణిమ సందర్భంగా కోల్‌కతాలోని మహాబోధి సొసైటీలో ప్రార్థనలు జరిపిన బౌద్ధ సన్యాసులు

# కౌంటింగ్‌కు గట్టి భద్రత

>> బందోబస్తు ఏర్పాట్లను ముందుగానే చేసుకోవాలన్నారు. ఓట్ల లెక్కింపులో ఎటువంటి వివాదాలకు తావు లేకుండా సంబంధిత వివరాలను అంటే ఏ రోజున, ఎన్ని గంటలకు, ఎన్ని టేబుళ్లపై ఓట్ల లెక్కింపు నిర్వహించడం జరుగుతున్నది అనే వివరాలను రాతపూర్వకంగా సంబంధిత అభ్యర్థులకు, ఎన్నికల ఏజెంట్లకు ముందుగానే తెలియజేయాలన్నారు. పాత్రికేయులకు ప్రత్యేకంగా మీడియా సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి ఓట్ల లెక్కింపు కేంద్రాలకు పోలింగ్ యంత్రాలను తరలించే మార్గాలు, అభ్యర్థులు, ఏజెంట్లు వెళ్లడానికి వేర్వేరు మార్గాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎలాంటి సమస్యలు రాకుండా ఉండటానికి బారికేడ్లతో పాటు సూచికల బోర్డులను కూడా ఏర్పాటు చేసుకోవాలన్నారు. లెక్కింపు కేంద్రంలో పార్లమెంట్, అసెంబ్లీ నియోజక వర్గాలకు వేరు వేరుగా పోలింగ్ కేంద్రాల సంఖ్యను బట్టి ఓట్ల లెక్కింపు టేబుళ్లను ఏర్పాటు చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపునకు ప్రత్యేక టేబుళ్లను ఏర్పాటు చేయాలన్నారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు చేపట్టాలని, ఆ తదుపరే ఇవిఎంల వారీగా పోల్ అయిన ఓట్లను లెక్కించాలన్నారు. ఓట్ల లెక్కింపుకు సుశిక్షితులైన సిబ్బందిని నియమించుకోవాలని, వారికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ముందుగానే నిర్వహించాలన్నారు. అదే విధంగా హై స్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యంతో అవసరమైన కంప్యూటర్లు, ప్రింటర్స్ ను కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. కౌంటింగ్ అధికారులు, సిబ్బంది వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసుకోవాలని, కౌంటింగ్ అధికారులు, సిబ్బంది మొబైల్ ఫోన్స్ డిపాజిట్‌కు ప్రత్యేకంగా కౌంటర్లను కూడా ముందుగానే ఏర్పాటు చేసుకోవాలన్నారు. గుర్తింపు కార్డులు లేని వ్యక్తులను, అనధికార వ్యక్తులను, ఇతరుల వాహనాలను ఎట్టి పరిస్థితుల్లో ఓట్ల లెక్కింపు జరిగే ప్రాంగణాల్లోకి అనుమతికుంచకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈవీఎంలను భద్రపర్చిన స్ట్రాంగ్ రూముల వద్ద కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాలతో పటిష్టమైన మూడు అంచెల భద్రత కొనసాగుతున్నదని, అయితే స్ట్రాంగ్ రూమ్‌లకు సీలు వేసిన తలుపులు, సెక్యూరిటీ కారిడార్లను కవర్ చేసేలా ఏర్పాటు చేసిన సిసి కెమెరాల పనితీరును కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేసిన సిసి కెమెరాల పనితీరును నిరంతరం అధికారులు పర్యవేక్షిస్తుండాలన్నారు. భద్రత పర్యవేక్షణ పోలీసు అధికరులు 24 గంటలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అదనపు సిఇఒలు పి.కోటేశ్వరరావు, ఎమ్.ఎన్.హరీంద్ర ప్రసాద్‌తో పాటు అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు వారి జిల్లాల నుండి ఈ వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్నారు.

# కేసులో మరికొందరు?

>> నుంచి బయటకు వెళ్లలేదన్నారు. దర్యాప్తు సమయంలో ఎక్కడో, ఎవరి చేతి నుంచో బయటకు వెళ్లాయన్నారు. సంఘటన ఘటనకు సంబంధించి సామాజిక మాధ్యమాల్లో వచ్చే వీడియోలకు భిన్నంగా తమ వద్ద ఆధారాలున్నాయన్నారు. ఇవి పిన్నెల్లిని నేరస్తునిగా నిర్ధారిస్తున్నాయని స్పష్టం చేసారు. ఇవిఎం ధ్వంసం చేసిన ఘటనకు సంబంధించి ఇసి ఏదీ గోప్యతను పాటించలేద న్నారు. అన్ని వివరాలను బహిర్గతంగానే వెల్లడించామన్నారు. పిన్నెల్లి పాత్రపై స్పష్టమైన ఆధారాలున్నాయన్నారు. రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లో పోలింగ్ రోజున చోటు చేసుకున్న అల్లర్ల విషయంలో వచ్చిన ఫిర్యాదును ఇసి క్షుణంగా పరిశీలిస్తుందన్నారు. ఆధారాలను అనుసరించి నిందితులపై కేసుల నమోదుకు ఆదేశాలు జారీ చేసామన్నారు. కొందరిపై అదనపు సెక్షన్లుతో కేసులు నమోదైనట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపు రోజు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఇవిఎంలకు భద్రతను గట్టిగా ఏర్పాటు చేసామన్నారు. ఇవిఎంల భద్రత గురించి, స్ట్రాంగ్‌రూమ్‌ల పరిస్థితిపై నిఘా ఉందన్నారు. ఈ నెల 25 నుంచి స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించేందుకు రాష్ట్రంలో పర్యటిస్తామని ఎంకే మీనా తెలిపారు. ఇప్పటికే ఎన్ని జిల్లాల్లోని స్ట్రాంగ్‌రూమ్‌లను పరిశీలించామన్నారు. రాష్ట్రంలో అల్లర్లు గురించి ప్రాథమిక దర్యాప్తు నివేదికను మాత్రమే ఇచ్చిందన్నారు. ఇసి సిట్ నివేదికపై స్పందించి నిర్ణయం తీసుకుంటుందన్నారు. సిట్ ఇంకా బృందాలుగా ఏర్పడి అల్లర్లు జరిగిన ప్రాంతాల్లో సమీక్షిస్తుందన్నారు. మాచర్ల ఘటనలో పిన్నెల్లిపై కఠినమైన సెక్షన్లుతో కేసులు నమోదు చేసిందన్నారు.

**పిన్నెల్లి అరెస్ట్ అంశంపై సిఇఒకు డిజిపి కీలక నివేదిక**

ఇవిఎంల ధ్వంసం ఘటనలో కీలక నిందితునిగా ఎంఎల్‌ఎ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్ట్ వ్యవహారంపై డిజిపి హరీష్‌కుమార్ గుప్తా కీలక నివేదికను అందజేసారు. పిన్నెల్లి అరెస్ట్‌కు 8 బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయని ఈ నివేదికలో తెలిపారు. ఆయనను త్వరలోనే ఎక్కడున్నా అరెస్ట్ చేస్తామని స్పష్టం చేసారు. ఈ కేసులో ఇతర నిందితులను అరెస్ట్ చేస్తామన్నారు. ఇక పిన్నెల్లి గుర్తించేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినట్లు ఇప్పటికి చెబుతుంది. అయితే ఆయనను తెలంగాణ రాష్ట్రంలోని అతిధి గృహంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం ప్రచారంలోఉంది.

వాస్తవానికి పిన్నెల్లినే పోలీసులకు తాను ఎక్కడఉన్నది సమాచారం ఇచ్చి లొంగిపోయి నట్లు ఈ కథనాల ప్రచారం. ఇది పూర్తయిన తరువాత ఆయన అరెస్ట్ ఎలా చూపాలనే దిశలో పోలీసులు యోచిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే ఇప్పటి వరకు పోలీసులు ఇంకా పిన్నెల్లి అరెస్ట్‌ను ధృవీకరించలేదు. ఈ రోజు, రేపుల్లో ఆయన అరెస్ట్‌పై పోలీసులు కీలకప్రకటన చేసేఅవకాశం ఉందంటు న్నారు. మరో పక్కగా పిన్నెల్లి ముందస్తు బెయిల్ కోసం హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేసారు. దీనిపై ఈ సాయంత్రానికి హైకోర్టు విచారించే అవకాశం ఉందంటున్నారు.

# హైకోర్టులో ఊరట

>> తునిగా కేసు నమోదు చేసారు. ఆయనపై ఎడేళ్ల వరకు శిక్షకు అవకాశం ఉన్న 10 ఐపిసి, ఇతర సెక్షన్లుతో కేసు పరిధిలోకి తీసుకుని వచ్చారు. ఈ కేసులో ఆయన కోసం పోలీసులు ప్రత్యేక బృందాలుగా గాలింపు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో పిన్నెల్లి ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో పిన్నెల్లిని అరెస్ట్‌చేయవద్దని ఆదేశించింది.

**నాకు,నా కుటుంబానికి భద్రత కల్పించండి: పులవర్తినాని**

తనకు తన కుటుంబానికి భద్రత కల్పించాలని కోరుతూ ఎపి హైకోర్టులో తెలుగుదేశం పార్టీ నేత, చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గ అభ్యర్థి పులవర్తి వెంకట మణి ప్రసాద్ ఎపి హైకోర్టును ఆశ్రయించారు. ఇటీవల సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్భంగా చంద్రగిరిలో టిడిపి, వైకాంగ్రెస్ పార్టీ నేతల నడుమ పరస్పరదాడులు జరిగాయి. దాడుల నేపథ్యంలో తనపై హత్యాయత్నం జరిగిందని పులవర్తి నాని ఆరోపించారు. టిడిపి నాయకులు ఈ అంశాన్ని ఇసికి, డిజిపికి ఫిర్యాదు చేసారు. ఆయనపై వైకాంగ్రెస్ పార్టీ ప్రత్యారోపణలు చేసింది. ఈ క్రమంలో ఇక్కడి పోలీసులు అధికారులపై బదిలీ వేటుపడింది. తాజాగా పులవర్తి నాని హైకోర్టును ఆశ్రయించి, తనకు, కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరారు. పిటిషన్ విచారణ నిమిత్తం హైకోర్టు స్వీకరించింది.



గురువారం ఢిల్లీ మెట్రో రైలులో ప్రయాణించి ప్రయాణికులతో మాట్లాడిన రాహుల్ గాంధీ

# నిందితుడి అరెస్టుకోసం ఎమర్జెన్సీ వార్డుకే పోలీస్ వాహనం

రిషికేశ్, మే 23: లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటునన నిందితుడిని అరెస్టుచేసేందుకు పోలీస్ వాహనం ఏకంగా ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ వార్డుకు దూసుకొచ్చింది. ఎయిమ్స్ రిషికేశ్‌లో ఈఘటన చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన దృశ్యాలు ఇపుడు ఆన్‌లైన్‌లో వైరల్ అయ్యాయి. సర్జరీయూనిట్‌లో విధుల్లో ఉన్న సమయంలో నర్సింగ్ అధికారి తనను లైంగికంగా వేధించారంటూ రెండురోజుల క్రితం ఒక జూనియర్ డాక్టర్ ఆరోపించారు. ఆతడు తనకు అసభ్యకర సందేశాలు పంపినట్లు ఆమె పోలీసులకు ఫిర్యాదుచేసారు. ఈ ఘటనపై ఇతర వైద్యులు తీవ్రాగ్రహం వ్యక్తంచేస్తూ నింది తుడిని తొలగించాలని నిరసన తెలిపారు. ఈక్రమంలోనే నర్సింగ్ అధికారిని అరెస్టుచేసేందుకు పోలీసులు రాగా బయట ఆందోళన చేస్తున్న సిబ్బందినిచూసి తమ వాహనంతో నేరుగా ఎమర్జెన్సీ వార్డుకువెళ్లిపోయారు. అనంతరం ఆతడినిఅదుపులోకితీసుకున్నారు. పోలీస్ వాహణం లోపలికివెళుతున్న విడియోలో బెడ్లపై పేషెంట్లుకనిపించారు. ఎస్యూవీ వస్తుండగా కొందరు భద్రతా సిబ్బంది అదివెళ్లడానికి దారిని సిద్ధంచేసారు. అలాగే నిందితుడిని అరెస్టుచేసినపుడు పోలీసులు అక్కడి వైద్యులను అదుపుచేయడం ఆ దృశ్యాల్లోకనిపించాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అలా ఏర్పాట్లుచేసినట్లు తెలిపారు. ఘటన నేపథ్యంలో ఎయిమ్స్ యాజమాన్యం ఆతడిపై సస్పెన్షన్ వేటువేసింది. ఆశిక్షసరిపోదని వెంటనే ఉద్యోగం నుంచి తొలగించాలన్న డిమాండ్లు వచ్చాయి.

## సప్లిమెంటరీ

>>కూడా లీక్ కాకుండా చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షలు ప్రారంభానికి ముందు నుంచి అయిపోయే అంత వరకు ఎగ్జామ్స్ సెంటర్లు దగ్గర లోగాని ఇతరప్రాంతాల్లోగాని జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలని ఆదేశించామన్నారు. పరీక్షా కేంద్రాలవద్ద మంచినీరు అందుబాటులో ఉంటుంద న్నారు. ఆరోగ్యకార్యకర్తలు అందుబాటులో ఉంటారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలనుంచి పరీక్ష కేంద్రాలకు వచ్చే విద్యార్థులకు ఉచిత బస్సు సదుపాయం అందుబాటులోఉంటుందని వివరించారు.

## భద్రతా వైఫల్యం!

>> హ్యంగా వివిధ ప్రాంతాల నుంచి భారీగా కూటమి కార్యకర్తలు, పవన్, మోడీ అభిమానులు తరలివచ్చారు. ఈ సందర్భంలో రోడ్డ్‌షోను కవర్ చేసేందుకు ఆకాశంలో డ్రోన్‌లు ఎగిరాయి. ప్రధాని పర్యటనలో డ్రోనులుకు అనుమతి లేదు, దాంతో వాటిని పోలీసులు ధ్వంసం చేసారు. ఆ డ్రోన్లు ఒక ఎలక్ట్రానిక్ మీడియాకు చెందినవిగా అభిప్రాయ పడ్డారు.

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:23/05/24

DAY - SINGAM SERIES Dr No:240
1st Prize Rs.100000/- 156829
2nd Prize Rs.7000/- 48838
3rd Prize Rs.3500/-
00024 00714 03252 34849 52451
58377 71212 74290 78277 84159
4th Prize Rs.200/-
0606 1518 3667 3916 5611 6076 8090
8527 9133 9229
5th Prize Rs.100/-
0961 1772 2504 2528 3615 3690 4924
5612 6642 8908
6th Prize Rs.50/-
0274 1885 3202 4235 6649 7854 9238
0331 1982 3380 4694 6687 7885 9245
0525 1997 3494 4706 6744 8147 9287
0642 2022 3603 4725 6778 8154 9422
0707 2034 3634 4868 6819 8175 9507
0777 2074 3636 5263 6954 8229 9592
0897 2088 3681 5323 7122 8256 9816
1232 2245 3758 5373 7378 8384 9888
1290 2396 3820 5588 7537 8746 9957
1303 2407 3847 5833 7601 8964 9962
1319 2491 3863 5988 7614 9061
1334 2808 3967 6055 7673 9075
1345 2869 4030 6311 7712 9141
1592 3013 4077 6639 7726 9201
1723 3070 4091 6641 7776 9211

DAY - KUIL SERIES Dr No:240
1st Prize Rs.100000/- 351968
2nd Prize Rs.7000/- 32651
3rd Prize Rs.3500/-
22006 24408 33050 43074 45742
51332 56227 65344 78846 90859
4th Prize Rs.200/-
0011 1283 1606 1656 3589 3686 5524
5723 8316 9196
5th Prize Rs.100/-
3665 5226 5297 6457 6501 6566 6737
7961 9291 9319
6th Prize Rs.50/-
0256 1539 2479 3800 4874 6820 8660
0286 1601 2558 3826 4965 7030 8751
0431 1626 2579 3871 4981 7144 8995
0561 1633 2657 3874 5019 7204 8997
0745 1755 2902 3886 5188 7234 9073
0768 1827 2908 3930 5257 7543 9147
0793 1903 3101 3932 5488 7657 9283
0848 2019 3120 4030 5528 8017 9513
0902 2083 3225 4083 5578 8232 9759
0918 2089 3248 4496 5759 8295 9984
0930 2090 3518 4498 5773 8352
1226 2199 3533 4514 6125 8403
1282 2299 3567 4682 6387 8405
1296 2408 3590 4760 6433 8616
1355 2469 3738 4774 6498 8620

### ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:23/05/24

DAY - ROSA SERIES Dr No:240
1st Prize Rs.100000/- 934743
2nd Prize Rs.7000/- 03256
3rd Prize Rs.3500/-
04554 09426 22367 36399 39877
40589 44619 57197 76432 90927
4th Prize Rs.200/-
0531 0847 1097 1584 2563 3117 6040
8017 8834 9978
5th Prize Rs.100/-
0192 1366 2421 2740 4416 7244 7984
8203 8778 9223
6th Prize Rs.50/-
0037 1540 2938 4752 6188 7830 9189
0212 1602 2970 4807 6218 7921 9351
0245 1723 3019 4959 6323 7976 9355
0304 1768 3036 5052 6721 8124 9388
0417 1775 3167 5280 6839 8133 9665
0426 1991 3196 5359 7172 8134 9737
0586 2090 3232 5380 7238 8278 9773
0745 2203 3427 5468 7254 8317 9854
0860 2222 3521 5481 7297 8326 9940
1079 2369 3567 5511 7369 8355 9950
1115 2482 3584 5767 7515 8788
1125 2674 4438 5782 7607 8898
1193 2730 4492 5828 7628 8988
1324 2806 4570 5978 7779 8992
1395 2928 4742 6045 7822 9107

DAY - DEAR SERIES Dr No:240
1st Prize Rs.100000/- 627385
2nd Prize Rs.7000/- 48358
3rd Prize Rs.3500/-
05778 10886 23718 25354 31373
41749 61235 64182 69599 89723
4th Prize Rs.200/-
0095 0192 2952 2979 3019 4922 6995
7279 8241 8309
5th Prize Rs.100/-
3631 3837 6111 6336 6875 8021 8293
8939 9156 9553
6th Prize Rs.50/-
0488 1457 3049 4366 6286 7989 9080
0491 1629 3068 4610 6297 7991 9161
0506 1849 3117 4615 6524 7994 9203
0531 1876 3622 4695 6738 8161 9409
0640 1889 3666 4854 6859 8177 9427
0929 1953 3744 4904 6882 8178 9503
0962 2345 3833 4944 6891 8245 9822
0991 2351 3850 5037 6948 8521 9870
1013 2491 3908 5293 7387 8647 9943
1021 2615 3990 5637 7457 8782 9965
1044 2628 4001 5745 7463 8800
1080 2658 4136 5759 7641 8825
1115 2896 4183 6011 7806 8858
1149 2956 4249 6090 7842 8987
1187 3040 4292 6200 7880 9059

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:23/05/24

DAY - THANGAM SERIES Dr No:240
1st Prize Rs.100000/- 556940
2nd Prize Rs.7000/- 46901
3rd Prize Rs.3500/-
02898 06531 23549 35176 41435
55297 77717 84635 89789 94808
4th Prize Rs.200/-
0490 0602 0844 1054 1337 4950 6838
8604 8979 9615
5th Prize Rs.100/-
0475 3375 3589 3766 4090 4956 6600
6630 6834 9372
6th Prize Rs.50/-
0031 1411 2947 4651 5797 6828 8553
0265 1553 3161 4691 5842 6984 8639
0437 1711 3495 4699 5864 7161 8958
0472 2147 3724 4772 5945 7191 9043
0637 2284 3737 4905 6179 7277 9152
0646 2348 3976 4937 6249 7380 9440
0729 2379 3989 4948 6278 7592 9523
0760 2431 4111 5029 6304 7621 9533
0767 2490 4130 5106 6417 7642 9969
0849 2694 4294 5155 6418 7774 9998
0963 2705 4335 5304 6565 8239
0981 2804 4383 5385 6671 8240
1002 2846 4476 5596 6680 8315
1102 2871 4535 5612 6811 8321
1334 2929 4590 5681 6821 8540

DAY - VAIRAM SERIES Dr No:99
1st Prize Rs.50000/- 237591
2nd Prize Rs.7000/- 69617
3rd Prize Rs.3500/-
00376 15441 17757 62592 68961
71211 77881 80062 87848 95036
4th Prize Rs.200/-
0153 1490 2611 3076 3110 4290 7669
8888 9429 9948
5th Prize Rs.100/-
0636 1133 1462 2011 3890 4440 4745
5286 7924 9890
6th Prize Rs.50/-
0008 1729 3348 5067 6218 7175 9453
0015 1827 3403 5124 6261 7322 9495
0048 1900 3500 5227 6280 7373 9611
0080 1923 3576 5250 6298 7725 9618
0203 1993 3796 5332 6303 7963 9646
0286 2326 3799 5341 6420 8001 9666
0383 2339 3957 5418 6556 8075 9725
0389 2457 4215 5436 6734 8173 9834
0414 2583 4441 5520 6746 8212 9921
0452 2662 4618 5578 6774 8325 9950
0787 2679 4744 5703 6806 8563
0912 2709 4765 5709 6831 8641
1530 2982 4839 5805 6936 9230
1708 3109 4995 5850 7005 9400
1724 3246 5007 6111 7062 9440

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:23/05/24

DAY - NALLANERAM SERIES Dr No:240
1st Prize Rs.50000/- 129804
2nd Prize Rs.7000/- 27017
3rd Prize Rs.3500/-
40138 48834 49718 63588 65408
69351 73329 73847 88161 93148
4th Prize Rs.200/-
1162 1227 1899 4977 5131 6086 6966
7769 8677 9590
5th Prize Rs.100/-
0199 0493 0821 1289 1871 2221 4228
5405 5445 7436
6th Prize Rs.50/-
0302 1319 3074 3646 5221 7310 8857
0384 1386 3124 3873 5460 7528 9096
0411 1476 3131 3997 5592 7529 9144
0425 1499 3219 4391 5744 7581 9175
0552 1584 3262 4555 5759 7618 9242
0662 1637 3264 4626 5761 7669 9419
0663 1760 3314 4726 5858 7673 9491
0741 2340 3319 4779 6304 7743 9534
0799 2458 3383 4818 6412 8014 9604
0836 2568 3401 4838 6515 8036 9987
0840 2610 3461 4870 6749 8258
0879 2617 3539 4912 6911 8331
0917 2830 3548 4974 6961 8380
1267 3007 3638 4981 7085 8532
1306 3021 3642 5092 7207 8562

DAY - MANI SERIES Dr No:99
1st Prize Rs.50000/- 237758
2nd Prize Rs.7000/- 07209
3rd Prize Rs.3500/-
02205 21764 38298 50563 54376
71516 78792 79203 85829 95561
4th Prize Rs.200/-
0530 1876 1923 4322 4597 4787 5275
5819 6450 9431
5th Prize Rs.100/-
1196 2244 2507 2738 3001 3559 5926
6260 8671 9116
6th Prize Rs.50/-
0116 2008 3702 4992 6279 7164 8920
0165 2148 3712 5005 6403 7624 8989
0535 2180 3713 5073 6465 7811 9166
0780 2405 3724 5084 6534 7837 9227
0933 2454 3777 5177 6547 7966 9245
0964 2478 3857 5242 6698 8156 9350
0970 2504 3921 5261 6717 8251 9459
0977 2760 3930 5338 6762 8462 9634
1110 2954 4022 5385 6857 8492 9678
1186 2976 4053 5406 6933 8551 9767
1228 3254 4260 5464 6937 8606
1272 3361 4799 5651 7006 8655
1286 3374 4818 5759 7015 8776
1408 3438 4958 6068 7041 8784
1536 3696 4973 6198 7053 8862

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:23/05/24

DAY - KUMARAN SERIES Dr No:240
1st Prize Rs.50000/- 662824
2nd Prize Rs.7000/- 58269
3rd Prize Rs.3500/-
01545 14793 21358 25191 28313
49595 59720 72807 88418 93528
4th Prize Rs.200/-
1221 1330 1820 2776 4109 5255 5276
6116 7612 9773
5th Prize Rs.100/-
0402 0641 0799 1586 1844 1858 3870
6431 6691 7310
6th Prize Rs.50/-
0147 1676 3725 5174 6814 7926 9419
0343 1867 3781 5293 6912 7952 9446
0702 1949 3893 5295 6941 7970 9474
0792 2289 4067 5492 7138 7995 9531
0873 2384 4074 5516 7205 8177 9541
0914 2488 4077 5729 7216 8222 9636
1007 2506 4391 5850 7232 8431 9644
1105 2538 4408 5951 7409 8504 9879
1157 2897 4512 6023 7542 8537 9933
1174 3022 4530 6030 7615 8541 9972
1186 3075 4598 6165 7628 8626
1397 3185 4802 6219 7678 8764
1408 3210 4964 6249 7840 8981
1547 3433 5025 6307 7899 9114
1582 3691 5056 6402 7907 9317

DAY - VISHNU SERIES Dr No:240
1st Prize Rs.50000/- 642317
2nd Prize Rs.7000/- 73280
3rd Prize Rs.3500/-
01908 03824 03877 11169 28259
34271 47143 48169 52318 67274
4th Prize Rs.200/-
1020 2220 4372 4593 4866 5271 5724
7282 7452 9312
5th Prize Rs.100/-
0740 0802 1237 3003 6068 7698 8354
9090 9589 9634
6th Prize Rs.50/-
0010 1112 2643 4822 6025 7340 8749
0080 1240 2680 4834 6091 7413 8769
0137 1250 3070 5019 6191 7497 8797
0219 1522 3085 5082 6246 7534 8844
0335 1653 3135 5338 6376 7537 9143
0416 2005 3149 5403 6460 7906 9228
0454 2119 3233 5425 6851 7927 9259
0495 2153 3645 5525 6852 8065 9263
0497 2224 3740 5630 6882 8094 9378
0711 2262 3842 5639 6932 8114 9532
0874 2377 3933 5661 6946 8139
0990 2382 4212 5777 6978 8211
1019 2498 4238 5904 7025 8223
1073 2508 4315 5975 7171 8235
1085 2589 4805 5999 7251 8350

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:23/05/24

SWARNALAXMI SERIES Dr No:240
1st Prize Rs.50000/- 173831
2nd Prize Rs.7000/- 84955
3rd Prize Rs.3500/-
16211 27629 38632 49710 51615
51924 62664 73227 84293 95534
4th Prize Rs.200/-
0709 1465 2568 4274 4408 5458 5658
6113 7531 8233
5th Prize Rs.100/-
0242 2804 3983 4015 4552 5157 5666
6654 7647 9995
6th Prize Rs.50/-
0041 1892 3461 4397 5639 6683 8928
0197 2116 3517 4454 5645 6697 9135
0334 2416 3585 4754 5679 6811 9265
0421 2557 3602 4839 5729 6835 9387
0924 2628 3666 4846 6061 7255 9431
0941 2776 3668 4869 6096 7425 9457
0953 2917 3776 4925 6111 7483 9488
1014 3070 3833 5297 6196 7668 9834
1224 3077 3940 5348 6213 7756 9871
1227 3081 3959 5410 6316 7764 9886
1248 3110 4022 5450 6324 7948
1339 3207 4098 5467 6501 7986
1432 3218 4210 5518 6507 8166
1731 3387 4265 5537 6597 8369
1811 3413 4326 5625 6606 8505

DAY - LION SERIES Dr No:99
1st Prize Rs.50000/- 237602
2nd Prize Rs.7000/- 37967
3rd Prize Rs.3500/-
15400 15801 26315 37381 48760
59296 61728 72967 83997 94358
4th Prize Rs.200/-
0946 1690 3727 4096 5204 5217 7861
7885 8157 9514
5th Prize Rs.100/-
0933 1436 2106 2305 2563 3406 4111
6137 6841 9321
6th Prize Rs.50/-
0000 1781 3669 4900 5706 7608 9393
0008 1821 3696 4963 5724 7773 9437
0138 1926 3842 4976 6312 7807 9461
0143 2032 3938 5017 6392 7907 9609
0159 2034 4033 5056 6419 8070 9625
0237 2067 4142 5110 6789 8153 9664
0381 2200 4216 5388 6845 8378 9708
0540 2390 4359 5389 7041 8453 9792
0717 2638 4516 5468 7049 8483 9866
0795 2692 4606 5499 7052 8601 9973
0944 2741 4632 5505 7086 8612
0999 2903 4683 5507 7140 8716
1010 3300 4753 5616 7170 8879
1251 3301 4772 5673 7350 8961
1584 3433 4789 5684 7478 9322

# కెమికల్ ఫ్యాక్టరీలో పేలుడు

## ఎనిమిది మందిమృతి, 25 మందికి గాయాలు

థాణె, మే 23: ముంబయి సమీపంలోని థాణేసరిహద్దులో డోంబివాలిలో ఒక ఫ్యాక్టరీలో లేచిన మంటల్లో అనేకమంది చిక్కుకున్నారు. ఎంఐడిసి ఫేజ్2లో ఉన్న కెమికల్‌ఫ్యాక్టరీనుంచి మంటలు దట్టమైన పొగలు రావడంతో అనేకమంది చిక్కుకుని ఊపిరాడక సతమతం అయ్యారు. ఆరుగురు చనిపోగా 25 మంది తీవ్ర గాయాలపాలయినట్లు తేలింది. ఫ్యాక్టరీలో మూడుసార్లు పేలుడు సంభవించిందని చెప్పిన మహారాష్ట్ర డిప్యూటిసిఎం ఇప్పటివరకూ ఎనిమిది మందిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చినట్లు తెలిపారు. అమూఏదాన్ కెమికల్ కంపెనీలో ఈ ప్రమాదంచోటుచేసుకుంది. గాయాలపాలయిన వారిని సమీపంలోని ఆసుపత్రుల్లో చేర్చి చికిత్స చేయిస్తున్నట్లు డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ తెలిపారు. ఎన్డీఆర్‌ఎఫ్, టిడిఆర్‌ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది వెంటనే ప్రమాదస్థలానికి చేరుకుని సహాయక చర్యల్లో పాల్గొన్నారు. మొత్తం 15 శకటాలు మంటలను ఆర్పేందుకు కృషిచేస్తున్నాయి. మంటలు అదుపులోకి రావడానికి కనీసం నాలుగైదు గంటలకుపైగా పడుతుందని చెపుతున్నారు. ఈ మంటల ప్రభావంతో పరిసరాల్లోని ఇళ్ల కిటికీలు కూడా ధ్వంసం అయ్యాయి. పక్కనే ఉన్న మరో రెండు భవనాలకు మంటలు వ్యాపించాయి. మరో కార్‌షోరూంకు కూడా వ్యాపించినట్లు అధికారులు తెలిపారు. మధ్యాహ్నం 1.40 గంటలకు తమకు సమాచారం అందిందని వెంటనే ఆప్రాంతానికిచేరుకున్నట్లు అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. అనేక వాహనాలు, ఇళ్లుకూడా ఈ పేలుడు ధాటికి ధ్వంసం అయ్యాయని తేలింది.

# నగరాలు కనుమరుగు!

>> నగరం ఏడాదికి 6.7 అంగుళాలచొప్పున కుచించుకుపోతోంది. దీనికి కారణం భూగర్భ జలాలను ఎక్కువ పంపించేయడంవల్లనేనని తెలుస్తోంది. 2050 నాటికి ఈ నగరం సముద్రంలోనే ఉండవచ్చని అంచనా. నైజీరియాలోని నాగోస్ నగరం కూడా ఇదే కోవకు చెందినదే. ఎక్కువగా కోస్తా కోతకు గురవుతోంది. సముద్ర మట్టాలుపెరిగిపోతున్నాయి. ప్రపంచ ఉష్ణోగ్రతల వేడి కూడా ఆఫ్రికా నగరంలోని అతిపెద్ద నగరానికి కోతముప్పు ఎదురయింది. ఇక అమెరికాలోని టెక్సాస్‌లోనిహూస్టన్‌నగరం కూడా ఇదేస్థితిలో ఉంది. ఏడాదికి రెండు అంగుళాలు చొప్పున కుచించుకునిపోతున్నట్లు నిపుణులు అంచనా వేసారు. ఇటీవల ఎదుర్కొన్న ఉపద్రవాలు కూడా ముఖ్యకారణం. హార్వే తుపాను సుమారు 1.35 లక్షల ఇళ్లను ధ్వంసంచేసింది. బంగ్లాదేశ్ లోని ఢాకా నగరంకూడా కోతకు గురవుతోంది. విడుదలవుతున్న ఉద్గారాల్లో 0.3శాతం వాతావరణ మార్పులకు దోహదంచేస్తున్నాయి. బంగ్లాదేశ్ భూవిస్తీర్ణంలో 17శాతం సముద్ర వరదలతోనే నిండిపోతున్నాయి. దీనివల్ల 2050 నాటికి 18 మిలియన్ల జనాభాకు భూమిలేనిపరిస్థితి ఎదురవుతుందని అంచనా. ఇక ఇటలీలోని వెనిస్‌నగరం కూడా ఇదేకోవకు వస్తోంది. ప్రతి ఏటా కూడా 0.08 అంగుళాలు కుచించుకుని పోతున్నది. అలాగే వర్జీనియా బీచ్‌లో కూడా కోత పరిస్థితి మరింతగా ఉండటంతో రానురాను ఈ ప్రాంతం కనుమరుగయ్యే ప్రమాదంఉందని అంచనా. థాయిలాండ్‌లోని బ్యాంకాక్‌నగరం అయితే ఒక సెంటీమీటరు చొప్పునప్రతిఏటా కుచించుకుని పోతోంది. లూసియానారాష్ట్రంలోని న్యూ ఓర్లీన్స్‌కూడా ఇలాగే రెండు అంగుళాలు చొప్పున కరిగిపోతున్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. న్యూ ఓర్లీన్స్ లోని కొన్ని ప్రాంతాలు సముద్రమట్టానికి 15 అడుగుల దిగువన ఉన్నాయి. నెదర్లాండ్స్‌లోని రోట్టర్‌డామ్ ఇప్పటికే సముద్రమట్టానికి దిగువన ఉంది. సముద్రమట్టం పెరిగిందంటే రానున్న కాలంలో ఈనగరం కనుమరుగవుతుందని హెచ్చరికలు కూడా ఉన్నాయి. మధ్యధరాసముద్రం ఉన్న ఈజిప్టులోని అలెగ్జాండ్రియా నగరం రెండు అడుగులమేర ఇప్పటివరకూ కుచించుకుని పోయిందని అంచనా. అలాగే అమెరికాలోని ఫ్లోరిడాకు కూడా ఈ ముంపు ముప్పుకారణంగా నగరం మరింత కోతకు గురవుతోందని, రానున్న కాలంలో ఇవి అంతర్థానం అయ్యే ప్రమాదం కూడా ఉందని శాస్త్రవేత్తలు నివేదికలుఅందించారు.

# తిరుమలనుంచి వస్తూ లారీని ఢీకొన్న కారు

>> అక్కడ మొక్కు తీర్చుకొని తిరిగి వస్తుండగా దుత్తలూరు సమీపంలోని ఇటుక బట్టీల వద్దకు వచ్చేసరికి మార్కాపురం నుంచి చిత్తురుకు పాలతో వస్తున్న లారీని వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పాలగిరి వెంకటేశ్వర్లు రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న మృతుని భార్య మంజులత, తండ్రి సుబ్బారెడ్డి, తల్లి నారాయణమ్మ, అక్క కొడుకు అభినందన్ రెడ్డి తీవ్ర గాయాలయ్యాయి. మృతునికి గత ఐదు నెలల క్రితమే వివాహం అయినట్లు బంధువులు తెలిపారు. కారు వేగంగా ఢీకొనడంతో కారు నుజ్జు నుజ్జు అయ్యింది. వెంకటేశ్వర్లు రెడ్డి డ్రైవింగ్ సీట్లోనే ఇరుక్కుపోయాడు. పోలీసులకు సమాచారం అందడంతో ఎస్సై ఉమాశంకర్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్థానికుల సహాయంతో అతి కష్టం మీద బయటకు తీశారు. తీవ్ర గాయాలైన మిగిలిన నలుగురిని ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు 108లో తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉండడంతోమెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి చేస్తున్నట్లు ఎస్సై ఉమాశంకర్ తెలిపారు.

## తుఫాను హెచ్చరిక

>> ష్ఠంగా నేటి నుంచి రెండు రోజుల పాటు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని భారత వాతావరణ విభాగం (ఐఎండి) సూచించింది. ఎపిలో ఇప్పటికి ఎండలు మండుతున్నాయి.

## వారం - వర్జ్యం

తేది : 24-05-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
బ.పాడ్యమి రా. 7.25
అనూరాధ ఉ.10.09
వర్జ్యం మ.3.51-5.29
దు.ఉ.8.18-9.10, 2) 12.39-1.31
శుభసమయం ఉ.4.30-5.30
సా.5.40-6.20
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** సోదరుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. ఆస్తి వివాదాలు పరిష్కారమవుతాయి.

**వృషభం :** ఊహించని అవకాశాలు లభిస్తాయి. స్వల్ప ధనలాభం పొందుతారు.

**మిథునం:** ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. నూతన విద్యలపై ఆసక్తి కలిగివుంటారు.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. అనుకోని విధంగా ఆర్థిక లాభాలు పొందుతారు.

**సింహం :** ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. అనుకోని అతిథుల నుండి కీలక సమాచారం అందుకుంటారు.

**కన్య :** ఋణబాధల నుండి విముక్తి చెందుతారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**తుల :** ఆస్తి వివాదాలు పరిష్కారమై లబ్ది పొందుతారు. స్వల్ప ధనలాభ సూచనలు.

**వృశ్చికం:** పాత మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. వస్తులాభం పొందుతారు.

**ధనుస్సు:** ఆస్తి వివాదాలు పరిష్కారమవుతాయి. బంధువుల ద్వారా విలువైన సమాచారం అందుకుంటారు.

**మకరం :** మిత్రుల సలహాలు తీసు కుంటారు ఋణాలు కొంతవరకు తీరుస్తారు. వివాదాలకు దూరంగా వుండడం చెప్పదగిన సూచన.

**కుంభం :** ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. నూతన విద్యలపై ఆసక్తి కలిగి వుంటారు.

**మీనం :** మిత్రులను కలిసి సంతోషంగా గడుపుతారు. వాహన సౌఖ్యం పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కొం, హైదరాబాద్

# 'రేవ్'లో పాల్గొన్న ఇద్దరు నటుల్లో డ్రగ్స్ పాజిటివ్

**బెంగళూరు, మే 23 ,ప్రభాతవార్త ప్రతినిధి:** బెంగళూరు శివారులోని సింగేనహళ్లి అగ్రహార వద్ద జీఆర్ ఫారం హౌసులో జరిగిన రేవ్‌పార్టీకి హాజరైన తెలుగు సినీతారల్లో ఇరువురికి మాదకద్రవ్యాలను సేవించినట్లు రక్త పరీక్షల్లో నిర్ధారణ కావటంతో బెంగళూరు సిసిబి పోలీసులు ఈ ఇరువురు తారలకు నోటీసులు జారీచేసేందుకు సిద్ధమయ్యారు.బెంగళూరులో గురువారం ఈమేరకు సిసిబి పోలీసులకు తెలుగు క్యారెక్టర్ యాక్టర్ హైమ, మరో నటి ఐషి రాయ్‌ల రక్తం నమునాల పరీక్షల నివేదిక అందటంతో పోలీసు అధికారులకు ఈ ఇరువురు నటులకు నోటీసులు ఇచ్చి విచారణకు హాజరుకావాలని ఆదేశించనున్నారు.నటి హైమ హెయిర్‌ఫాలికల్ టెస్ట్‌లో పాజిటివ్ అని రిపోర్టు రావటంతో ఆమె కూడా డ్రగ్స్ తీసుకున్నట్లు రుజువైంది.ఈ రేవ్‌పార్టీలో సింథటిక్ డ్రగ్స్‌ను వాడినట్లు సమాచారం అందింది.నగర సిసిబి పోలీసులు ఇవాళ నాగబాబు, రణధీర్, సిద్దిక్‌లను తమ కస్టడీకు తీసుకుని విచారణ జరుపుతున్నారు.

# రాష్ట్రంలో రైల్వే భద్రతా పనులు పలు రైళ్లు రద్దు

**గుంతకల్లు రైల్వే, మే 23 ప్రభాతవార్త** రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్‌లో జరుగుతున్న రైల్వే భద్రతా పనుల కారణంగా గుంటూరు-విజయవాడ-విశాఖపట్నం-గుంటూరు ప్రధాన రైలు మార్గంలో అనేక రైలు సర్వీసులను ఈ నెల 27 నుంచి జూన్ 23 వరకు రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 27 నుంచి జూన్ 22 వరకు మచిలీపట్నం నుంచి విశాఖపట్నం బయల్దేరే నెంబర్ 17219 విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్‌ను రద్దు చేశారు. అలాగే ఈ నెల 28 నుంచి జూన్ 23 వరకు విశాఖపట్నం నుంచి మచిలీపట్నంకు బయల్దేరే నెంబర్ 17220 మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 27 నుంచి 22 వరకు గుంటూరు నుంచి విశాఖపట్నం బయల్దేరే నెంబర్ 17239 సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 28 నుంచి జూన్ 23 వరకు విశాఖపట్నం నుంచి గుంటూరుకు బయల్దేరే నెంబర్ 17240 సింహాద్రి ఎక్స్‌ప్రెస్ సర్వీసులను రద్దు చేశారు. ఈ నెల 27 మనుంచి 22 వరకు గుంటూరు నుంచి రాయగడకు బయల్దేరే నెంబర్ 17243 రాయగడ ఎక్స్‌ప్రెస్‌తోపాటు, ఈ నెల 28 నుంచి జూన్ 23 వరకు రాయగడ నుంచి గుంటూరుకు బయల్దేరే నెంబర్ 17244 గుంటూరు ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేశామన్నారు. విశాఖపట్నం-గుంటూరు-విశాఖపట్నంల మధ్య తిరిగే నెంబర్ 22701/02 డబుల్ డెక్కర్ ఉదయ్ ఎక్స్‌ప్రెస్ సర్వీసులను ఈ నెల 27 నుంచి 23 వరకు రద్దు చేశారు. 22708 డబుల్ డెక్కర్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 28 నఉంచిజూన్ 23 వరకు విశాఖపట్నం నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 22707 ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేశామన్నారు. ఈ నెల 27 నుంచి జూన్ 23.06.2024 వరకు రాజమండ్రి-విశాఖపట్నం-రాజమండ్రిల మధ్య తిరిగే నెంబర్ 07466/67 మెమో ప్యాసింజర్ రైళ్లను రద్దు చేశారు.

# గురువుకు హోమాలు, అభిషేకాలు భక్తుల సంబరాలు

**శ్రీకాళహస్తి,మే 23 ప్రభాతవార్త** రాష్ట్రంలో ఎన్నికలు ముగిసాయి. ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు నాయకులు. అయితే ఎన్నికల్లో ఓటర్లకు వచ్చిన సొమ్ములతో పుణ్యక్షేత్రాల దర్శనాలలో ఆలయాలు కిట కిట లాడుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తీశ్వరాయంలో రద్దీ పెరిగింది. ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని దర్శనానికి పరుగులు తీస్తున్నారు. ఇక వేసవి సెలవులతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, అన్ని పరీక్షా ఫలితాలు వెలువడటంతో భక్తి భావంతో వాయులింగేశ్వరుని దర్శనానికి పరుగులు తీస్తున్నారు. దాంతో శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిట కిట లాడింది. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో వెలసిన పరివారదేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. నిత్యపూజలతో విరాలజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు. కాశిలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి ప్రదాన ఆలయం కంచుగడప వద్దకు అడుగుపెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తియే అంటారు. ఈ నేపథ్యంలో ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. అలాగే ప్రతి గురువారం స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంది.



# జగన్, కెఏపాల్ ప్రకటనలు ఒకటే!

- రాష్ట్రంలో టిడిపి కూటమి విజయం ఖాయం
- చంద్రబాబు ప్రమాణ స్వీకారం అమరావతిలోనే
- నరసాపురం ఎంపి కనుమూరి రఘురామ కృష్ణరాజు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 23, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి 125 పైచిలుకు స్థానాల్లో విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందని నరసాపురం ఎంపీ ఉండి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కనుమూరి రఘురామ కృష్ణంరాజు (ఆర్.ఆర్.ఆర్ ) ధీమా వ్యక్తం చేశారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం, ఆత్రేయపురం మండలాల్లో గురువారం ఆయన పర్యటించారు. కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అలాగే రావులపాలెంకు చెందిన టీడీపీ నాయకులు, ఆత్రేయపురం మండల టీడీపీ అధ్యక్షుడు ముదునూరి వెంకట్రాజు నివాసాల్లో కొద్దిసేపు పార్టీ శ్రేణులతో కలిసి ముచ్చటించారు.ఈ సందర్భంగా ఆత్రేయపురంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ 175 నియోజకవర్గాల్లో వైసీపీ గెలుపొందుతుందని చేసున్న ప్రకటనలపై సెటైర్స్ వేశారు. కేఏ పాల్ కూడా విశాఖపట్నంలో 10 లక్షల మెజార్టీతో ఎంపీగా గెలుస్తానని, తమ పార్టీకి 150పైన సీట్లు వస్తాయని చెబుతున్నారని, అలాగే జగన్ కూడా చెబుతున్నారని ఎద్దేవా చేశారు. వీరిద్దరూ కూడా వైజాగ్‌లో ప్రమాణ స్వీకారం చేస్తామని చెబుతున్నారని దీనిని బట్టి ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఖచ్చితంగా 125 పైచిలుకు స్థానాల్లో కూటమి విజయం ఖాయమన్నారు. వైసీపీ మాదిరిగా 175కి 175 స్థానాలు వస్తాయనే పిచ్చి మాటలు తాను మాట్లాడనని, వివిధ సర్వేల ప్రకారమే కూటమి గెలిచే స్థానాలను చెబుతున్నానని అన్నారు. రాత్రి 12 గంటల వరకు జరిగిన పోలింగ్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతకు నిదర్శనం అన్నారు. మరి జగన్, పాల్ ప్రమాణ స్వీకారం మెంటల్ ఆసుపత్రిలో చేస్తారో, ఎక్కడ చేస్తారో వారికే తెలియాలన్నారు. వారు ముహూర్తం పెట్టుకుని చేసేది మాక్ ప్రమాణం అని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా అమరావతిలోనే ప్రమాణ స్వీకారం చేయనున్నారని, జూన్ 9వ తేదీన, మరొక రోజా అనేది ఫలితాల అనంతరం ప్రకటిస్తారని చెప్పారు. రిగ్గింగ్ ఆపడానికి మాచర్లలో పెన్నెల్లి రామకృష్ణారెడ్డి పోలింగ్ బూత్‌కి వెళ్లారని వైసిపి నేతలు చెబుతున్నారని, అలా అయితే పారిపోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఈవిఎం పగల గొడుతున్న వీడియోలు ఫేక్ అని అంబటి రాంబాబు అంటున్నారని, అలా అయితే నిరూపించాలని సూచించారు. ప్రజలకు వాస్తవాలు తెలుసని, ఇవన్నీ వైసీపీ ఓటమి చెందాకా కారణాలుగా చెప్పడానికి నాయకులు చేస్తున్న ప్రయత్నాలని అన్నారు. ప్రభుత్వంలో మీరు స్పీకర్‌గాని, హోంమంత్రిగాని కావచ్చు అని ఊహాగానాలు వినిపిస్తున్నాయని, విలేఖరుల ప్రశ్నకు సమాధానంగా అదంతా చంద్రబాబు ఇష్టమని అన్నారు. అవినీతికి పాల్పడిన వైసీపీ నాయకులపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ కరుటూరి నరసింహారావు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# వేసవిసెలవులతో వెంకన్న దర్శనానికి 20గంటలు



**తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి సెలవులు కొనసాగుతుండటంతో సెలవుల్లో దేశం నలుమూలల నుండి భక్తులు వేంకటేశ్వర స్వామి దర్శనానికి తరలివస్తున్నారు. భారీగా భక్తులు గురువారం తమిళనాడు, కర్నాటక, తెలుగురాష్ట్రాలు, మహారాష్ట్రనుండి రావడంతో తిరుమలలోని వైకుంఠమ్ 1,2 క్యూ కాంప్లెక్స్‌లు, నారాయణగిరి షెడ్లు వరకు చేరారు. సాధారణ సర్వదర్శనానికి 20గంటలు సమయం కేటాయిస్తున్నారు. సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు భక్తులకు 10గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనాల భక్తులకు ఐదు గంటలు సమయం కేటాయిస్తున్నారు. శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, పాలు, టీ పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం వరకు 48వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

# కమనీయంగా వేదాద్రి యోగానంద లక్ష్మీ నరసింహస్వామి కల్యాణమహోత్సవం

**జగ్గయ్యపేట, మే 23, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం వేదాద్రి గ్రామంలో పవిత్ర కృష్ణానది ఒడ్డున కొలువుతీరిన స్వయంభూ శ్రీపంచనారసింహ క్షేత్రంలో శ్రీయోగానంద లక్ష్మీ ృనరసింహస్వామి వారి కళ్యాణమహోత్సవం పండు వెన్నెల్లో కన్నుల పండువగా శోభాయమానంగా జరిగింది. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి ఇందిరాదత్తు ఆధ్వర్యంలో బుధవారం రాత్రి గం.11లకు ఎదురు కోలోత్సవం అనంతరం గం.12లకు సర్వాంగ సుందరంగా అలంకరించిన పరిమళ పుష్పాలంకృతమైన కళ్యాణ వేదికపై శోభిల్లుతూ కొలువుతీరిన శ్రీభూనీళ రాజ్యలక్ష్మి ృ, చెంచులక్ష్మి ృ సమేత శ్రీయోగానంద లక్ష్మీ ృనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం పరాంకుశం వాసుదేవాచార్యుల యాజ్ఞికంలో దేవస్థాన అర్చకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో కుటుంబాలతో తరలివచ్చిన భక్తులు శ్రీస్వామివారి కళ్యాణాన్ని తిలకించి ఆనందపారవశ్యులయ్యారు. కళ్యాణాంతరం తెల్లవారుఝామున శ్రీస్వామివారికి గజవాహన సేవ నిర్వహించారు. ఈవేడుకను దేవాదాయశాఖ సహాయ కమిషనర్ కె శాంతి, కెసిపి సంస్థ నుండి శ్రీనివాస్, రామ్‌ప్రసాద్, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను సతీమణి సామినేని విమలాభాను తదితరులు పాల్గొన్నారు. ట్రస్టీ డాక్టర్ ఇందిరాదత్తు పట్టు వస్త్రాలు, ముత్యాల తంబ్రాలు, పుష్పాలు, పూలమాలలు, కళ్యాణ పూజా సామగ్రి సమర్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు వాటిల్లకుండా మజ్జిగ, మంచినీరు, జల్లు స్నానాల ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారిణి శిరవరపు హేమలతాదేవి పర్యవేక్షించారు. అయితే కెసిపి సిమెంట్స్ యాజమాన్యంవారు భక్తులు ప్రసాదాలు, మంచినీరు, అన్నప్రసాదం ఏర్పాటుచేశారు. కెసిపి సెక్యూరిటీ సిబ్బంది మాత్రం భక్తులపట్ల దురుసుగా ప్రవర్తించినట్లు ఆరోపణలను భుజానికెత్తుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చిల్లకల్లు పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



యోగానంద లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం



మెమొరాండం సమర్పిస్తున్న దృశ్యం

# మూడు సంవత్సరాల వేతనాలు వెంటనే విడుదల చేయాలి

## ఆంధ్రప్రదేశ్ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్

**అమరావతి, మే 23, ప్రభాత'వార్త' :** రాష్ట్రంలో పనిచేస్తున్న బిఎల్‌ఓలకు ఇచ్చే గౌరవ వేతనం గత మూడు సంవత్సరాల నుండి ఇవ్వలేదని వెంటనే రు.18వేలు నిధులు వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ఉపాధ్యాక్షులు మిరియాల లక్ష్మి నారాయణ తదితర నేతలు కోరారు. ఈ మేరకు తాము గురువారం సచివాలయంలో రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి పి కోటేశ్వరరావుకు ఈ మేరకు వినతిపత్రం అందించారు. అలాగే ఈ సాధారణ ఎన్నికల్లో ఒక్కో పోలింగ్ స్టేషన్‌లో రు.10వేలు ఖర్చులు పెట్టుకున్న బిఎల్‌వోలకు వెంటనే ఆ మొత్తం ఏమాత్రం తగ్గకుండా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రేడ్2 విఆర్‌ఓల ప్రొబేషన్‌కు సంబంధించి గవర్నమెంట్ మెమో ఇచ్చి సుమారు మూడు నెలలవుతున్నా జిల్లా అధికారులు ఆ ప్రొబేషన్ డిక్లేర్ చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, వెంటనే వారందరికి ప్రొబేషన్ డిక్లేర్ చేయాలని సిసిఎల్‌ఏ అధికారులను కోరారు. 111 జిఒ 417 ఇఒ ప్రకారం కారుణ్య నియామకాల ద్వారా నియామకమైన వారికి సర్వే ట్రైనింగ్, సర్వే ఎగ్జాన్స్ నిర్వహించనందున వారందరికి వెంటనే ప్రొబేషన్ డిక్లేర్ చేయాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు మిరియాల లక్ష్మి నారాయణ, బాలాజీ రెడ్డి, హనుమంతు, లక్ష్మి నారాయణలు పాల్గొన్నారు.

# నగర భక్తులకు ఆదిదంపతుల అనుగ్రహం

## - వైభవంగా గిరి ప్రదక్షణ

**ఇంద్రకీలాద్రి, మే 23, ప్రభాత'వార్త' :** వైశాఖ పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షణ కార్యక్రమం భక్తుల జయజయ ధ్వానాల నడుమ వైభవంగా గురువారం నిర్వహించారు. ఉదయం 5.30 గంటలకు ఘాట్‌రోడ్డు వద్ద వున్న శ్రీ కామధేను అమ్మవారి వద్ద కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గిరి ప్రదక్షణ ప్రారంభించారు. శ్రీ కామధేను మాత అమ్మ వారి వద్దనుండి ఈ గిరి ప్రదక్షణ ప్రారంభమై కుమ్మరిపాలెం, నాలుగు స్థంబాల సెంటర్, కబేళా, సితార, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేత, నెహ్రూబొమ్మసెంటర్, బ్రాహ్మణ వీధి ద్వారా ఉదయం 9 గంటలకు మహామండపంకు చేరుకున్నారు. దారి పొడవునా భక్తులు శ్రీస్వామి అమ్మవార్లకు మంగళ హారతులతో స్వాగతం పలికి టెంకాయలు, పండ్లు,పూలు సమర్పించుకున్నారు. సుమారు 7 కిమి సాగిన ఈ యాత్ర అనంతరం భక్తులు దుర్గమ్మను దర్శించుకున్నారు.

**- దుర్గమ్మ సేవలో విఐపిలు:** దుర్గమ్మను గురువారం పలువురు విఐపిలు దర్శించుకున్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సిటి రవికుమార్ దంపతులు గురువారం దుర్గమ్మను దర్శించుకున్నారు. అనంతరం వారు సాయంసంధ్యా సమయాన పంచహారతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యు దుర్గాప్రసాదరావు కుటుంబసభ్యులతో కలిసి దుర్గమ్మను గురువారం దర్శించుకున్నారు. రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్ గుప్తా, కుటుంబ సభ్యులతో కలిసి దుర్గమ్మను దర్శించుకున్నారు. వారికి ఇఓ కెఎస్ రామారావు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**- శ్రీ దక్షిణా మూర్తికి ప్రత్యేక పూజలు:** గురువారం సందర్భంగా శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయంలో కొలువైవున్న శ్రీ దక్షిణామూర్తి స్వామివార్లకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ధూపదీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఇఓ కెఎస్ రామారావు పాల్గొన్నారు.

**- బంగారు తాపడం పనులకు విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే బంగారు తాపడం పనులకు గురువారం హైదరాబాద్‌కు చెందిన అనంతాల శంకర్ రు.2లక్షలను ఇఓకు విరాళంగా అందించారు. వారికి దుర్గమ్మ దర్శనం కల్పించిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అధికారులందించారు.



రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి యు దుర్గా ప్రసాద్ దంపతులకు దుర్గమ్మ చిత్రపటంతో సత్కరిస్తున్న దృశ్యం

వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ గురువారం నాడు రు.5లక్షల విరాళం స్వర్ణ తాపడం పనులకోసం పలువురు భక్తులు విరాళంగా సమర్పించారన్నారు.

**- వైశాఖ పౌర్ణమి ప్రత్యేకం ధ్యానం సాధన:** వైశాఖ పౌర్ణమి సందర్భంగా దుర్గమ్మ ఆలయంలో గురువారం సామూహిక ధ్యాన్యం సాధన చేసే కార్యక్రమానికి ఇఓ కెఎస్ రామారావు జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు ధ్యాన సాధన చేశారు.

# తిరుమల సమాచారం

## ఆలయంలో ప్రాయశ్చిత్తంకోసం కపిలేశ్వరునికి పత్రపుష్పయాగం



**తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానమ్ ఆధ్వర్యంలో తిరుపతిలో ఉన్న ప్రముఖ శైవాలయం కపిలేశ్వరుని ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా పత్రపుష్పయాగం నిర్వహించారు.గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు పత్రపుష్పయాగ మహోత్సవం వేదోక్తంగా జరిగింది. ఆలయంలో అర్చకుల పరిచారకుల వల్ల... అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల ఏదైనా తెలిసీ తెలియక లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పత్రపుష్పయాగం నిర్వహించడం పరిపాటి. గురువారం ఉదయం కపిలేశ్వరస్వామి, కామాక్షి అమ్మవార్లను సుప్రభాతంతో మేల్కొలిపి అభిషేకం నిర్వహించారు. ఉదయం 7.30గంటల నుండి 9.30 గంటల వరకు కపిలేశ్వరస్వామి, కామాక్షి అమ్మ ఉత్సవర్లకు పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరిజలం, చెరకురసం, పంచామృత అభిషేకం, విబూది, పసుపుతో నవకలశ స్నపన తిరుమంజనం అభిషేకం చేశారు. అనంతరం చామంతి, గన్నేరు, మొగలి, సంపంగి, జాజి, రోజా, తామర, మల్లి, వృక్షి, కనకాంబరం, బిల్వపత్రం, తులసీ, పన్నీరు ఆకులతో ఉత్సవర్లకు పత్రపుష్పయాగం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలనుండి దాతలు 3టన్నులు పుష్పాలు, పత్రాలు విరాళంగా అందించారు.12రకాల పుష్పాలు, 6రకాల పత్రాలు ఉన్నాయి. కార్యక్రమంలో కపిలేశ్వర ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, టిటిడి ఉద్యానవనవిభాగం ఉపసంచాలకుడు శ్రీనివాసులు, ఆలయ ఎఇఒ సుబ్బరాజు, సూపరింటెండెంట్ కృష్ణవర్మ, ఆలయ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, గృహస్థ భక్తులు పాల్గొన్నారు.

# పున్నమివేళ గరుడునిపై గోవిందుడు కటాక్షం



**తిరుమల, మే 23ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన వైశాఖమాసంలో నిండు పున్నమివేళ గురువారం రాత్రి ఏడుకొండల స్వామి గరుడునిపై అధిరోహించి భక్తులను కటాక్షించాడు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగించుకున్న తరువాత మలయప్ప స్వామిని విశేష ఆభరణాల అలంకృతుడ్ని చేసిన అర్చకులు ఆలయం నుండి వాహనం మండపం వద్దకు తీసుకువచ్చారు. ఇక్కడ స్వర్ణమయమైన గరుడత్మంతుని వాహనంపై కొలువుదీర్చారు. జీయంగార్లు, ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చరణలతో గరుడ వాహనాన్ని ఆలయ మాఢవీధుల్లో ఊరేగించారు. ప్రతినెలా పౌర్ణమిన గరుడవాహనం జరిపించడం ఆనవాయితీ. ఈ వాహనసేవలో ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్ఒ నందకిశోర్, ఆలయ అర్చకులు,భక్తులు పాల్గోన్నారు.

# దత్తాత్రేయ మందిరంలో వేదోక్తంగా లక్ష్మీనరసింహ సుదర్శన హోమం



**తిరుపతి,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన వైశాఖమాసం....గురువారం ఉదయం పౌర్ణమి ఘడియల్లో మొగలిచెర్లగ్రామంలోని అవధూత దత్తాత్రేయస్వామి మందిరంలో లక్ష్మీనరసింహ సుదర్శనహోమం వైభవంగా నిర్వహించారు. ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు దత్తాత్రేయ మందిరం వ్యవస్థాపక ధర్యకర్త పవని నాగేంద్రప్రసాద్, కౌశిక్, ఆలయ అర్చకులు ఆలయ ప్రాంగణంలో ఎంతో విశిష్టమైన ఈ హోమాన్ని శాస్త్రోక్తంగా, వేదోక్తంగా జరిపించారు. రంగారెడ్డి, ప్రకాశం, నెల్లూరుజిల్లాల నుండి భక్తులు పెద్దసంఖ్యలో నెల్లూరుజిల్లా లింగసముద్రం మండలం మొగలిచెర గ్రామంలోని దత్తాత్రేయస్వామి మందిరంకు విచ్చేసి ఈ హోమంలో పాల్గొని తమ గోత్ర నామాలతో, కుటుంబ క్షేమాన్ని, ఆయురారోగ్యాలను కాంక్షిస్తూ జరిపించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు అన్నప్రసాదం వితరణ జరిగింది.

# కన్నులపండువగా గోవిందరాజుని రథోత్సవం



**తిరుపతి,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మిక నగరం తిరుపతిలోని గోవిందరాజ స్వామి ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో గురువారం ఉదయం రథోత్సవం అంగరంగవైభవంగా నిర్వహించారు. ఉదయం నిత్యకైంకర్యాలు ముగించుకున్న తరువాత గోవిందరాజస్వామి, శ్రీదేవిభూదేవి అమ్మవారి ఉత్సవర్లను రథోత్సవంపైకి వేంచేపుచేశారు. ఇక్కడ ప్రత్యేక పూజలు, కర్పూరహారతులిచ్చి రథాన్ని గోవింద నామాల మధ్య కదిలించారు. పెద్దసంఖ్యలో భక్తులు గుర్రాలుగా ఆలయమాఢ వీధులలో స్వామివారి రథాన్ని లాగి భక్తి పారవశ్యులయ్యారు. భక్తులు అడుగడుగునా స్వామివారికి హారతులిచ్చారు. తొమ్మిదిరోజుల గోవింద రాజుని ఉత్సవాలలో ఎనిమిదవరోజు రథోత్సవం జరిగింది. గోవిందనామ సంకీర్తనలు, తిరుపతిలోని ఆలయ మాఢవీధులు మిన్నుముట్టాయి.రథోత్సవం సందర్భంగా టిటిడి అనేక జాగ్రత్తలు తీసుకుంది. రథానికి తాళ్ళుకట్టి వీధులలో భక్తులు, టిటిడి అధికారులు అందరూ సేవకులుగా గోవిందుని సేవలో తరించారు. ఆత్మరధికుడు, శరీరమే రథం. ఇంద్రియాలే గుర్రాలు. విషయాలే వీధులు. సాయంత్రం స్వామివారికి ఊం జల్‌సేవ జరిపించారు. ఈ కార్యక్రమంలో టిటిడిపెద్ద జీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఎప్ఎసిఎఒ బాలాజీ, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, గోవిందరాజస్వామి ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, ఇఇ మల్లిఖార్జున ప్రసాద్, సూపరింటెండెంట్ నారాయణ, ఆలయ ఇన్‌స్పెక్టర్ రాధాకృష్ణ, అర్చకులు పాల్గొన్నారు.

# గోవిందుని నిలయంలో అఘోరాలు

**తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని శైవభక్తులైన అగోరాలు గురువారం ఉదయం దర్శించుకున్నారు. శరీరంపై విబూది రాసుకుని రుద్రాక్షలు ధరించిన ఈ స్వాములు హరిద్వార్ నుండి తిరుమలకు వచ్చారు. ప్రతి ఏటా వైశాఖ మాసంలో అగోరాలు వెంకన్నను దర్శించుకోవడం ఆనవాయితీ.

గురువారం ఉదయం వీరంతా స్వామివారిని దర్శించు కున్నారు. రాష్ట్ర ప్రజలు భక్తివిశ్వాసాలతో మెలగుతారని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

ప్రజల్ని ప్రేమించలేనివాడు ఎన్నటికీ దేశభక్తుడు కాడు, కాలేడు.

- ప్రకాశం పంతులు


# చేసేవి అప్పులు..చెప్పేవి గొప్పలు!

అప్పులు ఉన్నవారి వెంట, చెప్పులు లేని వారి వెంట పోకూడదంటారు. ఎంతో అనుభవంతో పెద్దలు చెప్పిన మాటలు ఇవి. అప్పు ఆనందంతో ప్రారంభమైతే, విషాదంతో ముగుస్తుంది. ఒకసారి అప్పులు చేయడం అలవాటైతే తీర్చే ధ్యాసలేకపోతే వడ్డీలకు వడ్డీలు పెరిగిపోతాయనేది వేరే చెప్పక్కర్లేదు. వడ్డీతో వడిగల గుర్రం కూడా పరిగెత్తలేదంటారు. అలాని అప్పులు చేయడం తప్పని చెప్పడం లేదు. జీవిత కాలంలో అప్పులు చేయని వారు ఉండకపోవచ్చు. ఒకసారి అప్పు చేస్తే మరో యేడాదిలో లేక ఆపై సంవత్సరమో ఇంకా కాకపోతే మరో నాలుగైదు ఏళ్లలో అప్పు తీర్చుకుంటారు. వేరే రకంగా అప్పు తీర్చేదారిలేకపోతే పొలమో, లేక ఇళ్లో ఇతర ఆస్తులు అమ్మిరుణభారం తగ్గించుకుంటారు. ఇందులో ఏమాత్రం అశ్రద్ధ చేసినా వడ్డీలను భరించలేరు. ఆస్తులు అమ్మినా అప్పులు తీరకపోతే అప్పులు ఇచ్చిన వారికి పావలో, పరకో ఇచ్చి దండం పెడతారు. దీన్నే దివాలా అంటారు. దివాలా అనేది ఒక వ్యక్తిపైనే కాదు కుటుంబంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుంది. సమాజంలో తలెత్తుకు తిరగలేని పరిస్థితులు ఏర్పడతాయి. ఒకరకంగా సమాజం నుంచి వెలివేసినట్లే అవుతుంది. ఆత్మాభిమానం ఆత్మగౌరవం ఉన్నవారు ఇది తట్టుకోవడం చాలా కష్టం. దేశవ్యాప్తంగా అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకోవడానికి ఇదొక ముఖ్యకారణం. కొన్ని ప్రాంతాల్లో అప్పుల వారి ముందు తలదించుకోలేక, ఆత్మాభిమానం చంపుకోలేక కుటుంబాలు కుటుంబాలే బలవన్మరణాలకు పాల్పడుతున్నాయి. కనిపెంచిన పిల్లలు మన చేతుల మీదుగా విషమిచ్చి చంపే సమయంలో ఎంతటి మానసిక వేదనకు గురవుతారో ఊహించుకుంటేనే మనసు ద్రవించక మానదు. వ్యక్తులపైనే కాదు, సంస్థలపైన, ప్రభుత్వాలపైన అప్పు అంతటి ప్రభావం చూపిస్తుంది. ఈ వాస్తవాలు కొత్తవి కావు. పెద్దలకు తెలియనివి కూడా కాదు. ఏమి ఆలోచిస్తున్నారేమోకానీ దేశంలో తెలుగు రాష్ట్రాలతోసహా అనేక రాష్ట్రాలు ఆమాటకొస్తే కేంద్ర ప్రభుత్వం కూడా అప్పులు చేయడంలో తమకు ఎవరు సాటిరారనే విధంగా వ్యవహరిస్తున్నారు. అప్పు చేయనిదే అభివృద్ధి సాధ్యం కాదనే మాట వాస్తవం. నిర్మాణాత్మకంగా అభివృద్ధిలో అప్పులు ఎంతో కీలకపాత్ర వహిస్తాయి. కానీ అదే పనిగా అప్పుచేసి శక్తికి మించిన సహాయసాకారాలకోసం నీళ్లలా ఖర్చుపెడితే ఆ తర్వాత తీర్చేదారిలేకపోతే ఆర్థిక సంక్షోభం తప్పదు. ఎన్నో దేశాలతోపాటు ఇటీవల మన పొరుగునున్న శ్రీలంక దేశ పరిస్థితి ఏమైందో తెలియందికాదు. ఇప్పటికికూడా ఆ దేశ ఆర్థిక పరిస్థితి ఇంకా కోలుకోలేదు. ప్రజలు ఎంతటి ఇక్కట్లకు గురయ్యారో అందరికి తెలిసిందే. తెలుగు రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయనేది బడ్జెట్ అంకెలే స్పష్టం చేస్తున్నాయి. యేడాది యేడాదికి అప్పులు పెరుగుతున్నాయేతప్ప తగ్గిన దాఖలాలు కన్పించలేదు. అప్పులు ఎలా పెంచుకోవాలి? ఎక్కడ దొరుతాయని ఆలోచిస్తున్నారే తప్ప ఈ అప్పుల ఊబి నుంచి ఎలా బయటపడదాం, ఎలా తగ్గించగలుగుతాం, ఇందుకు మార్గాలు ఏమున్నాయి తదితర అంశాల జోలికి పోవడం లేదు. దారిద్ర్యరేఖకు దిగువనున్న కోట్లాదిమంది బడుగు, బలహీన వర్గాలకు చేయూతను అందించాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. మనది సంక్షేమ ప్రభుత్వం. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలి. అందులో మరోవాదనకు చోటులేదు. కానీ ఆదాయాన్ని పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వాగ్దానాలు చేసి, ప్రజాధనాన్ని వెచ్చించుకుంటూపోతే ఎంతకాలం చేయగలుగుతారు? తెలంగాణ రాష్ట్రంలో అప్పులు తాజా లెక్కల ప్రకారం దాదాపు నలభైతొమ్మిదివేల కోట్ల రూపాయలకు చేరుకున్నాయి. దీనికి వడ్డీ దాదాపు యేటా పదిహేను వేల కోట్లకుపైగా కట్టాల్సి ఉంటుంది. బడ్జెట్ అంచనాలను బట్టి కూడా ఆదాయం తగ్గిపోతున్నది. గత యేడాది 2.59లక్షలకోట్లు ఆదాయం వస్తుందని లక్ష్యంగా పెట్టుకోగా చివరకు 2.49లక్షలకోట్లకే పరిమితమైంది. ఇక రాష్ట్ర ఆదాయంలో జిఎస్టీ, మద్యంపై సుంకం, అమ్మకం పన్ను, స్టాంపులు, రిజిస్ట్రేషన్‌లు (వ్యాట్)పద్దు కింద వచ్చేవే కీలకం. ఈ పన్నులు కూడా తగ్గిపోతున్నాయి. ఇప్పుడు నూతన ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు పూర్తిచేయాలంటే ఎన్ని లక్షలకోట్లు అవసరం అవుతాయో ఆర్థిక నిపుణుల అంచనాలకే అందడం లేదు. ఆదాయం కోసం అన్వేషణ ఆరంభమైంది. తెలంగాణ ముఖ్యమంత్రి ఆదాయాన్ని పెంచుకునేందుకు ముఖ్యంగా పన్ను వసూళ్లలో జరుగుతున్న అవకతవకలను, లీకేజీలను అరికట్టి ఆదాయాన్ని మరింతగా పెంచేందుకు కసరత్తు చేస్తున్నారు. భూముల విలువను పెంచి తద్వారా రిజిస్ట్రేషన్ ద్వారా రాబడిని పెంచుకునేందుకు పరిశీలన చేస్తున్నారు. ఇక మద్యం ఆదాయమే మహాప్రసాదంగా భావిస్తూ అది లేకుంటే అభివృద్ధి లేదన్నట్టుగా పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే ప్రత్యక్షంగానో, పరోక్షంగానో పన్నుల్లో అగ్రగామిగా ఉన్నాం. ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రజల జీవనాన్నే దుర్భరం చేస్తున్నాయి. బతుకుభారం మోయలేనంతగా పెరిగింది. ఈ పరిస్థితుల్లో ఆదాయాన్ని పెంచుకునేందుకు పన్నులు వేయడం ఏమాత్రం సమంజసంకాదు. ప్రజలపై భారం వేయకుండా అప్పులు చేయకుండా ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలి. అవినీతికి అడ్డుకట్టవేయాలి. ఇందుకు ఏ ఒత్తిడిలకు లొంగని మనోనిబ్బరం, పరిపాలనాదక్షత అంతకు మించిన త్రికరణ శుద్ధి ఉన్న అధికారులకు కీలకబాధ్యతలు అప్పగించాలి. ఇదే పరిస్థితి కొనసాగితే ఏదోఒకనాటికి అప్పులుపుట్టక, ఆదాయ, వ్యయాల మధ్యఅంతరాయం పెరిగి చేతులెత్తక తప్పదు.

> పేదరికం కారణంగా ఇంతవరకూ ఏ దేశం సమసిపోలేదు. అవినీతి కారణంగానే దేశాలు నేలమట్టమయ్యాయి.
>
> నానీ పాల్కీవాలా



> స్నేహితుడిని ఎన్నుకోవడం కంటే, మారుస్తున్నప్పుడు ఎక్కువ నిదానంగా ఉండాలి.
>
> సెనెకా



# ప్రజావాక్కు



## పెరుగుతున్న మాతృమరణాలు

గడచిన ఆర్థిక సంవత్సరంలో మన రాష్ట్రంలో మాతృమరణాలు 350కిదాటగా వాటిలో 90కేసులు తల్లికి సిజీరియన్ ఆపరేషన్‌చేసే సమయంలో మరణించినవే ఉన్నాయి. ఈ ఆపరేషన్లు ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఎక్కువ జరుగుతున్నాయి. ప్రైవేట్ఆస్పత్రుల్లో వీటి ఖర్చు చాలా ఎక్కువ అయినా ప్రాణంకోల్పోతున్నది ప్రజలే. వైద్యపరంగా అనేక కారణాలు ఉండొచ్చు. కానీ కుటుంబ సభ్యుల ఒత్తిడి మీద జరుగుతున్నది. ఆసమయంలో తల్లి ప్రసవానికి ముందు పరిస్థితి అనుకూలంగా లేక, సకాలంలో ఆస్పత్రిలో చేర్చక జరుగుతున్నాయి. స్త్రీ గర్భ నిర్ధారణ జరిగిన నుండి అన్ని రకాల ముందుజాగ్రత్తలు, వైద్యం, పోషకాహారం, పరీక్షలు అత్యవసరం. ఇటు తల్లిదండ్రులు లేదా భర్త ప్రత్యేకశ్రద్ధతోపాటు ప్రభుత్వ ఆరోగ్య శాఖ సిబ్బంది తనిఖీలు ఉండాలి. అంగన్‌వాడి శాఖ ద్వారా వచ్చే సేవలను కూడా ఉపయోగించుకోవాలి. కుటుంబంలో ఒత్తిడిలు లేకుండా తల్లిని ప్రశాంతంగా ఉంచాలి.

-బొల్లోజు మేఘానాథం, విశాఖపట్నం

## తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**రైతులు** పండించిన వరి అకాల వర్షాలతో తడిసింది. దీంతో రైతులుఆందోళనచెందుతున్నారు. రోజులతరబడి ధ్యానాన్ని ఇప్పుడు అప్పుడు కొంటాం అని సంబంధిత అధికారులు కాలయాపన చేస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. రైతు అంటేనే దేశానికి వెన్నుముక అంటారు. అటువంటిది రైతులను ఇబ్బంది పెట్టడం రాష్ట్ర ప్రభుత్వానికి అంత మంచిది కాదు. రైతుపండించిన ప్రతిగింజ మద్దతు ధరకు కొనవలసిన బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. ఇకనైనా వెంటనేరైతులుపండించిన వరిధాన్యాన్నికొనుగోలు చేయాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్‌జిల్లా

## అంతా అవినీతి మయం

**మహిళల** పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిని, లైంగికంగా వేధించేవారిని తీవ్రమైన నేరాలు చేసిన వారిని ఆదరించి అక్కున చేర్చుకోవడం, వారికి శిక్షలు పడకుండా కాపాడటం, ప్రజాప్రభుత్వాలను కూలగొట్టడం, తమను వ్యతిరేకించే వారిని దర్యాప్తు సంస్థలతో ఉక్కిరిబిక్కిరి చేయడం, ధరలను పెంచి పేదవారిని ఇక్కట్లు పెట్టడం, ఇలాంటివన్నీ కూడా అవినీతి పనులే.

-ఎమ్.రాధాకృష్ణ, హైదరాబాద్

## పోస్టులు పెంచి పరీక్షలు నిర్వహించాలి

**తెలంగాణ** రాష్ట్రంలో దాదాపు దశాబ్దకాలం తర్వాత వచ్చిన నోటిఫికేషన్‌లు గ్రూప్-2, గ్రూప్-3లలో రెండు సంవత్సరాల క్రితం వచ్చిన నోటిఫికేషన్‌లో ఎన్నైతే ఖాళీలు ఉన్నాయో అవే ఖాళీలకు పరీక్షలు నిర్వహించేందుకు గాను తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతుంది. గత ప్రభుత్వంలో పేపర్ లీకేజీలూ, వాయిదాల తర్వాత ఎంతో ఆలస్యంగా జరుగుతున్న పరీక్షలు, రాష్ట్రస్థాయిలో గ్రూప్-1తర్వాత అత్యున్నత సర్వీసులు అయినందున లక్షలాది మంది నిరుద్యోగులు పోటీపడుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు టిఎస్‌పిఎస్‌సి బోర్డు ప్రక్షాళన కోసం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పిసీసీ అధ్యక్షుల హోదాలో పాల్గొన్న రేవంత్‌రెడ్డి మా ప్రభుత్వం వస్తే పోస్టులు పెంచుతాన్నారు. ఇచ్చిన హామీ మేరకు నోటిఫికేషన్లలో అదనంగా ఖాళీలు కలిపి పరీక్షలు నిర్వహించాలి.

-మరం శివానంద స్వామి, హైదరాబాద్

## రిజిస్ట్రేషన్ ధరలు తగ్గించాలి

**తాజాగా** ప్రభుత్వం భూమి, ఇండ్ల స్థలాల రిజిస్ట్రేషన్ల ధరలు పెంచుతూ నిర్ణయంతీసుకుంది. ఇదిపేద మధ్యతరగతి ప్రజలకు ఎంతో భారం అవుతుంది. అప్పు చేసి వడ్డీలకు తెచ్చుకుని చిన్న ఇంట్లో స్థలమో పొలమో కొనాలనుకునే వారి ఆశలు అడియాశలయ్యాయి. ఒకేసారి భారీగా పెంచడం సరైన పద్ధతి కాదు. అన్ని ప్రాంతాల్లో ఒకే రేటున ఒకే తీరున పెంపు కూడా సామాన్యుడి నడ్డి విరుపే. అలాకాకుండా పేదలు మధ్యతరగతి ప్రజలు ఉన్న ప్రాంతంలో ముప్పై, నలభై శాతం రిజిస్ట్రేషన్ ధరలు పెంచాలి. మార్కెట్ విలువకు స్టాంపు డ్యూటీలో కట్టే రుసుముకు మధ్య ఉన్న భారీ వ్యత్యాసాన్ని తగ్గించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## జన్‌ధన్ యోజనకు పదేళ్లు

**ఆగస్టు** 2014న ప్రారంభించిన ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన దాదాపు దశాబ్దకాలం ప్రయాణం పూర్తి చేసుకుంది. ఈ పదేళ్లలో 46కోట్ల ఖతాలుప్రారంభిస్తే అందులో ఒక కోటి 46 లక్షల రూపాయలు జమఅయినట్టుగా నివేదిక తేటతెల్లం చేస్తున్న సందర్భంలో దీనిని ముందు అడుగుగానే చూడాలి. అంత మాత్రమేకాదు ఈ 46కోట్లఖాతాలో దాదాపు 56శాతం మహిళల పేర ఓపెన్ అయ్యాయని, అందులో 66 శాతం ఖాతాలు గ్రామీణ, మధ్య పట్టణ ప్రాంతాలలోని ఓపెన్ అయ్యాయి అని నివేదిక తెలియచేయడం పథకం సాఫల్యతను తెలియచేస్తుంది.

-భారత అవినాష్, జనగామ

# ప్రైవేట్ విద్య.. అంతా మిథ్య

**ఫీజులు ఇష్టం వచ్చినట్లు పెంచుతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. దీనికి కూడా ఒక ప్రత్యేక కమిటీని నియమించి, రాష్ట్ర ప్రభుత్వం ఫలానా తరగతికి ఫలానా అమౌంట్ తీసుకోవాలని సూచించాలి. దాని ప్రకారమే ప్రైవేట్ పాఠశాలలు ఫీజులు తీసుకోవాలి. అలా చేసినట్లయితే ప్రైవేట్ పాఠశాల నుండి కొంత ఉపశమనం లభిస్తుందని పిల్లల తల్లిదండ్రులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రతి జిల్లాకు జిల్లా విద్యాశాఖ అధికారి పర్యవేక్షణలో కమిటీని ఏర్పాటు చేసి, ఫీజులను నియంత్రించే ఆలోచన చేయాలి. అధిక ఫీజులు వసూలు చేస్తున్నటువంటి ప్రైవేట్ పాఠశాలల పైన కఠిన చర్యలు తీసుకోవాలి. అవసరమైతే పాఠశాలల గుర్తింపును రద్దు చేసే విధంగా చర్యలు చేపట్టాలి. అప్పుడే ఫీజుల నియంత్రణ ప్రభుత్వ ఆధీనంలో ఉంటుంది అంటున్నారు విశ్లేషకులు. ఆ దిశగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని ఆశిద్దాం.**



మోటె చిరంజీవి

నేటి బాలలే రేపటి పౌరులు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది పాఠశాలలే. కానీ అలాంటి పాఠశాలలే అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నాయి. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు బడులు విద్యార్థుల చదువును సంతలో సరుకుగా మార్చేశాయి. స్కూళ్లు ప్రారంభం కానున్నాయి. దోపిడీ మొదలైంది. అడ్మిషన్ తీసుకోవాలంటే డొనేషన్లని, బుక్స్‌కు సపరేట్ అని, యూనిఫామ్‌కు సపరేట్ అని, ఐఐటి ఫౌండేషన్ అయితే సపరేట్, బస్సు ఫీజు సపరేటు అని ఇలా రకరకాల పేర్లతో అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నారు పాఠశాలల యాజమాన్యాలు. తమ విద్యార్థులను ఉన్నతమైన, నాణ్యమైన చదువులను చదివించాలని తల్లిదండ్రులు కార్పొరేట్ మోజులో పడి ప్రైవేట్ విద్యాసంస్థలకు కాసుల వసూళ్లకు అవకాశం కల్పిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి అక్రమ వసూళ్లకు తెరతీశారు. పట్టణాల్లో చదవాలంటే హాస్టలు వసతి కూడా వారికి అవసరమవుతుంది. దీంతో స్కూలు, హాస్టల్ పేరుతో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు రూ. 30వేల నుంచి రూ.50వేలవరకు, ఆ తర్వాత విద్యార్థులకు పాఠశాలను బట్టి రూ. 60వేల నుంచి సుమారు లక్ష రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు తాము తక్కువ కాదంటూ కొన్ని ప్రైవేట్ స్కూళ్లు ఇదే సంప్రదాయానికి దిగాయి. సాధారణ చదువులతోపాటు ఐఐటి ఫౌండేషన్ అంటూ మరికొంత నొక్కుతున్నాయి. దీంతో విద్యార్థులను స్కూళ్లలో చేర్పించేందుకు వచ్చి, వెనక్కి వెళ్లలేక చేర్పించే సాహసం చేయలేక తల్లిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు. నేడు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ, దోపిడీచేస్తూ అక్షరాలను వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయి. ప్రధానంగా కార్పొరేట్, సెమీ కార్పొరేట్ తరహా పాఠశాలలను నిర్వహిస్తున్న యాజమాన్యాల దోపిడీకి అడ్డూ అదుపు లేకుండాపోయింది. వీటిని నిరోధించాల్సిన అవసరం విద్యాశాఖ పర్యవేక్షణ లేకపోవడంతో విచ్చలవిడిగా నిబంధనలకు పాతరవేస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, చైతన్యమై ప్రభుత్వ నిబంధనలు, విద్యాహక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నిబంధనలు కనుక చూసినట్లయితే సెక్షన్-6 ప్రభుత్వ నిబంధనల ప్రకారం అడ్మిషన్లు జరగాలి. సెక్షన్-11 ప్రైవేట్ యాజమాన్యాలు గవర్నింగ్ బాడీ నిర్ణయించే ఫీజు కంటే ఎక్కువ వసూలు చేయకూడదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ఫీజుల వివరాలను నోటీసు బోర్డులో పెట్టాలి. సెక్షన్ 1,2 ప్రకారం స్కూల్ స్టాఫ్ సెలక్షన్ కమిటీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం టీచర్లను, నాన్ టీచింగ్ స్టాఫ్‌ను నియమించి వారి వివరాలు, విద్యార్హత, వారికి ఇచ్చే వేతనాల వివరాలను నోటీసు బోర్డులో పెట్టాలని చట్టంచెబుతుంది. సెక్షన్-12ప్రకారం టీచర్, విద్యార్థుల నిష్పత్తి 1:20కి మించరాదు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేట్ యాజమాన్యం 25శాతం సీట్లను ఎస్సీ, ఎస్టీ వికలాంగులకు, మైనార్టీలకు కేటాయించాలి. పాఠశాల యాజమాన్యాలు నోట్‌బుక్స్, యూనిఫారాలు, స్కూల్ బ్యాంకులు, ఇతర స్టేషనరీని అమ్మరాదు. ఎక్కడ కొనుగోలు చేయాలో కూడా సూచించరాదు. డి.ఎడ్ లేదా బిఈడి అర్హత ఉండాలి. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల టీచర్లు డిఎడ్ లేదా బిఈడి అర్హత ఉండి టెట్‌లో అర్హత సాధించి ఉండాలి. విద్యార్థుల ఫీజు వివరాలను ఆన్‌లైన్‌లో ఉంచాలి. జీవో నెంబర్ 42 ప్రకారం డొనేషన్లు, క్యాపిటేషన్ ఫీజులు వసూలు చేయరాదు. ఆటస్థలం తప్పనిసరిగా ఉండాలి. మున్సిపాలిటీ పరిధిలోని పాఠశాలల్లో వెయ్యి చదరపు మీటర్లు. గ్రామీణ ఇతర ప్రాంతాల్లో రెండువేల చదరపు మీటర్ల ఆటస్థలం తప్పనిసరిగా ఉండాలి. పాఠశాలను పక్కా భవనంలో నిర్వహించాలి. ప్రతి పాఠశాలలో సలహాలు, సూచలనకు ఫిర్యాదు బాక్సులు ఉండాలి. ఫీజు స్లిప్పులను చిన్నారుల చేతికి రాసి ఇస్తే జరిమానా ఉంటుంది. అభం, శుభం తెలియని చిన్నారుల చేతికి స్కూల్ ఫీజుల రసీదులు ఇస్తున్నారు పాఠశాల యాజమాన్యం. మీ అమ్మ, నాన్న ఇంకా ఫీజు చెల్లించలేదంటూ వారిని కించపరుస్తున్నారు. గతంలో చిన్నారి చేతికి రసీదు ఇచ్చిన ఓ ప్రైవేట్ స్కూలుకు చెందిన యాజమాన్యానికి భారీ ఎత్తున జరిమానా విధించింది విద్యాశాఖ. అనుమతులు లేకుండా స్కూళ్లను ప్రారంభించకూడదు. ప్రభుత్వ అనుమతితోనే ప్రారంభించాలి. ఆరు నెలల్లోపు అనుమతులు పొందాలి. ప్రభుత్వ సూచనల ప్రకారం ఫీజులు తీసుకోవాలి. 20 మంది చిన్నారులకు ఒక ఉపాధ్యాయుడు, ఒక సంరక్షకుడు ఉండాలి. రక్షణ భద్రతా, పారిశుధ్యం పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. భవనానికి ప్రహరీ ఉండి. గాలి వెలుతురు బాగా వచ్చేలా ఉంచాలి. చిన్నారులు నిద్రపోవడానికి ప్రత్యేకంగా విశ్రాంతి గది ఉండాలి. మరుగుదొడ్లు, స్నానాల గదిలో టవలు, సబ్బులు ఉంచి పరిశుభ్రత చర్యలు పాటించాలి. సిసిటీవీలను అందుబాటులో ఉంచాలి. అగ్నిమాపక దళ అధికారుల నుంచి ధ్రువీకరణ పత్రం పొందాలి. ప్లే స్కూలు రోజుకు మూడు నుంచి నాలుగు గంటల్లోపు మా త్రమే నిర్వహించాలి. పిల్లలకు సంబంధించిన ఆట వస్తువు లతోనే బోధన ఉండాలి. పిల్లలకు గాయాలైనట్లయితే ప్రథమ చికిత్స కిట్టు, చిన్నపిల్లలకు అవసరమైనటువంటి మందులు అందుబాటులో ఉండాలి. వైద్యనిపుణులతో ప్రతి మూడు నెలలకు ఆరోగ్యశిబిరాలు నిర్వహించాలి. ప్రవేశపత్రం, హాజరు, ఆరోగ్య రికార్డులు, స్టాకు ఫీజు, వగైరా రికార్డులు తప్పనిసరిగా నిర్వహించాలి. ప్లేస్కూల్‌కు తప్పనిసరిగా ప్లే స్కూల్ అని బోర్డు పెట్టాలి. ప్రవేశాలు పూర్తయిన తర్వాత తల్లిదండ్రుల కమిటీని నెలలోపు నియమించాలి. ఇందులో 50 శాతం తల్లులు, 25 శాతం ఉపాధ్యాయులు, 25 శాతం తండ్రులు ఉండేలా చూడాలి. ఈకమిటీని యేటా మరుస్తుండాలి. ప్రతినెల సమావేశం ఏర్పాటు చేసి ఆ వివరాలను నమోదు చేయాలి. పిల్లలకు జంక్‌ఫుడ్‌ను అనుమతించకూడదు. పోషకాలతో కూడిన ఆహారాన్ని మాత్రమే ఇవ్వాలి. ఇటువంటి నిబంధనలు చాలా స్కూళ్లు పాటించకుండా నడుపుతున్నాయి. కొన్ని స్కూళ్లలో ఎల్‌కేజికి రూ. 1,20,000 వసూలు చేస్తున్నారని పేరెంట్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాలుగో తరగతికి రూ. 1,20,000 నుండి 1,60,000 వరకు పెంచారని చెబుతున్నారు. ఫీజులు ఇష్టం వచ్చినట్లు పెంచుతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. దీనికి కూడా ఒక ప్రత్యేక కమిటీని నియమించి, రాష్ట్ర ప్రభుత్వం ఫలానా తరగతికి ఫలానా అమౌంట్ తీసుకోవాలని సూచించాలి. దాని ప్రకారమే ప్రైవేట్ పాఠశాలలు ఫీజులు తీసుకోవాలి. అలా చేసినట్లయితే ప్రైవేట్ పాఠశాల నుండి కొంత ఉపశమనం లభిస్తుందని పిల్లల తల్లిదండ్రులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రతి జిల్లాకు జిల్లా విద్యాశాఖ అధికారి పర్యవేక్షణలో కమిటీని ఏర్పాటు చేసి, ఫీజులను నియంత్రించే ఆలోచన చేయాలి. అధిక ఫీజులు వసూలు చేస్తున్నటువంటి ప్రైవేట్ పాఠశాలల పైన కఠిన చర్యలు తీసుకోవాలి. అవసరమైతే పాఠశాలల గుర్తింపును రద్దు చేసే విధంగా చర్యలు చేపట్టాలి. అప్పుడే ఫీజుల నియంత్రణ ప్రభుత్వ ఆధీనం లో ఉంటుంది అంటున్నారు విశ్లేషకులు. ఆ దిశగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని ఆశిద్దాం. ●



# 'గ్రేటర్'లో ఓటింగ్ ఎందుకు తగ్గింది?

పుల్లూరు వేణుగోపాల్

ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలోని మల్కాజిగిరి, సికింద్రాబాద్, హైదరాబాద్, చేవెళ్ల లోక్‌సభ సెగ్మెంట్ల పరిధిలో ఓటు వేసేందుకు జనం అంతగా ఆసక్తి చూపలేదు. సికింద్రాబాద్, హైదరాబాదులోని నియోజకవర్గాల్లో యాభైశాతం ఓటింగ్ కూడా నమోదు కాలేదు. మల్కాజిగిరి, చేవెళ్లలో మాత్రం 50 శాతం దాటింది. గ్రేటర్ సిటీ పరిధిలోని లోక్‌సభ సెగ్మెంట్లలో ఏ ఎన్నిక జరిగినా పోలింగ్ శాతం తగ్గుతూనే వస్తున్నది. ప్రతిసారి ఎన్నికలకు ముందే పోలింగ్ శాతం పెంచేందుకు ఎన్నికల సంఘం ఎన్నో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నా, సిటీ ఓటర్లు ఓటింగ్‌పై ఆసక్తి చూపడంలేదు. సిటీలో ఓటింగ్ శాతం పెంచేందుకు ఎన్నికల కమిషన్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ల తోటి, జిల్లా అధికారులతో సమావేశాలు కూడా ఏర్పాటు చేసిపోలింగ్ శాతం పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా ఎన్నికల సంఘం ప్రైవేట్ కంపెనీలు, సాఫ్ట్‌వేర్ సంస్థలకు సంబంధించిన యాజమాన్యాలతో చర్చలు జరిపి వారిదగ్గర పనిచేసే వారందరూ తప్పక ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని చెప్పడం జరిగింది. ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా పోలింగ్ రోజున ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు, వ్యాపార సంస్థలకు లేబర్ హాలిడేగా ప్రభుత్వం సెలవు ప్రకటించడం జరిగింది. ఈసారి రాష్ట్రంలో తొలిసారి ఓటర్లు భారీఎత్తున ఓటు కోసం నమోదు చేసుకున్నారు. నూతన ఓటర్ల నమోదులో తెలంగాణలోనే అధికమని నివేదికలు తెలుపుతున్నవి. దీంతో ఈసారి పోలింగ్ శాతం గతం కంటే పెరుగుతుందని ఆశించినా ఆ అంచనాలన్నీ తలకిందులు అయ్యాయి. నిజానికి సిటీ పరిధిలో విద్యావంతులైన ఓటర్లే ఎక్కువగా ఉంటారు. మనం ఒక్కరం ఓటు వేయకపోతే జరిగేదేముంది అన్నట్లుగా వీరు పోలింగ్ రోజున బూత్‌లకు రావడంలేదు. వారంతపు సెలవులతోపాటు ఓటింగ్ రోజు కూడా సెలవురోజుగా భావించి విహారయాత్రలకు వెళ్లడం లాంటివి పెట్టుకోవడం చేస్తున్నారు. తలరాతలను నిర్దేశించే ఓటు హక్కు వినియోగంలో పౌరుల నిర్లిప్తత ప్రజాస్వామ్య మనుగడకే అత్యంత ప్రమాదకరమైనది. ఓటర్లలో అనాసక్తితోపాటు ఇంకా చాలా కారణాలు ఓటింగ్ శాతం తగ్గడానికి కారణం అవుతున్నాయి. మల్కాజిగిరి, మేడ్చల్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, ఎల్బీనగర్, ఉప్పల్ అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏపి ప్రజలు ఎక్కువగా ఉంటారు. వీరంతా తమ సొంత రాష్ట్రంలోనే ఓటు వేసేందుకు వెళ్లడంతో కూడా ఆయా సెగ్మెంట్లలో ఓటింగ్ శాతం గణనీయంగా తగ్గిందని చెప్పవచ్చు. వీరంతా సెటిలర్స్ కావడంతో వారికి ఏపి, తెలంగాణ రెండు రాష్ట్రాల్లో ఓట్లు ఉండే అవకాశాలు ఉన్నాయి. ఏపిలో అసెంబ్లీ ఎన్నికలు ఉండడంతో వీరంతా ఏపిలో ఓటు వేయడానికి ఆసక్తి చూపారని చెప్పవచ్చు. అదే విధంగా హైదరాబాద్ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో చాలా తక్కువ శాతం పోలింగ్ నమోదైంది. ఎన్ని ఓటర్ చైతన్య కార్యక్రమాలు నిర్వహించినా పాతబస్తీ ఓటర్ల తీరులో మార్పు రావడం లేదు. ఇక్కడి ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు పెద్దగా ఆసక్తి కనపరచడంలేదు. వీటన్నింటికి తోడు ఓటరు జాబితాలో గందరగోళం, ఒక కుటుంబంలోని ఓట్లు వేర్వేరు బూతులలో ఉండడం. ఓటు వేసేందుకు ఎపిక్ కార్డుతో వచ్చిన ఓటు లేకపోవడం, పోలింగ్ స్లిప్పులు కొన్ని చోట్ల అందకపోవడం వంటివి కూడా ఓటింగ్ శాతం తగ్గడానికి కారణాలుగా చెప్పవచ్చు. ఒక రకంగా చెప్పాలంటే గ్రామీణ ప్రాంత ఓటర్లలో ఉన్న చైతన్యం సిటీ ఓటర్లలో కనిపించడం లేదని చెప్పవచ్చు. ములుగు జిల్లాలోని ఒక మండలంలోని అటవీ ప్రాంతంలోని పెనుగోలు గుట్టపైన పది గిరిజన కుటుంబాలు నివసిస్తున్నాయి. వీరిలో26 మందికి ఓటు హక్కు ఉండగా వీరిలో పదిమంది ఓటుహక్కు వినియోగించుకోవడానికి కాలినడకన 20కిలోమీటర్లు వాగులు, వంకలు, గుట్టలు దాటి వాజేడులోని పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్యంలో 'ప్రజలే ప్రభువులు' వారికి అధికారాన్ని ఇచ్చేది ఓటుహక్కు. దానిని తప్పనిసరిగా వినియోగించుకోవాలని, ఓటు విలువను గురించి మరింత చైతన్యం తీసుకువచ్చేదిశలో ఓటరు అవగాహన కార్యక్రమాలను ఎన్నికల కమిషన్ పకడ్బందీగా నిర్వహించాలి. పోలింగ్ సెంటర్లు ఓటర్లకు అందుబాటులో ఉండేలా చూడాలి. పోలింగ్ సెంటర్‌లో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలి. ముఖ్యంగా ఎన్నికలు వారాంతపు సెలవుల తర్వాత కాకుండా పని దినాల్లో వారం మధ్యలో పెడితే యువత పోలింగ్ రోజు ఓటుకు వచ్చే అవకాశం కలదు. దానితోపాటుగా ప్రతి మనిషికి ఆధార్ ఏ విధంగా ఉందో ఓటు కూడా దేశం మొత్తంలో ఎక్కడైనా సరే ఒకే చోట ఉండేలా చర్యలు తీసుకోవాలి. చాలా మందికి వలస వచ్చిన సిటీలో ఓట్లు ఉండడమే కాకుండా గ్రామాల్లో కూడా ఓట్లు ఉండడంతో గ్రామాల్లోనే ఓటు వేయడానికి ఆసక్తి చూపుతూ ఎన్నికల సమయంలో స్వగ్రామాలకు వెళ్లుతున్నారు. స్వస్థలంలో ఓట్లు వేస్తేనే అక్కడ ఇస్తున్న సంక్షేమ పథకాలు పోకుండా ఉంటాయనే భావనతో స్వస్థలాల్లో కూడా ఓటును నమోదు చేయించుకుంటున్నారు. ఇది కూడా నగరంలో పోలింగ్ శాతం తగ్గడానికి కారణం అవుతున్నది. ●

# రైతు రుణమాఫీ సాహసోపేతమైన నిర్ణయం

డాక్టర్ తిరునహరి శేషు

రైతే రాజు వ్యవసాయాన్ని పండగ చేయటం రైతుని రాజుని చేయడమే మా ప్రభుత్వ ప్రాధాన్యత అని ప్రభుత్వాలు తరచూ చెప్పేమాటనే కానీ ఏడు దశాబ్దాల స్వతంత్ర భారతంలో రైతు రాజుకాకపోగా రైతు రుణగ్రస్తుడిగా మారిపోయాడు. ప్రముఖ ఆర్థికవేత్త ఆర్థర్ లూయిస్ చెప్పినట్లు భారతదేశంలోని రైతు అప్పులో పుట్టి అప్పులో పెరిగి అప్పుతోనే మరణించి అట్టి అప్పులను వారసులకు వారసత్వంగా అందిస్తున్నారనేది నేటికీ అక్షర సత్యం. వ్యవసాయం లాభసాటిగా మారకపోవడం మరొకవైపు సేద్యం ఖర్చులు పెరిగిపోవడంతో రైతులు రుణాలు చేయక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. రైతుల రుణభారం పెరగడంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఎన్‌ఎస్‌ఎస్‌ఓ అధ్యయనంలో వెల్లడైంది. భారతదేశంలో రైతుల ఆత్మహత్యలలో మహారాష్ట్ర, కర్ణాటకల తరువాత తెలంగాణ రాష్ట్రం మూడోస్థానంలో ఉన్న నేపథ్యంలో 2022లో కాంగ్రెస్‌పార్టీ రైతుడిక్లరేషన్‌లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే రైతులను ఆదుకోవడానికి వారిని రుణవిభక్తులను చేయడానికి రెండు లక్షల రూపాయల మేరకు రైతు రుణాలను మాఫీ చేస్తామనే హామీ ఇచ్చింది. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు రైతుల రుణాలను మాఫీ చేయడానికి వివిధ మార్గాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్వేషిస్తుంది. ఒకేసారి 40 వేల కోట్ల రూపాయలను మాఫీ చేయడం ఒక రాష్ట్ర ప్రభుత్వానికి అంత తేలికైన విషయంకాదు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత రుణమాఫీ కోసం మార్గాలను అన్వేషిస్తున్న తరుణంలోనే లోక్‌సభ ఎన్నికలు రావడం ఎలక్షన్ కోడ్ అమల్లోకి రావడంతో రుణమాఫీ ప్రయత్నాలు కొనసాగలేదనే చెప్పాలి. కానీ మే 13న లోక్‌సభ ఎన్నికలు ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన మేరకు ఆగస్టు 15లోపు రైతుల రుణాలను మాఫీ చేయడానికి, ప్రభుత్వ ప్రయత్నాలకి కేబినెట్‌లో చర్చించడానికి ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వలేదు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఎన్నికల తర్వాత కూడా రాజకీయ పార్టీలు ముఖ్యంగా విపక్షాలు రైతు రుణమాఫీని ఒక రాజకీయ అంశంగా మార్చివేసినాయి. ప్రభుత్వం రుణమాఫీ చేయకుండా తప్పించుకోవడానికి ప్రయత్నిస్తుందనే సంకేతాలు ప్రజలలోకి రైతులలోకి పంపే విధంగా ప్రకటనలు విమర్శలు చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన



తర్వాత ఈ స్థాయిలో రెండులక్షల రూపాయల రైతు రుణాలు మాఫీకాలేదు. గతంలో రెండు లక్షల రూపాయల రైతు రుణాల మాఫీ సాధ్యం కాదని మాట్లాడిన వారు ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై విమర్శలు చేస్తున్నారు. గత ప్రభుత్వంలో కీలక శాఖలకు మంత్రిగా వ్యవహరించిన హరీష్‌రావు అయితే రుణమాఫీపై ఏకంగా ప్రభుత్వంపై రాజీనామా ఛాలెంజ్‌కి దిగటం రైతాంగానికి మేలు చేయదు. రైతురుణమాఫీ విషయంలో రాజకీయాలకంటే రైతు ప్రయోజనాలు ముఖ్యమనే అంశాన్ని ప్రభుత్వం, విపక్షాలు గుర్తుంచుకోవాలి. రైతు రుణమాఫీ లాంటి ఒక కీలక అంశాన్ని రాజకీయాలకు వాడుకోకుండా అందరూ ప్రభుత్వానికి సహకరించి రుణమాఫీకి అడ్డంకులు రాకుండా తమవంతు కృషి చేయాల్సిన సందర్భంలో అపోహలు అపనమ్మకాలను సృష్టించడం మంచిదికాదు. ఆ విధమైన వ్యవహారం రైతు ప్రయోజనాలను దెబ్బతీస్తుందని గుర్తుంచుకోవాలి. ఒకేసారి 40వేలకోట్ల రూపాయల రైతు రుణాలను మాఫీ చేయాలని నిర్ణయం తీసుకోవటం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయమనే చెప్పాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత రెండు పర్యాయాలు బిఆర్‌ఎస్ ప్రభుత్వం వాయిదాల పద్ధతిలో రైతుల లక్ష రూపాయల రుణాలు మాఫీ చేసింది. మొదటిసారి 16144 కోట్ల రూపాయలు రుణాలు మాఫీ చేస్తే రెండోసారి దరిదాపు 19వేల పైచిలుకు రుణాలు వివిధ వాయిదాలలో మాఫీ చేయడం వలన రైతులకు పెద్దగా ఉపయోగపడలేదనే చెప్పాలి. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒకేసారి 40 లక్షల మంది రైతులకి లబ్ధిచేకూరే విధంగా 40వేలకోట్ల రూపాయల రైతుల రుణాలను మాఫీ చేయాలనే ప్రయత్నం చేయడం ఒక విధంగా సాహసోపేతమనే చెప్పాలి. ఒకేసారి ఇంత పెద్ద మొత్తంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణాలను గతంలో ఎప్పుడూ మాఫీ చేయలేదని చెప్పాలి. రైతుల రుణవిముక్తి కోసం ప్రభుత్వం రుణాలను మాఫీ చేయడానికి ఎదురవుతున్న అడ్డంకులను అధిగమించడానికి చేస్తున్న ప్రయత్నాలు అభినందించదగినవే. రైతు రుణమాఫీ కోసం రైతు సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు దానికి ఆదాయ మార్గాలను చూపించి రిజర్వు బ్యాంకు నుండి కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ నుండి అనుమతులు సాధించడానికి కొంత సమయం పట్టవచ్చు. అంత మాత్రం చేత ప్రభుత్వం చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరం లేదు. కొంత ఆలస్యమైనా ప్రభుత్వం చేస్తున్న రుణమాఫీ ప్రయత్నాలకు మద్దతు తెలిపి రైతుల పక్షాన నిలబడాల్సిన బాధ్యత అందరిపైన ఉంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు రుణమాఫీ విషయంలో ప్రతిపక్షాలకు జవాబుదారీ కాదు. రైతులకు మాత్రమే అనేవిషయాన్ని గుర్తుంచుకోవాలి. సాధ్యమైనంత తొందరగా రెండులక్షల రూపాయల రైతు రుణాలను మాఫీ చేసి రైతులను రుణవిముక్తులను చేయాలి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న రఘు రామ కృష్ణంరాజు

**అయినవిల్లి, మే 23, ప్రభాతవార్త :**

అయినవిల్లి విఘ్నేశ్వర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు రాష్ట్ర టిడిపి నాయకులు, ఉండి కూటమి అసెంబ్లీ అభ్యర్థి కనుమూరి రఘురామ కృష్ణంరాజు. రాష్ట్రంలో దుష్ట పరిపాలన అంతమవ్వాలని దేవుణ్ణి కోరుకోవడం జరిగిందని రఘురామ కృష్ణంరాజు వెల్లడించారు. స్వామి వారి దర్శనం కి విచ్చేసిన రఘురామ కృష్ణంరాజుకు టిడిపి, జనసేన కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కాబోతున్నారని ఆర్ ఆర్ ఆర్ ధీమా వ్యక్తం చేశారు. కేఏ పాల్ కూడా 175 కి 175 వస్తాయంటున్నారని కే ఏ పాల్ కి జగన్మోహన్ రెడ్డి కి పెద్దగా తేడా ఏమిలేదని రఘురామ అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 125 సీట్లు పైబడి కూటమి గెలుచుకోబోతుందని సంబరాలు కు అందరూ సిద్ధం కావాలని రఘురామ కృష్ణంరాజు ఆకాంక్షించారు. జూన్ 4 వ తేదీన యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ (వైయస్సార్ సీపీ) పార్టీకి పెద్ద కర్మ నిర్వహించబోతున్నాం అని రఘురామ అన్నారు. స్వామివారి దర్శనానికి విచ్చేసిన రఘురామ వెంట టిడిపి నాయకులు దెందుకూరు సత్తిబాబు రాజు, మద్దాల సుబ్బారావు, మద్దాల ఫణి, సుబ్బరాజు, అయినవిల్లి సర్పంచ్ కాకర శ్రీనివాస్, చిట్టురి శ్రీనివాస్, నాగరాజు, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.



# సిగ్మంట్ల వారీగా కౌంటింగ్ టేబుళ్ళు

**అమలాపురం, మే 23,ప్రభాతవార్త:**

జూన్ 4వ తేదీన శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిం చనున్న సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సంబంధించి కోనసీమ జిల్లాలో 7 అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా ఏర్పాటు చేసిన టేబుళ్ళు వివరాలను అదికారులు తెలిపారు. రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి అసెంబ్లీ నియోజకవర్గానికి 10 టేబుళ్ళు, పార్లమెంట్ నియోజకవర్గానికి 10 టేబుళ్ళు ఏర్పాటు చేశారు. పి గన్నవరం కి అసెంబ్లీకి 12 టేబుళ్ళు ,పార్లమెంట్కు 12 టేబుళ్ళు ఏర్పాటు చేశారు. రాజోలు అసెంబ్లీకి 14 టేబుళ్ళు ,పార్లమెంట్కు 14 టేబుళ్ళులను ఏర్పాటు చేశారు. ముమ్మి డివరం అసెంబ్లీ కి 14 టేబుల్స్, పార్లమెంట్ కు14 టేబుళ్ళు లను ఏర్పాటు చేశారు. కొత్తపేట అసెంబ్లీ14 టేబుళ్ళు, పార్లమెంటుకు 10 టేబుళ్ళు ఏర్పాటు చేశారు.అమలా పురం అసెంబ్లీ14 టేబుళ్ళు, పార్లమెంటు కు 12 టేబుల్స్ ఏర్పాటు చేశారు. మండపేట అసెంబ్లీకి 10 టేబుల్స్, పార్లమెంటుకు10 టేబుల్స్ ఏర్పాటు చేశారు.

# గంగలకుర్రులో వేద విద్యార్థులకు పరీక్షలు..

**అంబాజీపేట,మే 23, ప్రభాతవార్త:**

శ్రీ గోదావరి మండల వేద శాస్త్ర ప్రవర్ధక సభ చారిటబుల్ ట్రస్ట్ 73వ వార్షికోత్సవ సందర్భంగా వేద విద్యార్థులకు ఈనెల 27, 28, 29న వేద పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ అధ్యక్ష, కార్యదర్శులు,చిట్టావఝల వెంకట సూర్య నారాయణ మూర్తి, ఆకెళ్ళ వెంకట రామకృష్ణ కామేశ్వర శర్మలు తెలిపారు. మండలంలోని గంగలకుర్రులో జయంతి భాస్కర సుబ్రమణ్యం స్వగృహంలో చారిటబుల్ ట్రస్ట్ 73వ వార్షికోత్సవ సభ,వేద పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 27,28 న వేద,శాస్త్ర, శ్రౌత, స్మార్త, అపర,ఆగమ,విద్యలలో పరీక్షలు నిర్వహిస్తామన్నారు.ఉత్తీర్ణులైన వారికి అర్హతను బట్టి పట్టాలు పంపిణీ చేస్తామన్నారు. పరీక్షాధికారులుగా చిర్రావూరి శ్రీరామశర్మ ,కడియాల సీతారామ అవధాని ఘనాపాఠీ,గుళ్ళపల్లి సీతారామ శ్రీహర్ష ఘనాపాఠీ లు వ్యవహరిస్తారన్నారు.29న ప్రవర్ధక సభ ట్రస్ట్ అధ్యక్షుడు చిట్టావఝుల వెంకట సూర్యనారాయణమూర్తి అధ్యక్షతన మహాసభ జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమాలలో ట్రస్ట్ కోశాధికారి అయ్యగారి లక్ష్మీనరసింహమూర్తి,సహాయ కార్యదర్శి యేడిది సుబ్రహ్మణ్య శర్మ ,సహాయ కార్యదర్శి భమిడి పాటి యజ్ఞేశ్వరా ప్రసాద్ తదితరులు పాల్గొంటారని ట్రస్ట్ కార్యదర్శి కామేశ్వర శర్మ తెలిపారు.

# స్వామి వారి హుండీ ఆదాయం లెక్కింపు..

**అయినవిల్లి , మే 23, ప్రభాత వార్త :**



అయినవిల్లి లో వేంచేసియున్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి హుండి ఆదాయం లెక్కింపు కార్యక్రమము నిర్వహించారు. హుండీ ల ద్వారా వచ్చిన వాటిని లెక్కింపు చేపట్టగా 56 రోజులకు గాను ఆలయ ప్రధాన హుండీల నుండి నగదు రూపంలో రూ.22,21,485/- లు, అన్న ప్రసాదం హుండీ నుండి నగదు రూ.58,071/-వెరసిమొత్తం రూ.22,79,556/- వచ్చి నది. బంగారం 3.5 గ్రాములు, వెండి.290 గ్రాములు మరియు పలు విదేశీ కరెన్సీ నోట్లు 06 వచ్చినవి..ఈ ఆదాయ లెక్కింపు పర్యవేక్షణాధికారిగా జంపా రామలింగేశ్వర రావు, తనిఖీదారు, ఆలయ చైర్మన్ గుత్తుల నాగబాబు, ధర్మకర్తలు దామిశెట్టి వెంకటేశ్వర రావు, కె. మంగదేవి, జి.హేమలత, పి.మంగాదేవి, అర్చకస్వాములు, గ్రామస్థులు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముక్తేశ్వరం శాఖ సిబ్బంది, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారని ఆలయ కార్యనిర్వహణాధికారి ముదునూరి సత్యనారాయణ రాజు తెలియజేశారు.






# -లెవెలింగ్ పేరుతో చెందుర్తిలో గ్రావెల్ అక్రమ రవాణా-పట్టించుకోని అధికారులు

**గొల్లప్రోలు,మే23,ప్రభాతవార్త**

పంట పొలాలు లెవెలింగ్ పేరుతో గొల్లప్రోలు మండలం చెందుర్తి పరిధిలో గ్రావెల్ అక్రమ రవాణా యదేచ్ఛగా సాగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి.ఒకపక్క ఎన్నికల కోడ్ అమలులో ఉన్న మరోపక్క అధికార పార్టీకి చెందిన ఒక ప్రజాప్రతినిధి భర్త నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుగుతూ గ్రావెల్ ను తరలించుకుని పోతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.పంట భూములు లెవెలింగ్ పేరుతో ఉన్న తాత్కాలిక అనుమతులు అడ్డం పెట్టుకుని గడచిన వారం రోజులుగా అక్రమార్కులు ఈ అక్రమ గ్రావెల్ దందా కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. భూములు చదును చేయడం,లెవెలింగ్ పనులు నిర్వహించడం అంటే ఆయా పంట పొలాల్లో ఏర్పడిన ఎత్తుపల్లాలను సమాంతరంగా చేయాలి తప్పించి ఇష్టానుసారంగా కొండలను పిండి చేస్తూ 10 అడుగులకు పైగా జెసిబిలతో తవ్వకాలు నిర్వహించి పెద్ద పెద్ద వాహనాల్లో గ్రావెల్ తరలించుకునిపోవడం కాదని చందుర్తి గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.ఎన్నికల నియమావళిని తుంగలోకి తొక్కి ప్రజా ప్రతినిధి భర్త అధికారులతో కుమ్మక్కై గ్రావెల్ అక్రమ రవాణా చేస్తూ అందినంత దోచుకుంటున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదేమిటి అని ప్రశ్నిస్తే రెవెన్యూ అధికారుల అండదండలతో అక్రమార్కులు చుట్టుపక్క రైతులను బెదిరింపులకు గురి చేస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు.జిల్లా రెవెన్యూ ఉన్నతాధికారులు స్పందించి చందుర్తి పరిధి చేబ్రోలు గ్రామ శివారు కోళ్ల ఫారం పొంతలో జరుగుతున్న అక్రమ క్వారీకి అడ్డుకట్ట వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**తహసిల్దార్ వివరణ**

-చందుర్తి గ్రామంలో జరుగుతున్న క్వారీకి గనులు భూగర్భ శాఖ అధికారుల జారీ చేసిన తాత్కాలిక పర్మిషన్ ఉందని గొల్లప్రోలు తహసిల్దార్ ఉదయ్ భాస్కర్ తెలిపారు. స్థానికుల ఫిర్యాదు మేరకు గురువారం క్వారీని పరిశీలించడం జరిగిందని తవ్వకాలకు జూలై నెల 5వ తేదీ వరకు మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ జారీ చేసిన పర్మిషన్ ఉన్నట్లు తెలిపారు.

# 'బత్తుల' చే వైభవంగా శ్రీ లక్ష్మీ గణపతి నవగ్రహ

## శత్రు సంహార రుద్ర సహిత మహా చండీయాగం

## భక్తులతో కిటకిటలాడిన గాదరాడలో ఓం శివ శక్తి పీఠం

**కోరుకొండ23మే (ప్రభాతవార్త )**

రాజానగరంనియోజకవర్గం జనసేన, తెలుగుదేశం, బీజేపీ పార్టీల ఉమ్మడిఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ సారథ్యంలో కోరుకొండమండలం గాదరాడ గ్రామంలో నిర్మించిన ఓం శివశక్తి పీఠం

దేవాలయాల సమూహంలో గురువారం శ్రీ లక్ష్మీ గణపతి నవగ్రహశత్రు సంహార రుద్ర సహిత మహా చండీయాగం వైభవంగానిర్వహించారు. దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని తమిళనాడుకు

చెందిన 30 మంది వేద పండితులతో శివ శక్తి పీఠంలో శాస్త్రోక్తంగావివిధ ఆధ్యాత్మిక, యజ్ఞయాగాలునిర్వహించారుఅలాగే శ్రీ లక్ష్మీగణపతి నవగ్రహ శత్రు సంహార రుద్ర సహిత మహాచండీయాగంజరిపారు. బత్తుల బలరామకృష్ణ, శ్రీమతి వెంకటలక్ష్మి దంపతులుచేతుల మీదుగా ఈ మహా క్రతువు జరిపారు. అష్టలక్ష్మిమహామృత్యుంజయ బైరవ సహిత రాజశ్యామల యాగం.మన్యసుక్తఆంజనేయ, ధన్వంతరి ఆరోగ్య పాశుపతి సహిత మహాసుదర్శనయాగం చేపట్టారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండివేలాదిమంది పార్టీ శ్రేణులు, భక్తులు తరలివచ్చారు.



# జగన్, కేఏ పాల్ ప్రకటనలు ఒకటే

## ఏపీ లో టీడీపీ కూటమి విజయం ఖాయం

## చంద్రబాబు ప్రమాణ స్వీకారం అమరావతిలోనే

## నరసాపురం ఎంపీ కనుమూరి రఘురామ కృష్ణంరాజు

**రావులపాలెం మే 23, (ప్రభాతవార్త) :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి 125 పైచిలుకు స్థానాల్లో విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోందని నరసాపురం ఎంపీ, ఉండి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కనుమూరి రఘురామ కృష్ణంరాజు (ఆర్.ఆర్.ఆర్) ధీమా వ్యక్తం చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం, ఆత్రేయపురం మండలాల్లో గురువారం ఆయన పర్యటించారు. కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. అలాగే రావులపాలెం కు చెందిన టీడీపీ నాయకులు, ఆత్రేయపురం మండల టీడీపీ అద్యక్షుడు ముదునూరి వెంకట్రాజు నివాసాల కొద్ది సేపు పార్టీ శ్రేణులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆత్రేయపురంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ 175 నియోజకవర్గాల్లో వైసీపీ గెలుపొందుతుందని చేస్తున్న ప్రకటనలపై సెటైర్స్ వేసారు. కేఏ పాల్ కూడా విశాఖపట్నంలో 10 లక్షల మెజారిటీతో ఎంపీగా గెలుస్తానని, తమ పార్టీకి 150 పైన సీట్లు వస్తాయని చెబుతున్నారని, అలాగే జగన్ కూడా చెబుతున్నారని ఎద్దేవా చేశారు. వీరిద్దరూ కూడా వైజాగ్ లో ప్రామాణ స్వీకారం చేస్తామని చెబుతున్నారని దీనిని బట్టి ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఖచ్చితంగా 125 పైచిలుకు స్థానాల్లో కూటమి విజయం ఖాయం అన్నారు. వైసీపీ మాదిరిగా 175కి 175 స్థానాలు వస్తాయనే పిచ్చి మాటలు తాను మాట్లాడనని, వివిధ సర్వేల ప్రకారమే కూటమి గెలిచే స్థానాలను చెబుతున్నానని అన్నారు. రాత్రి 12 గంటల వరకు జరిగిన పోలింగ్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతకు నిదర్శనం అన్నారు. మరి జగన్, పాల్ ప్రమాణ స్వీకారం మెంటల్ ఆసుపత్రిలో చేస్తారో, ఎక్కడ చేస్తారో వారికే తెలియాలని, వారు ముహూర్తం పెట్టుకుని చేసేది మాక్ ప్రమాణ స్వీకారం అని ఎద్దేవా చేశారు.చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా అమరావతిలోనే ప్రమాణస్వీకారం చేయనున్నారని, జూన్ 9వ తేదీనా, మరొక రోజా అనేది ఫలితాల అనంతరం ప్రకటిస్తారని చెప్పారు. రిగ్గింగ్ ఆపడానికి మాచర్లలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోలింగ్ బూత్ కి వెళ్ళారని వైసీపీ నేతలు చెబుతున్నారని, అలా అయితే పారిపోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఈవిఎం పగల గొడుతున్న వీడియోలు ఫేక్ అని అంబటి రాంబాబు అంటున్నారని, అలా అయితే నిరూపించాలని సూచించారు. ప్రజలకు వాస్తవాలు తెలుసని, ఇవన్నీ వైసీపీ ఓటమి చెందాకా కారణాలుగా చెప్పడానికి నాయకులు చేస్తున్న ప్రయత్నాలని అన్నారు. ప్రభుత్వంలో మీరు స్పీకర్ గాని, హోంమంత్రి గాని కావచ్చు అని ఊహాగానాలు వినిపిస్తున్నాయని, విలేకరుల ప్రశ్నకు సమాధానంగా అదంతా చంద్రబాబు ఇష్టమని అన్నారు. అవినీతికి పాల్పడిన వైసీపీ నాయకులపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ కరుటూరి నరసింహారావు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# పోషకాహార కిట్ల పంపిణీ

**అమలాపురం,మే23,ప్రభాతవార్త**

హెచ్ఐవి బాదిత చిన్నారులకు పోషకాహార కిట్ల పంపిణీ చేశారు. జనకళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వంటెద్దు వెంకన్నాయుడు,కె.రిశ్విక్,జల్లి సుజాత,గారపాటి శేఖర్, సిహెచ్.ప్రసన్న, కళ్వకొలను ఉమ సౌజన్యంతో ఈ పోషకాహార కిట్ల సమకూర్చి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చీకట్ల చిన్న చిన్నారులకు దుస్తులు పంపిణీ చేశారు. ఇందులో జనకళ్యాన్ శ్రీనివాస్,తిక్క బాబి, కాంద్రేగుల రేవతికుమారి,బోనం అప్పారావు, మ్షైరం రవి,అత్తిలి గణేష్, భీమనాథం.లక్ష్మణరావు,గొల్లపల్లి బాబి, యర్రంశెట్టి ప్రసాద్, సికిలే బాలకృష్ణ, లింగోలు కృష్ణ, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



# పోలీసు మాక్ డ్రిల్

**అమలాపురం,మే23,ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు భద్రత దృష్ట్యా ముందు జాగ్రత్తల లో భాగంగాజిల్లా ఎస్పి ఎస్. శ్రీధర్ఆదేశం మేరకు అమలాపురం గడియార స్తంభం సెంటర్లో జిల్లా పోలీస్ యంత్రంగం సాయుధ బలగాలతో మాక్ డ్రిల్ నిర్వ హించారు. ఎన్నికల కౌంటింగ్ డే రోజున జిల్లాలో సంఘ విద్రోహక శక్తులు, అల్లరి మూకలు ఏవైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే అలాంటి వారిపట్ల పోలీస్ వారు తీసుకొను చర్యల విధానాన్ని తెలియజేయడమే కాకుండా ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే ఏ పరిస్థితుల నైనా ఎదుర్కొనేలా సిబ్బంది అందరినీ సమాయత్తము చేయడమే మాక్ డ్రిల్ యెక్క ముఖ్య ఉద్దేశ్యం అని జిల్లా ఎస్పి తెలియజేసారు.అమలాపురం డిఎస్పి మహేశ్వర రావు ఆద్వర్యం లో ఐ.పోలవారం పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ కేశనకుర్రు గ్రామంలో 450 లీటర్ల డీజిల్ ఆయిల్ ను సీజ్ చేసారు.అలాగేఎస్పి శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్న స్ట్రాంగ్ రూమ్ల వద్ద చేసిన ఏర్పాట్లను తనిఖీ చేశారు. మూడంచెల భద్రతను, సిసి కెమేరాల నిఘాను ఓట్ల లెక్కింపునకు ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ లను తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు చేసారు.





# ఖరీఫ్ ముందస్తు ప్రణాళికపై సిబ్బందికి శిక్షణ

**రౌతులపూడి, మే 23 ( ప్రభాతవార్త ):**

ఖరీఫ్ 2024-25 పంట కాలానికి సంబంధించి ముందస్తు ప్రణాళిక పై ఆర్ బి కే సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.గురువారం రౌతులపూడి ఆర్ బి కే నందు మండల వ్యవసాయ అధికారి రెడ్డి ఈశ్వరరావు అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు ప్రత్యామ్నాయం బయో ఫెర్టిలైజర్స్, నానో ఫెర్టిలైజర్స్, ఆర్గానిక్ ఫెర్టిలైజర్స్, పచ్చి రొట్టె ఎరువులు వినియోగంపై సిబ్బందికి ఏవో తగు సూచనలు ఇచ్చారు. ఖరీఫ్ పంటకాలానికి విత్తన సరఫరా, ఎరువుల సరఫరా, ఎరువుల వినియోగంపై ముందస్తు ప్రణాళికను సిద్ధం చేయాలని ఏఈఓ సిహెచ్ గోపీనాథ్ పేర్కొన్నారు. ఆర్ బి కే సిబ్బంది విధిగా ఈ సూచనలను పాటించాలి అన్నారు.



# అత్యాచారం కేసులో నిందితులకు రిమాండ్

**గొల్లప్రోలు,మే22,ప్రభాతవార్త**

అత్యాచారం కేసులో నిందితులకు కోర్టు రిమాండ్ విధించినట్లు గొల్లప్రోలు ఎస్సై బాలాజీ తెలిపారు. వివరాలు పరిశీలిస్తే..గడచిన ఆదివారం రాత్రి రైల్వే స్టేషన్ సమీపంలో ఒక రైతు మకంలో నివాసముంటున్న వృద్ధురాలిపై ఇరువురి యువకులు మద్యం సేవించి అత్యాచారానికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ సంఘటనపై వృద్ధురాలు కుమారుడు దొరబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు.ఈ నేపథ్యంలో గొల్లప్రోలు రైల్వే స్టేషన్ లో నిందితులు ఉన్నట్లు సమాచారం రావడంతో దిశా డిఎస్పి ఆర్.రామచంద్ర రావు ఆధ్వర్యంలో పోలీసు బృందం బుధవారం సాయంత్రం నిందితులు తోట శేఖర్, కాచిపోయిన గంగాధర్ లను అరెస్ట్ చేసి తుని కోర్టులో హాజరు పరిచారు. నిందితులు ఇద్దరికీ కోర్టు 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్సై బాలాజీ తెలిపారు.

# విద్యార్థులకు సమాజం పట్ల అవగాహన పెరుగుతుంది.

**మామిడికుదురు.మే23 ప్రభాతవార్త.**

రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టు వల్ల విద్యార్థులకు సమాజం పట్ల అవగాహన పెరుగుతుందని మామిడికుదురు దీప్తి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.వి.వి.సత్యనారాయణ పేర్కొన్నారు. మామిడికుదురు, పిగన్నవరం మండలాల్లోని అప్పనపల్లి, ఆదుర్రు, లంకల గన్నవరం గ్రామాల్లో దీప్తి డిగ్రీ కళాశాలకు చెందిన సెకండ్ సెమిస్టరు విద్యార్థులు గురువారం కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్ట్ పేరుతో సామాజిక సర్వే చేపట్టారు. ఈ సర్వే ను ప్రారంభించిన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఇలాంటి సర్వే లు చేయడం వల్ల విద్యార్థుల్లో సామాజిక స్పృహ పెరగడమే కాకుండా ప్రజల జీవన శైలి తెలుస్తుందన్నారు. ఆ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, భౌతిక శాస్త్ర, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి డాక్టర్ విజయ్ సత్య ప్రసాద్ యర్రంశెట్టి పర్యవేక్షణలో విద్యార్థులు సమూహాలుగా ఏర్పడి గ్రామాల్లో సర్వే చేశారు. ఇంటిఇంటికీ తిరుగుతూ, ప్రజల సమస్యలను తెలుసుకుని వివరాలు నమోదు చేసుకున్నారు. అలాగే ఆరోగ్యం, స్వచ్ఛత, అక్షరాస్యత పట్ల చైతన్యం కలిగించారు. బడి ఈడు పిల్లలందరిని తప్పకుండ పాఠశాలలకు పంపాలని విద్యార్థులు పలువురు తల్లిదండ్రులకు చైతన్యం కల్పించారు. అలాగే వేసవిలో తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు తెలియజేసారు. సామాజిక రుగ్మతలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్సీ ఆనర్స్ కంప్యూటర్స్, ఎలక్ట్రానిక్స్ విద్యార్థులు పాల్గొన్నారు.



# వైభవంగా ఇటికాలమ్మవారి తీర్థ మహోత్సవం..

## అమ్మవారి దర్శనం కోసం పోటెత్తిన భక్తులు..

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..

**అంబాజిపేట,మే 23, ప్రభాతవార్త..**

మండలంలోని మాచవరం గ్రామదేవత శ్రీ ఇటికాలమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం గురువారం అత్యంతవైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ఆడపడుచులతో పాటు భక్తులు అమ్మవారినిదర్శించుకొని చలిమిడి పానకం, ముడుపులు, మ్రొక్కుబడులు చెల్లించుకున్నారు. కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా పేరొందిన శ్రీ ఇటుకాలమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి ఎంతోమంది భక్తులు తరలివచ్చారు. అమ్మవారి దర్శనానికి వేకువ జాము నుండే భక్తుల తరలి రావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మైపాల నాగబాబు, బండారు కొండ, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు.అంబాజీపేట కిరాణా అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రసాదం, శ్రీ సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో మజ్జిగను భక్తులకు పంపిణీ చేశారు. అమ్మవారి తీర్థమును పురస్కరించుకొని ఏర్పాటు చేసిన గరగ నృత్యాలు, కేకే తాంబోలం,బుట్ట బొమ్మలు,బొంగ్ర గేదెలు,గారడి వంటి సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరంపద్మావతి ట్రేడర్స్ యజమాని మైపాల తాతాజీ సమకూర్చిన బాణాసంచాను ఆలయ ప్రాంగణంలో కాల్చారు. మిరిమిట్ల గొలుపే కాంతులు, వింత శబ్దాలతో ఆకట్టుకుంది. కొమ్ముల బాబి సహకారంతో ఆలయ పుష్పాలంకరణ, అమ్మవారికి గజమాల, అయ్యగారి సత్యనారాయణమూర్తి సోదరులు సమకూర్చిన ప్రసాద వితరణ జరిగింది. అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా గురువారం రాత్రి నిర్వహించి కేరళ వాయిద్యాలు,వీరనాట్యం, శక్తివేశాల ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి.



# స్వామివార్ల చక్ర, త్రిశూల చక్ర స్నానాలతో

# తరించిన భక్తజనం..

## కొర్లపాటివారిపాలెం, జి.అగ్రహారంలలో స్వామివార్ల కళ్యాణోత్సవాల ముగింపు వేడుకలు..





**అంబాజీపేట, మే 23, ప్రభాతవార్త..**

అంబాజీపేట కొర్లపాటివారిపాలెంలో వేంచేసియున్న శ్రీ భూసమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కల్యాణమహొత్సవాల్లో భాగంగా స్వామి వారికి చక్రస్నానం గురువారం నిర్వహించారు.ఆలయఅర్చకులు పాణింగపల్లి నరసింహాచార్యులు ఆధ్వర్యంలో గణపతి బాబి వెంకటేశ్వరరావు వ్యవసాయ క్షేత్రంలో స్వామివారికి చక్రస్నానం జరిపారు. స్వామివారి చక్రస్నానం అనంతరం చిన్నారులు, యువకులు, పెద్దలు బుక్కాలు, రంగులు చల్లుకుని సంబరాలు చేసుకున్నారు.అంతకు ముందు డప్పు వాయిద్యాలు, బాణాసంచా కాల్పుల నడుమ స్వామివారిని గ్రామోత్సవం నిర్వహించారు.ఈ వేడుకలో మేడిది చిన్న, నైనాల ప్రభాకర్, గొల్లకోటి వెంకట్, రవణం హరిబాబు, పత్తి శివ, వీరా సతీష్, రవణం రాము,అరిగెల బుజ్జి, సూదాబత్తుల రాము, మోటుపల్లి శ్రీను, అరిగెల శివ కళ్యాణ్, కుప్పాల గౌరీ శంకర్, బద్రి బాబ్జి, పళ్ళ రాజు, గొల్లకోటి రాజు, కొర్లపాటి బాబి, నందెపు రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే గంగలకుర్రు అగ్రహారంలో వేంచేసియున్న శ్రీ ఉమా పార్వతి సమేత వీరేశ్వరస్వామి, శ్రీ భూసమేత కేశవస్వామి వార్లకు త్రిశూల చక్ర స్నానాలు అత్యంత వైభవంగా జరిగింది. స్వామి వార్ల కల్యాణోత్సవాల్లో భాగంగా త్రిశూల చక్ర స్థానాలు నిర్వహించామని ఆలయాల అర్చకులు చంద్రమౌళీ వెంకట నరసింహాశర్మ,సుదర్శనం కేశవాచార్యులు తెలిపారు. గోర్తి పల్లయ్య పంతులు కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భారీఅన్నసమారాధన నిర్వహించారు.

# పారదర్శకంగా ఓట్ల లెక్కింపు... కలెక్టర్, ఎస్పీ

**అమలాపురం,మే 23,ప్రభాతవార్త:**

సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను స్వేచ్ఛాయుతంగా అత్యంత పారద ర్శకంగా నిర్వహించుటలో తమవంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హి మాన్షు శుక్లా పోటీ లో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతిని ధులను కోరారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లో పోటీలో ఉన్న అభ్య ర్థులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి జూన్ 4న నిర్వహించ నున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పోటీలో ఉన్న అభ్యర్థు లు, పోలింగ్ ఏజెంట్లు పాటిం చాల్సిన విధివిధానాలపై అవగాహన కల్పించి వారికున్న సందేహాలను ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సార్వత్రిక ఎన్నికలకు సంబం ధించి మొదటి ఘట్టం పోలింగ్ జిల్లా లో ప్రశాంతంగా ముగిసిందని అందుకు రాజకీయ పార్టీలు ప్రతినిధులు తమ వంతు సహకారం తోడ్పాటు అందించా రన్నారు. అదే స్ఫూర్తిని ఓట్ల లెక్కింపు ప్రక్రియలో జిల్లా యం త్రాంగానికి అందించి కౌంటింగ్ ప్రక్రి యను కూడా విజయవంతం చేయాలని కోరారు. ఇటీవల పోలింగ్ రోజున పోలింగ్ అనంతరం పలు జిల్లాలలో చోటు చేసుకున్న హింసాత్మక సంఘటన నేపథ్యంలో ఎన్నికల సంఘం భద్రత చర్యలను మరింత కట్టుదిట్టం చేసిందన్నారు. అటువంటి చర్యలు పునరావృతం కాకుండా కౌంటింగ్ ప్రక్రియ సజావు గా జరగడానికి ప్రతి ఒక్కరు సహా య సహకారాలు అందించాలని కోరారు. కౌంటింగ్ ప్రక్రియ రిటర్నింగ్ అధికారి పర్యవేక్షణలో పారదర్శకం గా నిర్వహించడానికి అన్ని చర్యలు తో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. కౌంటింగ్ కొరకు ఎటువంటి ఫిర్యాదులు లేని



సమర్థవంతమైన అధికార సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు.కౌంటింగ్ ఏజెంట్లు ఉదయం 6:30 గంటలకే కౌంటింగ్ కేంద్రాలకు చేరుకోవాల న్నారు. కౌంటింగ్ ఏజెంట్లు సంతృప్తి చెందిన తరువాతనే తదుపరి ప్రక్రియను ప్రారంభించడం జరుగు తుందన్నారు.ఈవీఎంలలో నిక్షిప్తమై ఉన్న అభ్యర్థుల భవితవ్యాన్ని స్వయంగా పరిశీలించుకునేందుకు అభ్యర్థులు కూడా హాజరుకావాలని సూచించారు. ప్రాధాన్యత క్రమంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల వారీగా కౌంటింగ్ ఏజెంట్లకు సిట్టింగ్ ఏర్పా ట్లు చేశామన్నారు. ఏజెంట్లు ప్రతి రౌండు నివేదికలో తప్పనిసరి గా సంతకాలు చేయాలన్నారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి పోస్టల్ బ్యాలెట్ , సర్వీస్ ఓటర్ల ఓట్ల లెక్కింపు సంబంధించి రెండు చొప్పున టేబుళ్ళు, ఏర్పాటు చేయ డం జరుగుతుందని వీటిలో ఒక టేబుల్ పోస్టల్ బ్యాలెట్ కొరకు రెండవది సర్వీస్ ఓటర్ల కొరకు ఏర్పాటు చేయడం జరుగుతుంద న్నారు. పోస్టల్ బ్యాలెట్ సర్వీస్ ఓటర్లు, ఈవీఎంలలో ఓట్లు లెక్కింపు సమానంతరంగా జరుగు తుందని ఆయన స్పష్టం చేశారు. ఇదే సరళిలో పార్లమెంట్ నియోజకవర్గా నికి 14 టేబుల్స్ పోస్టల్ బ్యాలెట్, సర్వీస్ ఓటర్ల ఓటింగ్ లెక్కింపు కొరకు ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. ప్రతి టేబుల్ కు రౌండ్ కు 500 ఓట్లు చొప్పున పోస్టల్ బ్యాలెట్ లెక్కించే విధంగా ఏర్పాటు చేశామ న్నా రు. ఎన్నికల ప్రక్రియలో సిబ్బంది తప్పిదాలు చేస్తే ఎన్నికల సంఘం తీసుకుని చర్యలు, శిక్షలు చాలా కఠినంగా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.జిల్లా ఎస్పీ ఎస్ శ్రీధర్ మాట్లాడుతూ పోలింగ్ స్ఫూర్తిని కౌంటింగ్ ప్రక్రియ లోను కొనసాగించి ప్రశాంత వాతా వరణంలో ఎన్నికల ప్రక్రియను ముగించడానికి తోడ్పాటు న%శీ%దించాలని కోరారు.ఈసీఐ మార్గదర్శ కాలు ప్రకారం అత్యంత భద్రతను పాటిస్తున్నట్లు వెల్లడించారు.ఫలితాలు అనంతరం గెలుపొందిన అభ్యర్థుల విజయోత్సవ ర్యాలీలు ఊరేగింపులు పూర్తిగా నిషేధమని ఆయన స్పష్టం చేశారు.కౌంటింగ్ కేంద్రాల్లోనికి ధ్రువీకరించ బడిన పాస్లు జారీ చేసిన కౌంటింగ్ ఏజెంట్లను మాత్రమే అనుమతించ డం జరుగుతుం దన్నారు.కళాశాల చుట్టుపక్కల స్టెరైన్ జోన్గా ప్రకటించడం జరిగిందని, అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉందని ఎవరు గుంపులుగా గుమిగూడ రాదని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ సంయమనం పాటించి ఈ మహత్తర కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఆయన కోరారు. కవ్వింపు చర్యలకు పాల్పడి ఇబ్బందికర పరిస్థితులు సృష్టించేందుకై ఎవరు ప్రయత్నించ రాదని ఆయన స్పష్టం చేశారు. ట్రాఫిక్ మళ్లింపుకు చర్యలు గైకొన్నామని తెలిపారు. లెక్కింపు కేంద్రాల వద్ద మీడియా సెంటర్ ను ఏర్పాటు చేసి రెగ్యులర్గా మానిటరింగ్ చేయడం జరుగు తుందన్నారు.పలు సమస్యాత్మక ప్రాంతా లలో నిత్యం నిఘాచర్యలు కొనసాగుతా యన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్, డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు,ఏడు నియోజక వర్గాల ఆర్వోలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# శ్రీనూకాంబిక అమ్మవారి హుండీ ఆదాయం రూ. 21.29 లక్షలు

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, మే 23, ప్రభాతవార్త**



ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల ఆరాధ్య దైవమైన కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం చింతలూరు శ్రీ నూకాంబిక అమ్మవారి 2024 సంవత్సరం వార్షిక జాతర ఉత్సవాలు సందర్భంగా హుండీలలో భక్తులు వేసిన ఆదాయం 21 లక్షల 29 వేల 106 రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహక అధికారి ఎమ్మెస్సార్ కృష్ణ తెలిపారు. ఏప్రియల్ 18వ తేదీ నుండి మే 23వ తేదీ వరకు 35 రోజులకు గాను ఆలయంలో గల 7 హుండీలను రామచంద్రాపురం దేవాదాయ శాఖ తనిఖీ అధికారి బాలాజీ రాంప్రసాద్ సమక్షంలో తెరిచి చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ (పెద్దపళ్ళ బ్రాంచ్) సిబ్బంది ఆధ్వర్యంలో లెక్కించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ అన్నదాన సత్రం ఈవో కాళ్ళకూరి సుబ్రహ్మణ్యం, ఆలయ అధికారులు భాస్కర శ్రీనివాసు, తాపేశ్వరం, అనపర్తి, జొన్నాడ భక్త బృందం సభ్యులు, ఉత్సవ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



# జిల్లాలో ఓట్ల లెక్కింపు ప్రక్రియకు పటిష్ట బందోబస్తు

### -ప్రణాళిక ప్రకారం ట్రాఫిక్ నియంత్రణ, వాహనాలు పార్కింగ్ ఏర్పాట్లు..

### -పగడబందీగా 144 సెక్షన్ అమలు చేయాలి..

### - అధికారులకు స్పష్టం చేసిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, మే 23 ప్రభాతవార్త**

ఓట్ల లెక్కింపు ప్రక్రియకు పటిష్ఠంగా బందోబస్తు నిర్వహించాలని, కౌంటింగ్ రోజున ప్రణాళిక ప్రకారం ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్..జిల్లా జాయింట్ కలెక్టర్, పిఠాపురం నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ఎస్ రామ్ సుందర్ రెడ్డి, జిల్లా ఎస్పీ ఎస్.సతీశ్ కుమార్, వివిధ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, పోలీస్, ట్రాఫిక్, రోడ్డు భవనాల శాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. జూన్ 4న జేఎన్టీయూలో నిర్వహించే ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో చేపట్టాల్సిన బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, బారికేడ్లు, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టం, డిస్ ప్లే బోర్డులు, అభ్యర్థులు, ఏజేంట్లు వాహనాల పార్కింగ్, జిల్లాలో లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా చేపట్టాల్సిన చర్యలపై ఈ సందర్భంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ మాట్లాడుతూ జిల్లాలో సాధారణ ఎన్నికలు-2024 లో భాగంగా జూన్ 4న నిర్వహించే ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ప్రటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. కౌంటింగ్ రోజున ప్రణాళిక ప్రకారం ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలని ఆయన తెలిపారు. లా అండ్ ఆర్డర్ సమస్యల తలెత్తకుండా పగడ్బందీగా 144 సెక్షన్ అమలు చేయాలని అధికారులకు సూచించారు. జేఎన్టీయూలో స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి కార్యాచరణ సిద్ధం చేసినట్లు జిల్లా ఎస్పీ ఎస్.సతీశ్ కుమార్ అన్నారు. జేఎన్టీయూలో తుని, ప్రత్తిపాడు, పిఠాపురం, కాకినాడ రూరల్, కాకినాడ పట్టణం, జగ్గంపేట నియోజకవర్గాలకు సంబంధించి అభ్యర్థులు, ఏజేంట్లు వాహనాల పార్కింగ్ నిమిత్తం జేఎన్టీయూకి ఎదురుగా ఉన్న ఐటీఐ, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లోను, పెద్దాపురం నియోజకవర్గానికి సంబంధించి స్థానిక జిల్లా క్రీడామైదానంలో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఓట్ల లెక్కింపు రోజు ఉదయం జేఎన్టీయూ చుట్టూ ఉన్న రోడ్లలో ట్రాఫిక్ నియంత్రణ చేపట్టామని, భానుగుడి జంక్షన్ నుంచి నాగమల్లితోట జంక్షన్ వరకు వాహనాల రాకపోకలను పూర్తిగా నిషేధించామన్నారు. జేఎన్టీయూ ప్రధాన ద్వారం వద్ద ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్లు, మీడియా ప్రతినిధులు వెళ్లేందుకు ఒక గేటు, ఎన్నికల పరిశీలకులు, ఎన్నికల అధికారులు, ఓట్ల లెక్కింపు సిబ్బంది వెళ్లేందుకు ఒక గేటు వినియోగించడం జరుగుతుందన్నారు. భద్రత సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి పాస్ లు ఉన్నవరిని మాత్రమే లోపలికి అనుమతిస్తామని ఎస్.సతీశ్ తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి ఆయా కూడళ్లలో డిస్ ప్లే బోర్డులు, మైక్ అనౌన్స్మెంట్ ఏర్పాటు చేశామన్నారు. కాకినాడ పట్టణంలో కౌంటింగ్ రోజున ట్రాఫిక్ మళ్లింపుకు సంబంధించిన రూట్ మ్యాప్, బందోబస్తు వివరాలు, బారికేడ్ల ఏర్పాటు వంటి అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా ఎస్పీ ఎస్ సతీశ్ కుమార్.. జిల్లా కలెక్టర్ కు వివరించారు. సమావేశంలో జిల్లా డీఆర్వో డా.డి.తిప్పే నాయక్, తుని ఆర్వో కెవీ. రామలక్ష్మి, ప్రత్తిపాడు ఆర్వో ఎ. శ్రీనివాస రావు, కాకినాడ రూరల్ ఆర్వో ఇట్ల కిషోర్, కాకినాడ పట్టణం ఆర్వో జె.వెంకట రావు, జగ్గంపేట ఆర్వో ఎం శ్రీనివాస రావుబీ డీఎస్పీ డా కె.హనుమంతరావు, రోడ్డు భవనాల శాఖ ఎస్ఈ జీ.కాంత్, ట్రాఫిక్ అధికారులు ఇతర ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ఎస్పీ జగదీష్ ఆధ్వర్యంలో ఎలక్షన్ కౌంటింగ్ కి కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**గోకవరం మే 23 ప్రభాత వార్త**

తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు ,నార్త్ జోన్ డిఎస్పి కే. శ్రీనివాసులు , కోరుకొండ సిఐ అడపా నాగ మురళి పర్యవేక్షణలో గోకవరం ఎస్సై కె నాగరాజు ఇతర పోలీస్ సిబ్బంది తో రానున్న ఎలక్షన్ కౌంటింగ్ సందర్భముగా ఎటువంటి గోడవలు జరగకుండా , ఇతర ప్రదేశములు నుండి కొత్త వ్యక్తులు మండల పరిధిలో రాకుండా , గొడవలు జరగకుండా ఉండటకు గోకవరం మండలం అచ్యుతాపురం గ్రామము నందు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అనంతరం రికార్డులు లేని 20 మోటారు సైకిళ్లను స్వాధీనపరచుకొని గోకవరం పోలీస్ స్టేషన్ కి తరలించారు. మోటారు సైకిళ్ళ సంబంధించిన బండి ఓనర్ స్టేషన్ కి వచ్చి డాక్యుమెంట్స్ ను ఇచ్చిన ఎడల వాటిని వెరిఫై చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని గోకవరం ఎస్సై కె నాగరాజు తెలిపారు.



# కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ పరిశీలన

### కమాండ్ కంట్రోల్ కేంద్రం లో సీసీ టీవీ ల ఏర్పాట్లు

### ఎస్పీ తో కలిసి కలెక్టర్ మీడియా విభాగం పరిశీలన

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, మే 23 ప్రభాతవార్త**

ఎస్పీ తో కలిసి కౌంటింగ్ కేంద్రాలు, కమాండ్ కంట్రోల్ రూం, మీడియా విభాగం వద్ద నిర్వహించే భద్రత తదితర ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత తెలియ చేశారు.

గురువారం సాయంత్రం స్థానిక నన్నయ్య యూనివర్సిటీ ఆరణనలో చేస్తున్న భద్రత విషయంలో రాజమండ్రీ రూరల్, అర్బన్, రాజానగరం, కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం, అనపర్తి స్ట్రాంగ్ రూమ్ లు, కౌంటింగ్ కేంద్రాలలో, కమాండ్ కంట్రోల్ కేంద్రం, మీడియా విభాగం , పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కేంద్రాలలో విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించి, నోడల్ అధికారులకు సూచనలు చేసి, అక్కడ రిజిస్టర్ లలో సంతకాలు చెయ్యడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీ లత మాట్లాడుతూ, నిఘా వ్యవస్థ ద్వారా ఎంట్రీ %డ% ఎగ్జిట్ గేట్లు మరియు ఇతర ముఖ్యమైన ప్రదేశాలను కవర్ చేయడం జరుగుతోందనీ , కమాండ్ కంట్రోల్ రూం ద్వారా వాటినీ పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులు, వారీ ఏజెంట్స్ కూడా కమాండ్ కంట్రోల్ రూం లో ఏర్పాటు చేసిన సిసి టీవీ కెమెరాల ద్వారా కదలికలు తెలుసుకునేందుకు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం మరియు చుట్టుపక్కల పోలీసు విభాగానికి చెందిన 7 సోలార్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు.కౌంటింగ్ కేంద్రంలో కంట్రోల్ రూమ్ జిల్లా కలెక్టర్ మరియు పోలీసు సూపరింటెండెంట్ పర్యవేక్షణలో 24/7 పని చేస్తుందన్నారు. తహశీల్దార్ మరియు పోలీసు అధికారులు ఆధ్వర్యంలో నేరుగా స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత ఏర్పాట్లు ప్రత్యక్షంగా పరిశీలన కోసం చర్యలు తీసుకోవడం జరుగుతున్నట్లు తెలిపారు. మూడు నిర్ణీత సమయాలలో వారు భౌతికంగా స్ట్రాంగ్ రూమ్కు సమీపంలోకి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.. మీడియా విభాగం ద్వారా ఎప్పటి కప్పుడు కౌంటింగ్ వివరాలు అందచేసే వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మీడియా విభాగంలో సమాచార సేకరణ సంభందించి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. స్క్రీన్ ఏర్పాటు, కౌంటింగ్ చేసే ప్రక్రియ, సీసీ కెమెరాలు నిఘా వ్యవస్థ పరిశీలించ వచ్చునని కలెక్టర్ మాధవీలత తెలిపారు.కౌంటింగ్ను శాంతి యుతంగా నిర్వహించడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, పోలీసులు, రెవెన్యూ సంయుక్తంగా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా ఎస్పీ పి. జగదీష్ తెలిపారు. ముందస్తు అనుమతి లేకుండా ఏ ఒక్కరిని అనుమతించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నన్నయ్య యూనివర్సిటీ పరిధిలో ఒక కిలో మీటరు పరిధి మేరకు సెక్షన్.144 జిల్లా కలెక్టర్ %డ% జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలు జారీచేయడం జరిగిందని ఆమేరకు పూర్తి స్థాయిలో భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. జూన్ 6 వ తేదీ వరకు జిల్లా మొత్తం కవర్ చేస్తూ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ద్వారా 30 పోలీస్ యాక్ట్ ప్రొసీడింగ్స్ జారీ చేయడం జరిగిందని తెలిపారు. కౌంటింగ్ , స్ట్రాంగ్ రూమ్ వద్ద మూడు అంచెల భద్రత 3 టైర్ సెక్యూరిటీ అంటే. %జూఫాఖీ% ద్వారా అంతర్గత కార్డన్ (ఒక కంపెనీ), రాష్ట్ర ఆర్మ్డ్ పోలీస్ యొక్క 1 ప్లాటూన్, సివిల్ పోలీసింగ్ ద్వారా లొకేషన్ మొత్తం ప్రాంగణం అదనపు ఎస్పీ, డిఎస్పీ లు, సి ఐ లు, ఎస్ ఐ లు, హేడ్ కానిస్టేబుల్, తగినంత పోలీసు కానిస్టేబుల్స్ విధుల్లో భాగస్వామ్యం చేసి, వ్యక్తిగత పర్యవేక్షణా చేస్తున్నట్లు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జగదీష్ తెలియ చేశారు. ఒక అదనపు ఎస్పీ ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూమ్ల వద్ద బందోబస్తుకు నియ మించినట్లు తెలిపారు.

ఈ పర్యటన లో కలెక్టర్ వెంట ఎస్పి పి జగదీష్, జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్, మున్సిపల్ కమిషనర్ కే దినేష్ కుమార్, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్, అదనపు ఎస్పీ ఎల్. చెంచి రెడ్డి, డిఆర్వో జి. నర్సింహులు, అనపర్తి ఆర్వో ఎమ్ మాధురీ, రూడా విసి బి. బాలస్వామి, డి ఐ పీఆర్వో సీహెచ్. శ్రీనివాస్, పిఆర్వో ఐ కాశయ్య, రెవెన్యు, పోలిసు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీ భావ నారాయణ స్వామి చక్రస్నానం

**కాకినాడ రూరల్,మే 23(ప్రభాతవార్త)**

శ్రీ రాజ్యలక్ష్మి సమేత భావనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవాల లో భాగంగా గురువారం ఉదయం దేవస్థానంలో ధ్వజారోహణం, పూర్ణాహుతి కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం స్వామివారిని సూర్యారావుపేట బీచ్ వద్ద వైభవంగా స్వామివారికి పంచామృత అభిషేకం, విశేష పూజలు, చక్రస్నానం నిర్వహించారు. చక్ర స్నానంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పునీతులయ్యారు. ప్రతిరోజు సాయంత్రం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఏర్పాటుచేసిన సత్య రామలక్ష్మి బృందం వారి అన్నమాచార్య కీర్తనలు, భక్తి గీతాలు భక్తులందరి మన్ననలు పొందారు. రాత్రి గ్రామంలో స్వామివారిని ప్రత్యేక పల్లకిలో తిరువీధి ఉత్సవంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయంలో చోరోత్సవం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులందరూ విచ్చేసి స్వామివారిని దర్శించుకుని భావనారాయణ స్వామి ఆశీస్సులు పొందాలని ఆలయ కార్య నిర్వహణ అధికారి జొన్నాడ భీమశంకరం కోరారు.





# కనకదుర్గ ఆలయంలో చండీ హోమం

**శంఖవరం మే 23 ప్రభాతవార్త**





కత్తిపూడి విజయకనకదుర్గ ఆలయంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య పలువురు దంపతులచే చండీ హోమం ఘనంగా నిర్వహించారు గ్రామంలో బ్రిడ్జి వద్ద గల కనకదుర్గ ఆలయంలో వైశాఖ పౌర్ణమి పురస్కరించుకుని చండీ హోమం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గాబు గంగాధర్ గనిశెట్టి శ్రీను మాదేపల్లి మహేష్ రౌతు రమణ తో పాటు పలువురు దంపతులు చేతుల మీదుగా నిర్వహించారు. ఆలయ పురోహితులు ది వేదుల నానీ ఆధ్వర్యంలో వేదపండితులు అచ్యుతరామ శర్మ పూజా కార్యక్రమం నిర్వహించారు పూజలో భాగంగా విగ్నేశ్వర పూజ కలశ ప్రతిష్ట మండపారాధన నవగ్రహ నవదుర్గ ఆ వాహనం అష్టోత్తర పూజ హోమం పూర్ణాహుతి మంత్ర పుష్ప నీరాజనం ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆలయ కమిటీ నిర్వాహకులు గౌతు అర్జీ బాబు మాట్లాడుతూ ప్రతి నెల పౌర్ణమి రోజు అమ్మవారి ఆలయంలో చండీ హోమం నిర్వహిస్తామని భక్తులు పాల్గొని అమ్మవారి దర్శించుకోవాలని కోరారు. పూజ అనంతరం పూజల్లో పాల్గొన్న దంపతులు భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నామని తెలిపారు . భక్తుల సహకారంతో ప్రతి శుక్రవారం అమ్మవారి ఆలయంలో భారీ అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాలుగోని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు


జాహ్నవి కపూర్ నయా లుక్

# ఆనంద్ దేవరకొండ హీరోగా 'గం..గం.. గణేశా'

ఆనంద్ దేవరకొండ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'గం..గం.. గణేశా'. ఆనంద్ సరసన ప్రగతి శ్రీవాస్తవ, నయన్ సారిక హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ సినిమాను హై-లైఫ్ ఎంటర్ టైన్ మెంట్ పతాకంపై కేదార్ సెలగం శెట్టి, వంశీ కారు మంచి నిర్మిస్తున్నారు. ఉదయ్‌శెట్టి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. 'గం..గం.. గణేశా' ఈ నెల 31న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ఈ సినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు వంశీ పైడిపల్లి మాట్లాడుతూ, బేబి సినిమా ట్రైలర్‌ను ఇక్కడే విడుదల చేశాం. అది జులై నెల అప్పుడు వర్షం పడింది. ఇప్పుడు మే నెల. ఈ రోజు కూడా వర్షం పడింది బేబి లాంటి సక్సెస్ గం గం గణేశాతో ఆనంద్‌కు దక్కాలని కోరుకుంటున్నా అన్నారు. మే 31న ఆనంద్‌కు, మొత్తం టీమ్‌కు గం గం గణేశా సూపర్ హిట్ ఇవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు.

నిర్మాత వంశీ కారు మంచి మాట్లాడుతూ గం గం గణేశాతో ఫస్ట్‌టైమ్ ప్రొడక్షన్ చేస్తున్నాం. మాకు ఈ మూవీ అవకాశం ఇచ్చిన ఆనంద్‌కు థ్యాంక్స్ చెబుతున్నామన్నారు. నిర్మాత వంశీ కారు మంచి మాట్లాడుతూ గం గం గణేశాతో ఫస్ట్‌టైమ్ ప్రొడక్షన్ చేస్తున్నాం. మాకు ఈ మూవీ అవకాశం ఇచ్చిన ఆనంద్‌కు థ్యాంక్స్ చెబుతున్నాం. మా సినిమా టీజర్ మీకు ఎలా నచ్చిందో ట్రైలర్ కూడా అలాగే ఇంప్రెస్ చేస్తుంది. గం గం గణేశా సాంగ్స్ కూడా ఎంజాయ్ చేసేలా ఉంటాయి. యాక్షన్ పార్ట్‌లో ఆనంద్ ది బెస్ట్ ఇచ్చారు అన్నారు.

ప్రొడ్యూసర్ అనురాగ్ పర్వతనేని మాట్లాడుతూ, ఎన్నికలు పూర్తయ్యాయి. ఐపీఎల్ చివరకు వస్తోంది. ఎండలు తగ్గి వర్షాలు పడుతున్నాయి. మూతపడిన కొన్ని సింగిల్ స్క్రీన్స్ మళ్లీ తెలుస్తున్నారు. ఇలాంటి రైట్ టైమ్‌లో మా గం గం గణేశా మూవీ రిలీజ్‌కు వస్తోంది. ఏ బిజినెస్ అయినా రైట్‌టైమ్‌లో చేయాలి. ఎలక్షన్స్‌లో కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టారు. ఇప్పుడు జనాల దగ్గర డబ్బులు ఉన్నాయి. వాటికి ఆల్ ది బెస్ట్ చెబుతున్నామన్నారు. అలా బేబి తర్వాత ఆనంద్‌ను చూసేందుకు గం గం గణేశా థియేటర్స్‌కు ప్రేక్షకులు వస్తారని ఆశిస్తున్నామని అన్నారు.

నటుడు జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్ మాట్లాడుతూ, గం గం గణేశా సినిమా మీ ఫ్యామిలీతో కలిసి ఎంజాయ్‌చేసేలా ఉంటుంది. మీ లైఫ్‌లో మీరు ఏది చేసినా సపోర్ట్ చేసే బెస్ట్ ఫ్రెండ్ ఒకరుంటారు. అలాంటి ఫ్రెండ్ క్యారెక్టర్ నేను ఈ చిత్రంలో చేశాను. ఆనంద్‌కు ఫ్రెండ్ క్యారెక్టర్‌లో కనిపిస్తా. నా క్యారెక్టర్ చూస్తే మీ ఫ్రెండ్ గుర్తుకు వస్తాడు. ఈ సినిమాలో నాతో కలిపి ముగ్గురు హీరోయిన్స్ ఉన్నారన్నారు. డైరెక్టర్ ఉదయ్ శెట్టి మాట్లాడుతూ, సినిమాలను క్లాస్ మాస్ అని విభజిస్తాం. కానీ మా మూవీ క్లాస్‌మాస్ కలిపి ఉంటుంది. గణేశ్ చతుర్థిని అన్ని వర్గాల ప్రజలు ఎంత ఎనర్జిటిక్‌గా జరుపుకుంటారో అంతే ఎనర్జి మా మూవీలో ఉంటుందన్నారు. రచయిత విజయేంద్ర మాట్లాడుతూ, ఆనంద్ ఫ్యాన్స్‌లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్‌లో ఉన్న హుషారు కనిపిస్తోంది. ఆనంద్ నటన, సాయి రాజేష్ రూపకల్పన ఎంతోఆకట్టుకుంది. వారికి నా ఆశీస్సులు అందజేస్తున్నా అన్నారు. హీరోయిన్ నయన్‌సారిక మాట్లాడుతూ, మా ఈవెంట్‌కు వచ్చిన విజయేంద్రప్రసాద్ గారు, వంశీ పైడిపల్లి, సాయి రాజేశ్ గారికి థ్యాంక్స్. నాకు అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు కృతజ్ఞతలు చెబుతున్నా అన్నారు.



డైరెక్టర్ సాయి రాజేశ్ మాట్లాడుతూ, సినిమాకు ప్రాణం పెట్టే హీరో ఆనంద్ దేవరకొండ. ఆయనతో బేబి సినిమా రూపొందించి దర్శకుడిగా ఎంతో సంతృప్తి చెందాను అన్నారు. హీరో ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ, బేబిలాంటి మెమొరబుల్ మూవీని నాకు అందించిన దర్శకుడు రాజేశ్ అన్నకు థ్యాంక్స్.

నటీనటులు: ఆనంద్ దేవర కొండ, ప్రగతిశ్రీ వాస్తవ, నయన్ సారిక, కరిష్మా, వెన్నెల కిషోర్, సత్యం రాజేశ్, జబర్దస్త్ ఇమాన్యుయల్, రాజ్ అర్జున్ తదితరులు. టెక్నికల్ టీమ్: పీఆర్‌ఓ- జీఎస్‌కే మీడియా(సురేష్- శ్రీనివాస్), కాస్ట్యూమ్స్ డిజైనర్: పూజిత తాడికొండ, ఆర్ట్:కిరణ్ మామిడి, ఎడిటర్: కార్తీక్ శ్రీనివాస్, సినిమాటోగ్రఫీ: ఆదిత్య జవ్వాడి, సంగీతం: చేతన్ భరద్వాజ్, బ్యానర్-హై-లైఫ్ ఎంటర్‌టైన్‌మెంట్, కొరియోగ్రఫీ: పొలాకివిజయ్, కో- ప్రొడ్యూసర్ - అనురాగ్ పర్వతనేని.

# 'కల్కి 2898 ఎడి' నుండి బుజ్జి, ది స్వాంకీ వెహికల్ రోబోట్ లాంచ్

భైరవ-బుజ్జి ఈవెంట్‌లో ప్రభాస్ రెబల్ స్టార్ నటించిన కో చిన ప్రతిష్ఠాత్మక గ్లోబల్ ప్రాజెక్ట్ కల్కి 2898 ఎడి నిర్మాతలు కస్టమ్-మేడ్ వాహనాన్ని విడుదల చేయడానికి దాదాపు 1 నిమిషం నిడివిగల టీజర్‌ను కూడా విడుదల చేశారు. హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగిన ఈ వేడుకకు పెద్ద ఎత్తున జనాలు హాజరయ్యారు. రెగ్యులర్ ఫిల్మ్ ఈవెంట్‌ల మాదిరిగా కాకుండా, ఈ ఈవెంట్‌లో బైకర్లుకొన్ని అద్భుతమైన విన్యాసాలుచేశారు. కస్టమ్ మేడ్ వెహికల్ బుజ్జి బిల్డింగ్ వెనుక ఉన్న టీమ్‌ని నాగ్ అశ్విన్ పరిచయం చేశాడు. 'బుజ్జి పేరు చిన్నగా అనిపించినా అది మాకు చాలా ప్రత్యేకమైనది. కల్కి 2898 ఎడి తీయడం చాలా కష్టమైన చిత్రం. నేను ఇంజినీరింగ్ చేయలేదు. నేను సహాయం కోసం ఆనంద్ మహీంద్రాకు ట్వీట్ చేసాను. అతను తన బృందాన్ని యాక్టివేట్ చేశారు. వారు మమ్మల్ని కొయంబత్తూర్‌లోని జయం, బిల్లింగ్ కంపెనీ ఇలాంటి ఫీచర్లతో కూడిన కారును తయారు చేసేందుకు భారీ పరిశోధన అవసరం. ఇది మేము ఇక్కడ తీసివేసిన విషయం. ప్రభాస్‌ను చూసేందుకు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న సమయంలో, పాన్ ఇండియా స్టార్ మునుపెన్నడూ లేని విధంగా ఈ ఈవెంట్‌కి ఎంట్రీ ఇచ్చాడు. బుజ్జిమీద వేదిక డెవిల్ స్టంట్‌లతో అబ్బురపరిచారు. తాను బుజ్జిని నడిపిన తీరు చూస్తే ఆ కారుతో తనకి ఉన్న అనుబంధం అర్థం అవుతుంది. 2898ఎడి నాటి కల్కి ప్రపంచంలోని సొగసైన వెహికల్ రోబోను రివీల్‌చేయడానికి మేకర్స్ బుజ్జిగా -భైరవ టీజర్‌ను విడుదల చేశారు. బుజ్జి భైరవ యొక్క నమ్మకమైన భాగస్వామిగా ఉంటూ, సినిమా కథాంశంలో కీలక 'వెనక్కి వేళ్లే ప్రసక్తేలేదు' అని భైరవ చెప్పడం తన విషయంలో విజయం సాధించేందుకు తన పట్టుదలని తెలియజేస్తుంది.టీజర్‌లో ప్రపంచ స్థాయి విజువల్స్ కొన్ని మైండ్‌బ్లోయింగ్‌గా ఉన్నాయి. సాంకేతిక అంశాలతో పాటు ప్రొడక్షన్ డిజైన్‌కూడా అద్భుతంగా ఉంది. దాదాపు



నిమిషం నిడివిగల వీడియో ఈ అద్భుతమైన వాహనాన్ని రూపొందించడంలో ఉన్న గొప్పతనాన్ని చూపుతుంది. భైరవ గెటప్‌లో వేదికమీదకు ప్రవేశించిన ప్రభాస్‌సినిమా తీయడాన్ని పడినకష్టాన్ని వెల్లడించాడు. ప్రభాస్ మాట్లాడుతూ'నా దర్శకుడు నాగ్ అశ్విన్ నన్ను 3 సంవత్సరాలు టార్చర్ పెట్టాడు. ఈ కార్యక్రమానికి క్యాజులవల్‌గా రావాలనుకున్నాను. కానీ నాగ్ అశ్విన్ నన్ను ఈ విన్యాసాలు చేసేలా చేశాడు. క్యూరియాసిటినీ ఎంచుకుంటాను. మీ అందరిలాగే నన్ను కూడా సినిమా చూడాలని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. బుజ్జి టీజర్ మీకు నచ్చిందని ఆశిస్తున్నాను.అమితాబచ్చన్, కమల్ ఒక హసన్ వంటి దిగ్గజాలతో కలిసి పనిచేసే అవకాశం నా అదృష్టం. సినిమా చేసేందుకు వారికి నా ధన్యవాదాలు. ఈ ఇద్దరు నటుల ద్వారా ఆ వేషం నన్ను వేయమని అడిగారు అన్నాను.

## వైవిఎస్ చౌదరి దర్శకత్వంలో సెన్సేషనల్ ప్రాజెక్ట్



ఎన్నో అద్భుతమైన చిత్రాలతో తన కంటూ ఒక ప్రత్యేక మార్క్‌ని క్రియేట్ చేసుకున్నారు దర్శకుడు వైవిఎస్ చౌదరి. దర్శకునిగా, రచయితగా, నిర్మాతగా అనేక విజయవంతమైన చిత్రాలని అందించారు. శ్రీ సీతారాముల కళ్యాణం చూతము రారండి, సీతారామ రాజు, లాహిరి లాహిరిలో, సీతయ్య, దేవదాసు లాంటి బ్లాక్ బస్టర్‌తో ప్రేక్షకులను అద్భుతంగా అలరించిన దర్శకుడు వైవిఎస్ చౌదరి నుంచి మరో సెన్సేషనల్ ప్రాజెక్ట్స్ రాబోతుంది. దర్శకుడు వైవిఎస్ చౌదరి పుట్టిన రోజు. అలాగే ఆయన అభిమాన దర్శకులు, దర్శకేంద్రులు శ్రీ కె. రాఘవేంద్ర రావు గారి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ సంవత్సరంలోనే ఓ సెన్సేషనల్ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టబోతున్నారు. వైవిఎస్ చౌదరి. ప్రతిభగల కొత్త సినీనటులతో న్యూఏజ్ యూనిక్ కంటెంట్‌తో హైటెక్నికల్ వాల్యూస్‌తో ఈ ప్రాజెక్ట్ వుండబోతోంది. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే తెలియజేమన్నారు.

## పుష్ప పుష్ప..పాట నా కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్: స్టార్ సింగర్ దీపక్ బ్లూ

'ఇప్పటి వరకూ తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో దాదాపు మూడు వందలకు పైగా పాడాను. ఇప్పుడు 'పుష్ప పుష్ప.. పాట నా కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్ కావడం చాలా ఆనందంగా ఉంది' అన్నారు స్టార్ సింగర్ దీపక్ బ్లూ. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్‌లో ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్న పాన్ ఇండియా పుష్ప-2 ది రూల్. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో ప్రతిష్మాత్మకంగా తెరకెక్కుతున్న ఈ చిత్రా నికి రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందించారు. ఈ చార్ట్ బస్టర్ నంబర్‌ని స్టార్ సింగర్ పంచుకున్నారు.

**సింగర్‌గా మీ ప్రయాణం గురించి చెప్పండి?**

గత 12 ఏళ్లుగా పాడుతున్నాను. ఇప్పటి వరకూ తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో దాదాపు మూడు వందలకు పైగా పాటలు పాడాను. ఇప్పుడు పుష్పపాట నా కెరీర్ లో బిగ్గెస్ట్ హిట్ కావడం చాలా ఆనందంగా వుంది.

**మీ నేపథ్యం గురించి చెప్పండి?**

మా నాన్నగారిది రేపల్లి.కానీ చెన్నైలో స్థిరపడ్డారు. అమ్మ కన్నడ. నేను పుట్టింది పెరిగింది చెన్నై. మేము ఇంట్లో తెలుగులోనే మాట్లాడుకుంటాం.

**సింగర్ కావాలని ఎప్పుడనిపించింది? ఆ జర్నీ గురించి చెప్పండి?**

చిన్నప్పటి నుంచి పాటలంటే ఇష్టం. మా అమ్మమ్మకి సంగీత నేపథ్యం ఉంది. అలాగే మా అమ్మగారు కూడా చక్కగా పాడు తాను. అలా నాకు పాడటం వచ్చిందని అను కుంటున్నారు. చదువుకున్న రోజుల్లోనే మ్యూజిక్ క్లాస్‌కి వెళ్లాను. అక్కడ ప్లే సింగింగ్‌పై ఒక క్లారిటీ వచ్చింది. సంగీత దర్శకులతో కలిసి డెమోలు ఇవ్వ డం జరిగింది.విజయ్ ఆంటోనిగారు తొలి అవకాశం 'నీకు నాకు డాష్ డాష్' సినిమాలో అవకాశం ఇచ్చారు. అలా తెలుగులో జర్నీ మొదలైంది.



**మీకు తొలి హిట్ అంటే ఏ పాటని చెబుతారు?**

దేవిశ్రీ ప్రసాద్ గారి కంపోజిషన్‌లో నాన్న కు ప్రేమతో పాడిన లవ్ దెబ్బ. అది చాలా హిట్ అయ్యింది. అలాగే తమన్ గారి కంపోజిషన్ లో పాడిన 'బ్రూస్లీ' మెగా మీటర్ల ఓ పాట కూడా చాలా హిట్‌అయింది.

**అల్లు అర్జున్ గారిని, సుకుమార్‌గారి కలిశారా?**

ఇంకా లేదండి. వారిని కలవా లని ఎదురు చూస్తున్నాను. సాధారణంగా సింగర్ మ్యూజిక్ డైరెక్టర్‌తోనే ట్రావెల్ అవుతారు. ఆడియో లాంచ్‌లో అల్లు అర్జున్ గారిని, సుకుమార్‌గారిని కలవడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను.

**పుష్ప సాంగ్ అవకాశం ఎలా వచ్చింది?**

దేవిగారికి మొదటి లవ్ దెబ్బ పాడాను. తర్వాత సరిలేరు నేకెవ్వరులో పాడాను. పాటకోసం ఓ పవర్‌ఫుల్ వాయిస్ కోసం చూస్తున్న క్రమంలో నన్ను ఎంపిక చేశారు.

**దీపక్ బ్లూ.. మీ పేరు విశేషంగా వుంది దీని గురించి కొంచెం వివరిస్తారా?**

నా పూర్తి పేరు దీపక్ సుబ్రహ్మణ్యం కప్పగం తులు. మొదట్లో దీపక్‌అనే టైటిల్ క్రెడిట్ వుండేది.

## ఇండియన్ ఐడల్ సీజన్ 3 ప్రారంభం

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులు,ప్రేమికుల నుంచి ప్రశంసలు పొందిన సింగిల్ రియాలిటీ షో 'ఆహా తెలుగు ఇండియన్ ఐడల్' ఇప్పటికే రెండు సీజన్స్‌తో ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టిన ఈ రియాలిటీషో మూడో సీజన్ మన ముందుకు రానుంది. జూన్ 7నుంచి ఇండియన్ ఐడల్ సీజన్3 ఆహాలో ప్రేక్షకులను అలరించనుంది. హోస్ట్ శ్రీరామ్ చంద్ర మాట్లాడుతూ, ఇండియన్ ఐడల్ 3 సీజన్‌లో మళ్లీ రావడం చాలా చాలా సంతోషంగా ఉంది. 2010 నుంచి ఇప్పటి దాకా ఈ ప్రోగ్రామ్‌తో చాలా ఎమోషన్స్ ఎటాచ్ అయినాయి. ఈ సీజన్‌కు సంబంధించిన ఆడిషన్స్ జరిగినప్పుడు చాలా మంది కేవలం సింగర్స్ మాత్రమే కాదు. చాలా మంది సంగీత కళాకారులు ఇందులో పార్టిసిపేట్ చేశారు.ఇండియన్ ఐడల్ సీజన్ 3 గొప్ప టాలెంట్‌ను తీసుకొని రాబోతున్నారు.

సింగర్ గీతా మాధురి మాట్లాడుతూ,'ఆహా తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్2 చేసిన తర్వాత సీజన్ 3కి కాల్ వస్తుందని నేను అనుకోలేదు. అయితే నాకు ఆహా నుంచి కాల్ వచ్చింది. సీజన్ 3కి చక్కగా ఆడి షన్స్ ముగిశాయి. మంచి కంటెస్టెంట్స్ వచ్చారు. గత సీజన్ లాగా ఈ సీజన్‌లోనూ చాలా ఆణిముత్యాలు దొరికారు. ఆహా నుంచి రాకేష్ మాట్లాడుతూ, తెలుగు ఇండియన్ ఐడల్ రెండు సీజన్స్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు మూడో సీజన్ రానుంది. మేం ఊహించిన దాని కంటే ఎక్కువ రెస్పాన్స్ వచ్చింది. సింగర్ కార్తీక్ మాట్లాడుతూ, ఇండియన్ ఐడల్ సీజన్3లో యంగ్ టాలెంటెడ్ సింగర్స్ మాత్రమే కాదు. ఏదో సాధించాలనే తపన ఉన్న వాళ్లు వచ్చారు. మ్యూజియన్స్ కూడా వచ్చారు. సీజన్3 చాలా మందిని ఇన్‌స్పైర్ చేస్తుంది. ఫ్రీమాంటల్ ఇండియా ఆరాధన మాట్లాడుతూ, 'తమన్, కార్తీక్, గీతా మాధురి, శ్రీరామచంద్ర చాలా మందికి స్ఫూర్తినిస్తూ ఎంకరైజ్ చేస్తూ అందరినీ ముందుకు నడిపిస్తున్నారు. సీజన్3లో మనతెలుగు రాష్ట్రాలతో పాటు యు.ఎస్ వరకు వెళ్లాం. గొప్ప టాలెంట్‌ను పరిచయం చేయబోతున్నాం. ప్రేక్షకుల సపోర్ట్ కొనసాగించాలని కోరుకుంటున్నాం' అన్నారు. ఆహా సీఇఓ రవికాంత్ మాట్లాడుతూ, 'ఇండియన్ ఐడల్ ఎంతో మంది గొప్ప సింగర్స్ అందించింది. తమన్ కార్తీక్, గీతా మాధురి, శ్రీరామచంద్ర వంటి వారు రాక్‌స్టార్స్ మెప్పిస్తున్నారు. ఈ సీజన్ 3లో కేవలం సింగింగ్ టాలెంట్‌తో పాటు కొత్త కొత్త మ్యూజికల్ టాలెంట్‌తో ప్రేక్షకులను ఆకట్టుకోబోతున్నారు' అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ ఎస్.ఎస్. తమన్ మాట్లాడుతూ, గత రెండు సీజన్స్ కంటే ఇండియన్ ఐడల్ సీజన్3లో వరల్డ్ వైడ్ మ్యూజిక్ కంటెస్టెంట్స్ వచ్చారు.



## 'లవ్ మీ' డిఫరెంట్ మూవీ: హీరో ఆశిష్

టాలెంటెడ్ యాక్టర్స్ ఆశిష్, వైష్ణవి చైతన్య హీరో హీరోయిన్లుగా శిరీష్ సమర్పణలో దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్ మీద హర్షిత్‌రెడ్డి, హన్షిత, నాగమల్లిడి నిర్మించిన చిత్రం 'లవ్ మీ'. ఈ చిత్రానికి అరుణ్ భీమవరపు దర్శకత్వాన్ని వహించారు.



**లవ్ మీ మూవీ లో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

ఇదివరకు చేసిన సినిమాలా కాకుండా లవ్ మీ చిత్రంలో డార్క్ తరహాలో నా క్యారెక్టర్ ఉంటుంది. యూనిక్ క్యారెక్టర్.

**లవ్ మీ ఇఫ్‌యుడేర్' సినిమాలో దెయ్యంగా కనిపించబోయెదెవరు?**

మా సినిమాలో దివ్యావతినే దెయ్యం పాత్రలో నటించింది.

**డైరెక్టర్ అరుణ్ భీమవరపు గురించి?**

డైరెక్టర్ అరుణ్ ఓ నవలా రచయిత. చాలా నెమ్మదస్తుడు. తమ స్టోరీని చక్కగా నెరేట్ చేస్తాడు. లవ్ మీ స్టోరీని ఆయన నాకు చెప్పినప్పుడు నా క్యారెక్టర్‌ను వివరించిన తీరు నాకు బాగా నచ్చింది.

**ఈ సినిమా చేయడానికి ముందు దెయ్యాల సినిమాలేమైనా చూశారు?**

చంద్రముఖి, ముని వంటి సినిమాలు చాలానే చూశాను. ప్రతి క్యారెక్టర్‌లో ఓ సమస్య ఉంటుంది. నాదేమో సమస్యకు పరిష్కారాన్ని వెతుక్కునే పాత్ర.

## 'భారతీయుడు 2' లిరికల్ సాంగ్

జులై 12న ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో విడుదలవుతున్న చిత్రం. యూనివర్సల్ స్టార్ కమల్‌హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణసంస్థ లైకా ప్రొడక్షన్స్‌తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'భారతీయుడు 2'. ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళ హిందీ భాషల్లో జులై 12న ఈ చిత్రం గ్రాండ్ లెవల్లో రిలీజ్ అవుతుంది. జూన్ 1న చెన్నైలో సినీ ప్రముఖుల సమక్షంలో ఆడియో వేడుక ఘనంగా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. 1996లో కమల్ మాసన్, శంకర్ కాబినేషన్ విడుదలై బాక్సాఫీసు దగ్గర సరికొత్త రికార్డులను క్రియేట్ చేసిన 'భారతీయుడు' సీక్వెల్‌గా 'భారతీయుడు 2' రూపొందుతోంది. అభిమానులు, సినీ ప్రేక్షకులు ఎంతో ఆతృతతో ఎదురు చూస్తోన్న ఈ మూవీ ప్రమోషన్స్‌లో వేగం పుంచుకున్నాయి. అందులో భాగంగా బుధవారం రోజు మేకర్స్ 'భారతీయుడు 2' మూవీ నుంచి 'శౌర.' అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. పాటలో చూపించిన కొన్ని విజువల్స్ చూస్తుంటే భారతీయుడు 2 అంచనాలను మించేలా శంకర్ తెరకెక్కించారని స్పష్టమవుతుంది. అనిరుద్ రవిచందర్ సంగీత సారథ్యంలో సుద్దాల అశోక్‌తేజ రాసిన ఈ పాటను రితేష్ జి.రావ్,శ్రుతికా సముద్రాల పాడారు. కమల్ హసన్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న ఈ చిత్రంలో సిద్ధార్థ్,కాజల్ అగర్వాల్, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్, ఎస్.జె.సూర్య, బాబీ సింహ తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రవివర్మన్ సినిమాటోగ్రఫీ అందిస్తోన్న ఈచిత్రానికి అనిరుద్ రవిచంద్రన్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఎ.శ్రీకర ప్రసాద్ ఎడిటర్, ప్రొడక్షన్‌డిజైనర్‌గా టి.ముత్తురాజ్‌గా వర్క్ చేస్తున్నారు. బి.జయమోహన్, కబిలన్ వైరముత్తు, లక్ష్మి శరవణకుమార్‌లతో కలిసి డైరెక్టర్ శంకర్ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ఎ. శ్రీకర ప్రసాద్ ఎడిటర్, ప్రొడక్షన్ డిజైనర్‌గా టి.ముత్తురాజుగా వర్క్ చేస్తున్నారు. బి.జయ మోహన్, కబిలన్ వైరముత్తు, లక్ష్మి శరవణకుమార్‌తో కలిసి డైరెక్టర్ శంకర్ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. లైకా ప్రొడక్షన్స్, రెడ్ జైంట్ మూవీస్ ఈ భారీ చిత్రాన్ని రూపొందిస్తున్నాయి.'భారతీయుడు 2' మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్మెంట్స్ ఎల్ఎల్‌పి,సీడెడ్ హక్కులను శ్రీలక్ష్మి మూవీస్ సంస్థలు దక్కించుకున్నాయి.



# వంటిల్లు పొందిగ్గా



ఇంటి అలంకరణ అంటే.. హాలు, వరండా, పడకగది బాల్కనీ మాత్రమే కాదు.. వంటగది కూడా. ఎందుకంటే ఆడవాళ్లు ఎక్కువ సేపు గడిపేది అక్కడే. కాస్త ఆలోచిస్తే అందంగానే కాదు, సౌకర్యకంగానూ మార్చుకోవచ్చు. అప్పుడే వంట శుచిగా, శుభ్రంగానే కాదు.. మనమూ ఆరోగ్యంగా ఉండొచ్చు.

✦ వంటగదిలో గోడల రంగుల గురించి పెద్దగా పట్టించుకోం. కానీ, గ్రాస్‌గ్రీన్, పసుపు, గ్రే, బ్రీజీ బ్లూ, సాఫ్ట్‌గ్రే వంటివి ఎంచుకుంటే.. మనసుకి ఉత్తేజాన్ని కలిగిస్తాయి. గది చిన్నగా ఉన్నా విశాలంగా అనిపిస్తుంది. ఇక్కడ వాల్ ఆర్ట్ అంతగా నప్పదు.

✦ వంట సామాన్లు ఎన్ని ఉన్నా.. అవసరానికి ఏదో వెలితిగానే అనిపిస్తుంది. అలాగని ఇల్లంతా వస్తువులతో నింపేయకండి. ఎప్పుడో ఒకసారి వాడే పాత్రల్ని అక్కడి నుంచి తరలించి మరో చోట సర్దండి. పారదర్శకంగా ఉండే కంటైనర్లలో పోస్తే ఏ పప్పు ఎక్కడుందో ఇట్టే తీసుకోవచ్చు. అలానే మీరు వినియోగించే పదార్థాల పరిమాణాన్ని బట్టి వాటికి అవసరమైన డబ్బాలను ఎంచుకుంటే స్థలం సరిపోవడం లేదనే సమస్య ఉండదు.

✦ ఇక, ఇప్పుడు పనిని సులువు చేసే మార్గాలెన్నో ఉన్నాయి. ఇందుకోసం గ్యాసు వెనక గోడపై జిడ్డు చేరకుండా లింట్ ఫ్రీ షీట్స్ దొరుకుతున్నాయి. వాటిని వేసుకుంటే త్వరగా శుభ్రం చేసేయొచ్చు. అలానే షెల్ఫ్ ర్యాకుల్లో వేసుకునేందుకు, ఆయిల్, వాటర్ ఫ్రీ, పేపర్స్‌ని ఎంచుకోండి. ఇవి అందంగా కనిపించడమే కాదు.. తరచూ మార్చాల్సిన అవసరమూ ఉండదు. టీ, కాఫీ పొడులూ, పంచదార వంటివాటితో పాటు పచ్చళ్లు, మసాలాలు వంటివాటిని వేడివేడిగా పెట్టే బదులు ఆర్గనైజింగ్ ట్రేల్లో పెట్టేస్తే సరి. అవసరమైనప్పుడు అన్నీ ఒకే చోట దొరికేస్తాయి. ఒద్దికగానూ ఉంటాయి.

✦ వంట గదికి అనుకుని బాల్కనీ ఉంటే. అక్కడ చిన్న చిన్న కుండీల్లో మనకు కావాల్సిన కొత్తిమీర, పాలకూర, పుదీనా వంటి మొక్కల్నీ పెంచుకోవచ్చు. ఇవి వేగంగా పెరుగుతాయి. తాజా ఆకులు వంటకాలకు రుచినీ పెంచుతాయి. ▫

# శ్వేత సౌధంలో మన నారీమణులు

ఉదయం మేల్కొన్నప్పట్నుంచీ తిరిగి నిద్రపోయే వరకూ మన రోజువారీ కార్యకలాపాలన్నింటిలో ఆర్టిఫిషియర్ ఇంటెలిజెన్స్ భాగమైపోయింది. అభివృద్ధి చెందుతున్నాం అని ఆనందించేలోగా డిప్‌ఫేక్, సమాచారంలో నాణ్యత లోపాలు వంటివెన్నో భయపెడుతున్నాయి. అందుకే దీన్ని సురక్షితంగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకున్నారు **ఆరతి ప్రభాకర్.** ఇక, **షింజిని కుందు..** ఈ టెక్నిలజీతో కంటిని మాయచేసి తప్పించుకునే రోగాల అంతూ రాబడుతున్నాయి. అమెరికాలో దూసుకుపోతున్న ఈ భారత నారీమణులను మీరూ కలుసుకోండి.

**బైడెన్‌కి ఎఐ సలహాలు...** అప్పుడు ఆరతి ప్రభాకర్‌కి అయిదేళ్లు ఉంటాయేమో! అమెరికాలో నాన్నతో కలిసి డిపార్ట్‌మెంట్ స్టోర్‌కి



వెళ్లారు. దాని యజమాని 'పాపా.. నువ్వెక్కడి నుంచి వచ్చావ్ అని అడిగారట. దానికి ఆరతి నేను ఇండియన్‌ని అని చెబితే.. ఇదెక్కడి తెగ? నేనెప్పుడూ దీని గురించి వినలేదే' అన్నారట. ఆరోజు తన గురించీ, పుట్టిన దేశం గురించీ చెప్పుకొచ్చిన ఆ చిన్నారి.. ఆ దేశాధ్యక్షుడితోనే కలిసి పనిచేస్తుందని ఎవరైనా ఊహించగలరా? ఇదంతా సాధ్యం కావడానికి మాత్రం మా అమ్మే కారణం అంటారు అరతి. పుట్టింది న్యూఢిల్లీ. మూడేళ్ల వయసులో అమెరికా వెళ్లారు. అయితే తండ్రి ఉద్యోగరీత్యా కాదు. ఉన్నతచదువుల కోసం వాళ్లమ్మ అమెరికా వెళ్లితే ఆ తరవాత నాన్నతో కలిసి ఈమె కూడా వెళ్లారు. తల్లిదండ్రులిద్దరూ పిహెచ్‌డి చేశారు. చిన్నతనం నుంచీ వాళ్లమ్మ విషయమేదైనా నువ్వు పెద్దయ్యి.. పిహెచ్‌డి చేశారు. చిన్నతనం నుంచీ వాళ్లమ్మ విషయమేదైనా 'నువ్వు పెద్దయ్యి.. పిహెచ్‌డి పూర్తిచేసి గొప్ప అకడమీషియన్ అయ్యాక. అంటూ ప్రారంభించేవారట. అలా చిన్నతనంలోనే పిహెచ్‌డి చేయాలన్న ముద్ర తనపై పడిందంటారు. ఆరతి, ఇంజినీరింగ్‌లో పిజి పూర్తయ్యాక కాలిఫోర్నియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి అప్లైడ్ ఫిజిక్స్‌లో పిహెచ్‌డి పూర్తిచేసిన తొలి మహిళగా నిలిచారు. చదువు పూర్తవడంతోనే కాంగ్రెషనల్ ఫెలోషిప్ అందుకున్న ఆరతి.. డిఫెన్స్ అడ్వాన్స్‌డ్ రిసెర్చ్ ప్రాజెక్ట్స్ ఏజెన్సీ (డిఎంఆర్‌పిఎ), నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్టాండర్డ్స్ అండ్ టెక్నాలజీల్లో వివిధ హోదాల్లో పనిచేశారు. ఆపై రెండు దశాబ్దాలు వెంచర్ క్యాపిటలిస్ట్‌గానూ రాణించారు. బైడెన్ పిలుపు మేరకు అధ్యకుడికి సైన్స్ అడ్వైజర్‌గా బాధ్యతలు చేపట్టారు. వైట్‌హౌస్ ఆఫీస్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాలసీ'కి డైరెక్టర్ కూడా. ఈ క్రమంలోనే గతేడాది బైడెన్‌కు చాట్‌జీపిటి పనిభారాన్ని పరిచయం చేశారు ఆరతి. ఎంత పెద్ద విషయాన్నైనా క్షణాల్లో కుదించి చెప్పడం, నచ్చిన రీతిలో మార్చి ఇవ్వడం చూసి ఆయన ఆశ్చర్యపోయారు. అదే సమయంలో ఇదెంత వరకూ సురక్షితం అన్న ప్రశ్న ఆయనలో మెదిలింది దీంతో 'ఏఐని సురక్షిత, నమ్మకమైనదిగా తీర్చిదిద్ద'మని ఆమెకు బాధ్యతలు అప్పగించారు. వాటిని సమర్థంగా నిర్వర్తించే పనిలో ఉన్నారామె.

**ఎఐతో రోగ నిర్ధారణ !.......** అనారోగ్యంతో వైద్యుని వద్దకు వెళుతుంటాం. వాళ్ల సూచనలమేరకు ఎంఆర్‌ఐ స్కాన్ వంటివి తీయిస్తుంటాం. అయితే కొన్ని వ్యాధుల్ని వాటిల్లోనూ పసిగట్టలేం. మరికొన్నిసార్లు నిర్ధారించడంలోనూ పొరపాట్లు జరగడానికి అవకాశమూ లేకపోలేదు అంటున్నారు షింజిని కుందు. అందుకే ఎఐతో ఎంతటి సూక్ష్మమైన రోగాన్నైనా కనిపెట్టే సాంకేతికతను రూపొందించారీమె. అమెరికాలో స్థిరపడిన కుటుంబంలో పుట్టారు షింజిని కుందు. స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో మాస్టర్ పూర్తి చేశారు. ఆపై వైద్యరంగంలోకి అనుకోకుండా అడుగుపెట్టారు. ఓసారి మెడికల్ ఇమేజింగ్ గురించి అధ్యయనం చేస్తున్నప్పుడు అనారోగ్యాన్ని వేగంగా నిర్ధారించే విధానాలను తెలుసుకోవాలనుకున్నారు షింజిని. దీనిపై సమగ్రంగా అధ్యయనం చేయాలనే ఆసక్తితో పిట్స్‌బర్గ్ యూనివర్సిటీ నిర్వహించే మెడికల్ సైంటిస్ట్ ప్రోగ్రాంలో చేరారు. అందులో భాగంగానే గుర్తించలేని వ్యాధులను కనిపెట్టడానికి కృత్రిమ మేధ (ఎఐ)ను ఉపయోగించే విధానాల కోసం పరిశోధనలు చేశారు. నా పరిశోధన అయిదారేళ్లకుపైగానే కొనసాగింది. అలా ట్రాన్స్‌పోర్ట్-బేస్డ్ మోర్ఫోమెట్రీ (టిబిఎం) అనే నూతన ఏఐ టెక్నిక్ కనిపెట్టగలిగా.



ఇది అవయవాల్లో లోపాల్ని గుర్తిస్తుంది. కొన్నిసార్లు ఎమ్మార్‌ఐ స్కాన్‌లను ఆధారంగానూ అనారోగ్యాన్ని నిర్ధారించలేం. అటువంటప్పుడు వ్యాధిని గుర్తించేందుకు ఈ కృత్రిమ మేధ ఉపయోగపడుతుంది అంటారు షింజిని. ప్రస్తుతం మేరీల్యాండ్‌లోని జాన్స్ హాప్‌కిన్స్ ఆసుపత్రిలో కంప్యూటర్ సైంటిస్ట్‌గా పనిచేస్తున్నారీమె. కంటికి కనిపించని సూక్ష్మ వ్యాధులను గుర్తించడానికి కృత్రిమ మేధ వ్యవస్థను డిజైన్ చేయడంపై ఈమె మరిన్ని పరిశోధనలు జరుపుతున్నారు. పరిశోధనారంగంలో ఈమె చేపడుతున్న కృషికిగానూ ఫోర్బ్స్ 30 అండర్ 30 జాబితాలో స్థానాన్ని దక్కించుకున్నారు. అలాగే ఎమ్ఐటి టెక్నాలజీ రివ్యూ మ్యాగజైన్‌లో ప్రచురించిన 35 మంది ఆవిష్కర్తల్లో అండర్ 30 లిస్ట్‌లో చోటు సంపాదించారు. అంతేకాదు, యంగ్ గ్లోబర్ లీడర్‌గా వరల్డ్ ఎకనామిక్ ఫోరం నుంచి గుర్తింపు పొందిన ఈమెను కారె నగీ సైన్స్ వంటి అవార్డులూ వరించాయి. ▫

# ఆందోళన తగ్గించే రెడ్ డేట్స్



రెడ్ డేట్స్ పండ్ల గురించి ఎప్పుడైనా విన్నారా? ఇవి ఎర్రగా, కోలగా ఉంటాయి. చూడటానికి రేగు పండ్లు, ఖర్జూరాలను పోలి ఉంటాయి. పండ్లు ముగ్గిన కొద్దీ ముడతలు పడతాయి. ఇవి పుట్టింది చైనాలో అయినా.. ఇప్పుడు చాలా దేశాల్లో దొరుకుతున్నాయి. ఈ పండ్లను చైనీస్ డేట్స్ అని కూడా అంటారు. ఈ చెట్లు 16 నుంచి 39 అడుగుల ఎత్తు వరకూ ఎదుగుతాయి. రెడ్ డేట్స్ పండ్లను అలాగే తినొచ్చు. లేదంటే జ్యూస్ చేసి తాగొచ్చు. వీటిలో యాంటీ డిప్రెసెంట్ గుణాలు ఉంటాయి.. ఒత్తిడి ఆందోళనలు తగ్గుతాయి. ఇవి నరాల వ్యవస్థకు రక్షణ కల్పిస్తాయి. నొప్పి, వాపులను తగ్గిస్తాయి. శరీరంలో చేరిన బ్యాక్టీరియాను నశింపచేస్తాయి. రక్తపోటును అదుపులో ఉంచుతాయి. ఇంత మేలు చేసే పండ్లు మనకు కూడా అందుబాటులో ఉంటే బాగుంటుంది కదూ! ▫

# సంతోషాన్నిచ్చే సబ్బు బుడగలు !



సాధారణంగా ఒత్తిడి పెద్దల్లోనే ఉంటుందనుకుంటాం. కానీ, పిల్లల్లోనూ ఎక్కువే అంటున్నాయి పలు అధ్యయనాలు. దీన్ని తగ్గించడానికి పనిచేస్తుందో సరదా ఆట. అదే సోప్ బబుల్ గేమ్. విన్నట్లే ఉంది కదూ! చిన్నప్పుడు మనం నీళ్లల్లో కాస్త సర్ఫ్ కలిపి బొప్పాయి ఆకుల గొట్టల సాయంతో బుడగల్ని సృష్టించి సంబరపడిపోయేవాళ్లం. ఇప్పుడు దాన్నే మీ చిన్నారికీ నేర్పించండి. ఇందుకోసం మూడు వంతుల నీళ్ల, ఒక వంతు సర్ఫ్ తీసుకోండి అందులోనే ఓ చెంచా గ్లిజరిన్ కూడా చేర్చి బాగా గిలకొట్టండి. అందులో రింగులాంటిదాన్నో, బొప్పాయి ఆకు కాడనో ముంచి తీసి వారిని బలంగా ఊదమనండి ఎన్ని బుడగలు వస్తాయో! గాల్లోకి ఎగిరే ఆ బబుల్స్‌ని పట్టుకోవడానికి ప్రయత్నించడంలో వారెంతో సంతోషపడిపోతారు. ఇలా ఉదయమో, సాయంత్రమో ఆరుబయటఆడితే.. బబుల్స్‌కాస్తా కాంతి పరావర్తనం కారణంగా రంగుల్లోకి మారి ఆకట్టుకుంటాయి. మెదడుకీ తగినంత ఆక్సిజన్ అంది చురుగ్గా పనిచేస్తుంది. ఒంట్లో రక్త సరఫరా సక్రమంగా జరుగుతుంది. ముఖ్యంగా ఈ ఆట వల్ల ఆనందాన్ని కలిగించే హార్మోన్లు విడుదలై ఒత్తిడినీ తగ్గిస్తాయి. ▫

# హెయిర్ డై మచ్చలు పడితే..



**సౌందర్య పోషణలో భాగంగా చాలామంది హెయిర్ డైలు వేసుకోవడం కామన్. అయితే కొన్ని సందర్భాల్లో చర్మానికి అంటుకుని అక్కడ మచ్చలాగా ఏర్పడుతుంది. ఇక ఎంత రుద్దినా ఓ పట్టాన వదలవు. అయితే ఇలాంటి మచ్చల్ని తొలగించుకోవడానికి ఇంట్లోనే కొన్ని సహజసిద్ధమైన చిట్కాలున్నాయంటున్నారు సౌందర్య నిపుణులు.**

◆. వెనిగర్‌లో ముంచిన కాటన్ బాల్‌తో మచ్చ పడిన చోట రుద్దడం వల్ల అక్కడ మృత చర్మం తొలగిపోయి, మచ్చ పడిన ప్రదేశం తిరిగి కాంతివంతమవుతుంది.

◆ నిమ్మకాయను చిన్న చిన్న ముక్కలు కట్ చేసుకోవాలి. ఒక ముక్కను తీసుకొని దాంతో మచ్చ పడిన చోట నెమ్మదిగా రుద్దాలి. అలాగే ఉంచిన తర్వాత గోరువెచ్చటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ◆. దుస్తులపై పడిన మరకల్ని తొలగించడానికి మనం డిటర్జెంట్ ఉపయోగిస్తుంటాం. అయితే దీంతో చర్మంపై పడిన డై మచ్చల్ని కూడా పోగొట్టచ్చు. ఇందుకోసం కాస్త డిటర్జెంట్‌ని మచ్చ పడిన చోట రాసి చేతివేళ్లతో నెమ్మదిగా రుద్దాలి. ఆపై గోరువెచ్చటి నీటిలో ముంచిన కాటన్ క్లాత్‌తో ఆ ప్రదేశాన్ని సబ్బు పోయే దాకా శుభ్రం చేస్తే సరిపోతుంది.

◆ బేబీ ఆయిల్‌తో పాటు కొన్ని ఎసెన్షిల్ నూనెలు కూడా డై మచ్చను తొలగించడంలో సహాయపడతాయి. వీటిలో ఏదైనా కాస్త నూనెను తీసుకొని దాన్ని మచ్చపై అప్లై చేసి చేతి మునివేళ్లతో రుద్దాలి. కొంతసేపటి తర్వాత గోరువెచనచటి నీటితో కడిగేస్తే చక్కటి ఫలితం

# బరువు తగ్గాలంటే మ్యూజ్లీనా ఓట్స్

**అధిక బరువుతో బాధపడుతున్న మహిళలు, యువతుల డైట్‌లో ఓట్స్ తప్పకుండా ఉండాల్సిందే.. కాలక్రమేణా ఈ జాబితాలోకి మ్యూజ్లీ చేరింది. చిరుతిండిగానూ దీన్ని తింటున్నారు. అయితే బరువు తగ్గాలంటే ఈ రెండింటిలో ఏదీ తింటే మంచిది అంటే..**

ప్రొటీన్, ఫైబర్, కార్బోహైడ్రేట్లు వంటి పోషకాలను అందించడంలో ఓట్స్, మ్యూజ్లీ రెండే దేనికవే సాటి కానీ బరువుతగ్గాలనుకునేవాళ్లు మాత్రం ఓట్స్‌ను అల్పాహారంలో తీసుకుంటే ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయంటున్నారు నిపుణులు.

నియంత్రిస్తుంది.




✦ తృణధాన్యాల్లో గ్లూటెన్ లేనివి ఓట్స్ మాత్రమే. విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు దీనిలో పుష్కలంగా ఉన్నాయి. మ్యూజ్లీలో పాల, పండ్లు , డ్రైఫ్రూట్స్, గింజలు అధికంగా ఉంటాయి. అందువల్ల దీనిలో కెలోరీలు ఎక్కువ.

✦. ఓట్ మీల్స్ ఎక్కువసేపు కడుపు ను నిండుగా ఉంచుతుంది. అల్పా హారంలో దీన్ని తినడం వల్ల ఆకలినీ దీనిలో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యం గా ఉంచడానికి సహాయపడు తుంది. మ్యూజ్లీ జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది.

✦. రోజూ ఒకే రకమైన అల్పాహారం తిని విసుగనిపించే వాళ్లు మిల్కీ, వెజిటబుల్ ఓట్స్ మాత్రమే కాకుండా ఇడ్లీ, దోవ, వడ లాంటివీ దీంతో చేసుకుని తినొచ్చు. మ్యూజ్లీతో అది సాధ్యం కాదు. పైగా చాలామంది దీన్ని చక్కెరతో కలిపి తినడానికి ఇష్టపడతారు.

✦. ఓట్స్‌రక్తంలో చెడు కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. గుండె సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. కాబట్టి బరువు తగ్గాలంటే రెండింటిలో ఓట్స్ బెటరన్నమాట. ▫

# ఈ కాలంలో మేకప్ చెదిరి పోకుండా..



**చెమట, ఉక్కపోత, వీటిని తట్టుకుంటూ అందాన్ని సంరక్షించుకోవడం అంత ఈజీ కాదు. ఇక మేకప్ వేసుకునే వారికి ఇది మరింత సవాలు! అయితే కొన్ని చిట్కాలు పాటించడం వల్ల ఈ కాలంలోనూ మేకప్ చెదిరిపోకుండా, ఎక్కువ సమయం నిలిచి ఉండేలా కాపాడుకోవచ్చంటున్నారు నిపుణులు. అవేంటంటే..**

*. వేసవిలో ఎంత లైట్‌గా మేకప్ వేసుకుంటే అంత మంచిది. అది కూడా జెల్ లేదా నీటి ఆధారిత మేకప్ ఉత్పత్తులు ఉపయోగించడం వల్ల ఎంత వేడికి కరిగిపోకుండా జాగ్రత్తపడచ్చు.

* మేకప్ వేసుకోవడానికి అరగంట ముందు ఐస్‌క్యూబ్‌తో మర్దన చేసుకోవడం మంచిది. ఈ క్రమంలో ఒక మస్లిన్ క్లాత్‌లో ఐస్‌క్యూబ్‌ను చుట్టి.. ముఖంపై నెమ్మదిగా రుద్దుకోవాలి. ఇది అధిక చెమటను తగ్గించి మేకప్ చెదిరిపోకుండా చేస్తుంది.



*. ఎండ వేడికి ఫౌండేషన్ త్వరగా కరిగిపోతుంది. కాబట్టి దీనికి బదులు సిసి క్రీమ్ ఉపయోగించడం మేలు.

*. ప్రైమర్ కూడా వేడికి మేకప్ కరిగిపోకుండా కాపాడుతుంది. అయితే వీటిలోనూ నీటి ఆధారిత ఉత్పత్తుల్ని ఎంచుకోవడం మంచిది. ప్రస్తుతం ఇవి స్ప్రే రూపంలో కూడా లభిస్తున్నాయి.

*. ఈ కాలంలో కంటి మేకప్ విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. కాటుకకు బదులు వాటర్‌ప్రూఫ్ లిక్విడ్ లైనర్, మ్యాట్ తరహా ఐషాడో ప్రైమర్.. వంటివి ఎంచుకుంటే వేడికి కరిగిపోకుండా జాగ్రత్త పడచ్చు.

*.మేకప్ వేసుకున్నా వేసుకోకపోయినా ఈ కాలంలో సన్‌స్క్రీన్ మాత్రం తప్పనిసరి. అయితే మేకప్ వేసుకునే వారు దీన్ని అప్లై చేసుకోవాలనుకుంటే స్ప్రే తరహాది ఎంచుకోవడం మంచిది. ఈ క్రమంలో మేకప్ పూర్తయ్యాక సన్‌స్క్రీన్‌ను స్ప్రే చేసుకోవాలి. * వేసవిలో టి-జోన్ (నుదురు, ముక్కును కలిపే ప్రాంతం) ఎక్కువ జిడ్డుగా కనిపిస్తుంటుంది. కాబట్టి మేకప్ పూర్తయ్యాక ఈ భాగంలో మరోసారి పౌడర్‌తో టచప్ ఇవ్వడం మర్చిపోవద్దు. * ఈ కాలంలో షిమ్మర్ (మెరుపు ఆధారిత) మేకప్ ఉత్పత్తులకు దూరంగా ఉంటేనే సహజసిద్ధమైన లుక్‌ని సొంతం చేసుకోవచ్చు.

* ఇక మేకప్ పూర్తయ్యాక సెట్టింగ్ స్ప్రేను ఉపయోగిస్తే.. మేకప్ ఎక్కువ సమయం నిలిచి ఉండడంతో పాటు తాజా లుక్ మీ సొంతమవుతుంది. ▫

# ప్రకృతే గురువు . .

ఆధ్యాత్మికం

**హిమాలయమంత ఉన్నతమైంది,** గంగా జలంలా పవిత్రమైంది హిందూధర్మం. అందుకే ఈ ధర్మం యుగయుగాలుగా మనుగడ సాగిస్తూ కొనసాగుతోంది. ఇది వేదాల్లోంచి జనించినందువల్లే ఇంతటి శక్తి కలిగుంది.

అందుకే మనదేశాన్ని వేదభూమి, కర్మభూమి, ధర్మభూమి, పుణ్య భూమి అంటూ వర్ణించారు. సమైక్యంగా, ప్రేమభావంతో జీవించమని ఉపదేశిస్తున్నాయి వేదాలు. కుటుంబంలోనూ ఒకరితో ఒకరు ఎలా ప్రవర్తించాలో బోధిస్తాయి. తండ్రిని అనుకరించాలని, తల్లి మనసును నొప్పించకూడదని, భార్యాభర్తలు పరస్పర అవగాహనతో ఉండాలని తెలియజేస్తున్నాయి. తొడపుట్టినవాళ్లు కలహించుకో కూడదని పేర్కొంది అధర్వణవేదం. కుటుంబమే కాదు, సమాజశ్రేయస్సూ ముఖ్యమని, సకల ప్రాణకోటీ ఐక్యతంగా ఉండాలని బోధిస్తుంది రుగ్వేదంలోని సంవన్న సూక్తం. సంవన్న అంటే జయించడం అనే అర్థముంది. అంటే అవసరమైనవి సాధించుకునేలా ప్రేరేపిస్తుంది. ఇలా వేద ఆధారితమైన హిందూధర్మం- 'సర్వేజనాఃసుఖినో భవంతు' అంటూ సర్వ జనావళి సుఖంగా ఉండాలని ఆకాంక్షిస్తుంది. ప్రకృతిలో అణువణువునా పరమాత్మను దర్శిస్తుంది. ప్రకృతినే గురువుగా భావిస్తుంది. ప్రకృతి నుంచే పాఠాలు నేర్చుకోమంటుంది. తులసిమొక్కకి పవిత్ర స్థానం ఇచ్చింది హిందూధర్మం. సర్వతీర్థాలను, దేవతలను కలిగున్న తులసిని తులసీమాతగా కీర్తించింది. హిందూధర్మం ప్రవచించే సూత్రాలన్నింటిలో ఆధ్యాత్మికత ఇమిడి ఉంటుంది. మన ఆచారాలు భక్తిని ప్రేరేపించడమే కాదు, ప్రశాంతతనిచ్చి, అభ్యున్నతి దిశగా నడిపిస్తాయి. ▫



# సరదా తప్పులు..

**వేయి సూక్తులు విన్నా చలించని వాళ్లు ఉంటారేమో కానీ, హాస్యాన్ని ఆస్వాదించని వారుండరంటే అతిశయోక్తి కాదు!** అందుకే 'నవ్వని రోజు వృథా అయినట్టే'అని చార్లీ చాప్లిన్ అంటే, జీవితమంటే అలా బతికేయడమే కాదు, అందులో కొంత హాస్యం కూడా ఉండాలంటారు అమెరికా రచయిత్రి మయా ఏంజెలో అమ్మాయంటే ఇలానే నవ్వాలి. అనే రోజుల నుంచి హాస్యాన్నే తమ కెరియర్‌గా మలుచుకుంటోన్న అమ్మాయంటే ఇలానే నవ్వాలి.అనే రోజుల నుంచి హాస్యాన్నే తమ కెరియర్‌గా మలుచుకుంటోన్న అమ్మాయిలూ పెరిగారు.



ఫటాఫట్ పంచులు వేసినా, స్టాండప్ కామెడీ చేసినా.. వారి అంతిమ లక్ష్యం ఎదుటివారి ముఖంలో నవ్వులు పూయించడమే. సాధారణంగా మనమెవరైనా తప్పులు చేశామనుకోండి అందులో ఫన్‌కి పెద్దగా ఆస్కారం ఉండదు. కానీ యూట్యూబర్లు, నటీనటులు, న్యూస్ రీడర్లు..లాంటి వాళ్ల వీడియో రికార్డింగ్ చేసేటప్పుడు దొర్లే తప్పులు అవేనండీ బ్లూపర్స్.. అందరినీ కడుపుబ్బా నవ్విస్తాయి. సైకాజికల్‌గా చెప్పాలంటే.. ఇలా సరదా తప్పులకు నవ్వే పద్ధతిని బినైన్‌వయొలేషన్ థియరీ అంటారు. నిజానికి వాల్లు చేసే ఆ కార్యక్రమాన్ని ఎంతమంది చూస్తారో తెలియదు కానీ, ఆ బ్లూపర్ వీడియోలు మాత్రం తెగ వైరల్ అవుతుంటాయి. మిలియన్ల కొద్దీ వీక్షణలు సొంతం చేసుకుంటుంటాయి. ఉదాహరణకు ఓ న్యూస్ రీడర్ సీరియస్‌గా వార్తలు చదువుతున్నప్పుడు మధ్యలోవాళ్ల బాబు లేదా పాప వచ్చి డిస్టర్బ్ చేస్తే ఏమవుతుందో ఒకసారి ఊహించుకోండి. లైవ్ ఆగిపోయిందనుకుని యాంకర్ మరేదో విషయం మాట్లాడుతుంటే నవ్వులే నవ్వులు. ▫




## జులై 4న బ్రిటన్ పార్లమెంటు ఎన్నికలు

**లండన్, మే 23:** బ్రిటన్‌లో ఎన్నికలు జులై 4వ తేదీ జరుగుతాయని ప్రధాని రిషి సునక్ ప్రకటించారు. ఈసారి ఎన్నికలు ప్రధాని రిషిసునక్, లేబర్‌పార్టీకి చెందిన విపక్ష నేత కీర్‌స్టార్మర్‌లకు ప్రతిష్టాత్మకంగా మారనున్నాయి. కన్సర్వేటివ్స్‌కు ఐదోసారి బ్రిటన్ అధికారం వచ్చేవిధంగా తన కృషి ఉంటుందని ఆయన ప్రసంగంలో వెల్లడించారు. పార్లమెంటును శుక్రవారం సస్పెండ్‌చేసి వచ్చే గురువారం లాంఛనంగా రద్దుచేస్తున్నట్లుప్రకటిస్తారు. కేవలం రెండురోజులను మాత్రమే ఎలాంటి బిల్లులు అయినా ఆమోదింపచేసుకునేందుకు గడువు విధించారు. దీన్నిబట్టిచూస్తే కొన్ని ప్రభుత్వ బిల్లులు ఆమోదం పొందే అవకాశాలు లేవు. ప్రస్తుతరాజకీయ పరిస్థితులను అవలోకిస్తే స్కాటిష్ నేషనల్‌పార్టీ స్కాట్‌లాండ్‌లో తన పట్టునిరూపించుకునేస్థితిలో ఉంది. స్కాట్‌ల్యాండ్‌కు స్వాతంత్ర్యం సిద్ధించాలనే పట్టుతో ఉంది. ఇక లిబరల్ డెమొక్రాట్లు తమ విధివిధానాలను మరింతగా మెరుగుపరుచుకుంటున్నారు. డెమొక్రాటిక్ యూనియనిస్ట్‌పార్టీ ఉత్తర ఐర్లాండ్‌ను బ్రిటన్‌లో కలిపే ప్రతిపాదనలు సిద్ధంచేసుకుంటున్నది. ఇక కొత్తగా వచ్చిన రిఫార్మ్ పార్టీ కన్సర్వేటివ్‌ల ఓట్లనే ఎక్కువ లాగేసుకోగలదన్న అంచనాలున్నాయి. ఏపార్టీకి మెజార్టీ రాని స్థితి ఇపుడున్నది. ఇదే కొనసాగితే బ్రిటన్‌లో సంకీర్ణ ప్రభుత్వం వచ్చే ఛాయలు ఎక్కువ ఉన్నాయి.

## ఎన్నికల ర్యాలీలో కూలిన వేదిక

### ఐదుగురు మృతి!

**మెక్సికో, మే 23:** మెక్సికోలో ప్రమాదం చోటు చేసుకుంది. ఓ రాజకీయ పార్టీ నిర్వహించిన ఎన్నికల సభలో అపశృతి చోటు చేసుకుంది. బలమైన గాలుల కారణంగా వేదిక ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. జూన్ 2న మెక్సికోలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో రాజకీయ నాయకులు ప్రచారాన్ని హోరెత్తించారు. ఉత్తర మెక్సికో రాష్ట్రమైన న్యూవో లియోన్‌లో అధ్యక్ష అభ్యర్థి జార్జ్ అల్వారెజ్ మేసెజ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేజ్‌పై ప్రసంగిస్తూ ఉండగా.. బలమైనగాలులు వీచాయి.

ఈ గాలులకు ప్రచారం కోసం వేసిన వేదిక ఒక్కసారిగా కుప్పకూలింది. ప్రమాదానికి ముందుగా గుర్తించిన స్టేజ్‌పై ఉన్న కొందరు ప్రాణాలను కాపాడుకునేందుకు వేదికపై నుంచి కిందకు దూకేశారు. అయితే, ఈ ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. సుమారు 50మంది గాయపడినట్లు స్థానిక అధికారులు తెలిపారు. 'దురదృష్టవశాత్తు ఐదుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. 50 మందిగాయాలపాలయ్యారు అని ఉత్తర రాష్ట్రమైన న్యూవోలియోన్ గవర్నర్ శ్యామూల్ గార్సియా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌గా ఎక్స్‌వేదికగా తెలిపారు. ఈ మేరకు మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు.




## లింక్డ్ఇన్, మైక్రోసాఫ్ట్ ఎగ్జిక్యూటివ్‌లకు రూ.28 లక్షల జరిమానా

**న్యూఢిల్లీ, మే 23:** కేంద్రంలోని కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ సత్యానాదెళ్ల సిఇఒగా ఉన్న మైక్రోసాఫ్ట్ ప్లాట్‌ఫారాలు యాజామాన్య లబ్దిదారునిస్థాయికింద నిబంధనలు ఉల్లంఘించినందుకుగాను లింక్డ్ఇన్‌కు 27.10 లక్షల రూపాయలు జరిమానా విధించింది. మైక్రోసాఫ్ట్ అధీనంలోని ప్రొఫెషనల్ నెట్‌వర్కింగ్ ప్లాట్‌ఫామ్, ఇతర టాప్ ఎగ్జిక్యూటివ్‌లపై ఎస్‌బిఒ నిబందనల ఉల్లంఘనకుగాను జరిమానా విధించింది. కంపెనీల చట్టం 2013 ప్రకారం ఈ జరిమానా చెల్లించాలని నోటీసులు జారీచేసింది. కంపెనీ వివరణ కోరితే ప్రస్తుతం భారత ప్రభుత్వం విధించినజరిమానా ఉత్తర్వులను పరిశీలనచేస్తున్నామని, ఏదేశంలో అయినా సరే ఆదేశాలు అమలుచేస్తున్న చట్టాలకు అనుగుణంగా నడుచుకుంటామని ప్రస్తుతం భారత ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులు పరిశీలనచేస్తున్నట్లు ప్రకటించింది. ఉత్తర్వులు మైక్రోసాఫ్ట్ చీఫ్ సత్య నాదెళ్లతోపాటు మరో ఎనిమిది మందిఎగ్జిక్యూటివ్‌లకు ఈజరిమానా విధించింది. ఢిల్లీ హర్యానాల కంపెనీల రిజిస్ట్రారు ఆదేశాలు జారీచేసారు. జారీచేసిన ఉత్తర్వులపై అప్పీలు చేసే అవకాశంఉందని, ప్రాంతీయ డైరెక్టర్, ఎంసిఎ లేదాహైకోర్టుల్లో అయినా అప్పీలుచేసుకునే అవకాశం ఉందని లా నిపుణులు చెప్పారు.

# రేవణ్ణ! పోలీసులకు లొంగిపో..

## ప్రజ్వల్‌ను హెచ్చరించిన దేవెగౌడ



**బెంగళూరు, మే 23:** కర్ణాటక సెక్స్ స్కాండల్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న తన మనవడు ప్రజ్వల్ రేవణ్ణకు మాజీ ప్రధాని దేవెగౌడ గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఎక్కడున్నా వెంటనే భారత్‌కు తిరిగి వచ్చి పోలీసుల ఎదుట లొంగిపోవాలని కోరారు. లేదంటే తన ఆగ్రహానికి గురికాక తప్పదంటూ ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా గట్టిగా హెచ్చరించారు. ఈ మేరకు ప్రజ్వల్ రేవణ్ణకు ఇదే నా హెచ్చరిక పేరుతో ఓ లేఖను కూడా పోస్టుకు జతచేశారు. నా సహనాన్ని పరీక్షించొద్దు. ఎక్కడున్న భారత్‌కు తిరిగి రావాలి. పోలీసుల ఎదుట లొంగిపోయి చట్టపరమైన విచారణను ఎదుర్కొవాల్సిందిగా ప్రజ్వల్‌ను హెచ్చరిస్తున్నాను. లేదంటే నా ఆగ్రహానికి గురికావాల్సి ఉంటుంది అని దేవెగౌడ ఎక్స్‌లో పేర్కొన్నారు. మే 18న స్థానిక ఆలయానికి వెళ్లినప్పుడు ప్రజ్వల్ రేవణ్ణ గురించి మీడియాతో మాట్లాడినట్లు దేవెగౌడ తన లేఖలో పేర్కొన్నారు. ప్రజ్వల్ చేసిన పని తనకు, తన కుటుంబానికి, సహచరులను, స్నేహితులను, పార్టీ కార్యకర్తలను షాక్‌కు గురిచేసినట్లు చెప్పారు. దాన్నుంచి కోలుకోవడానికి కొంత సమయం పట్టిందన్నారు. అతని ఫారెన్ ట్రిప్‌కు సంబంధించి సమాచారం తనకు పూర్తిగా తెలియదని దేవెగౌడ పేర్కొన్నారు. ఏది ఏమైనా వెంటనే భారత్‌కు తిరిగి రావాలని పోలీసుల ఎదుట లొంగిపోవాలన్నారు. ఇది విజప్తి కాదు, ఇది ప్రజ్వల్‌కు తాను చేస్తున్న హెచ్చరిక అని లేఖలో పేర్కొన్నారు. ఏప్రిల్ 26న జరిగిన కర్ణాటక లోక్‌సభ ఎన్నికల తొలి దశకు ముందు ప్రజ్వల్‌పై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఆ తర్వాత అతను విదేశాలకు పారిపోయాడు. దీంతో పోలీసులు ప్రజ్వల్‌పై అరెస్ట్ వారెంట్ కూడా జారీ చేశారు. దీంతో వారం రోజుల్లో భారత్‌కు వస్తానని ప్రజ్వల్ ఎక్స్ వేదికగా స్పందించారు. అయితే ఇప్పటివరకు భారత్‌కు రాలేదు. దీంతో ప్రజ్వల్ దౌత్య పాస్‌పోర్ట్‌ను రద్దు చేయాలని కర్ణాటక ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. లైంగిక ఆరోపణల కేసులో ప్రజ్వల్ రేవణ్ణపై ఇప్పటికే న్యాయస్థానం అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఈ క్రమంలో వెంటనే అతడి దౌత్య పాస్‌పోర్టును రద్దు చేయాలని విజప్తి చేసింది. మరోవైపు కుమారస్వామి సైతం ప్రజ్వల్‌కు ఇటీవలే కీలక విజప్తి చేశారు. తనపై హెచ్‌డి దేవెగౌడపై ఏ మాత్రం గౌరవం ఉన్నా 48 గంటల్లో స్వదేశానికి వచ్చి సిట్ ఎదుట లొంగిపోవాలని కోరారు. ఎక్కడున్నా భారత్‌కు తిరిగి వచ్చి విచారణకు హాజరుకావాలని అభ్యర్థిస్తున్నాను. ఏ తప్పు చేయకపోతే ఎందుకు భయపడుతున్నావ్? ఎన్ని రోజులు దొంగా పోలీస్ ఆట ఆడుతావు? విదేశం నుంచి వచ్చి విచారణకు సహకరించు అని విజప్తి చేశారు.

## కేజ్రీవాల్ తల్లి దండ్రులను ప్రశ్నించనున్న పోలీసులు



### స్వాతి మలివాల్ ఘటన

**న్యూఢిల్లీ, మే 23:** ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలివాల్‌పై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సహాయకుడు బిభవ్‌కుమార్ దాడి వ్యవహారం దేశ రాజధాని రాజకీయాలను కుదిపేస్తోంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. సిఎం నివాసంలోనే తనపై దాడి జరిగినట్లు ఎంపి ఫిర్యాదు చేయడంతో అక్కడి సిసిటివి దృశ్యాలను పరిశీలిస్తున్నారు. ఇదే సమయంలో కేజ్రీవాల్ తల్లిదండ్రులను కూడా పోలీసులు ప్రశ్నించనున్నట్లు తెలుస్తోంది. అనారోగ్యంతో బాధపడుతున్న తమ వృద్ధ తల్లిదండ్రులను విచారించేందుకు ఢిల్లీ పోలీసులు సిద్ధమయ్యారంటూ సిఎం నిన్న రాత్రి ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

ఈ క్రమంలోనే గురువారం ఉదయం సివిల్ లైన్స్‌లోని కేజ్రీవాల్ అధికారికి నివాసానికి పోలీసులు రానున్నట్లు ఆప్ వర్గాలు వెల్లడించాయి. సిఎం తల్లిదండ్రులతో పాటు ఆయన సతీమణి సునీత నుంచి వాంగ్మూలం తీసుకోనున్నట్లు తెలిపాయి. అయితే సిఎం తల్లి దండ్రులను నేడు ప్రశ్నించబోమని పోలీసులు చెప్పినట్లు తెలుస్తోంది. స్వాతి మలివాల్‌పై దాడి ఘటనపై కేజ్రీవాల్ నిన్న తొలిసారిగా స్పందించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుగుతుందని ఆశిస్తున్నా. న్యాయం జరగాలి. ఈ కేసులో రెండు కోణాలు ఉన్నాయి.

ఇరువక్షాల వైపు నిష్పక్షపాతంగా విచారణ జరిపినప్పుడే సరైన న్యాయం అందుతుంది. ప్రస్తుతం ఈ అంశం న్యాయస్థానం పరిధిలో ఉన్నందున ఏమీ మాట్లాడలేను అని ఆయన తెలిపారు. మరోవైపు, తనపై ఉద్దేశపూర్వకంగానే ఆప్ నేతలు ఆరోపణలు చేస్తున్నారని స్వాతి దుయ్యబట్టారు. తన వ్యక్తిగత ఫొటోలు లీక్ చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

### భారత్‌లో బంగ్లా ఎంపి హత్య ఘటన

## సిసిటివి దృశ్యాల్లో రికార్డయిన బ్యాగులే కీలకం!



**కోల్‌కతా, మే 23:** భారత్‌కు వచ్చిన బంగ్లాదేశ్ పార్లమెంట్ సభ్యుడు మహ్మద్ అన్వర్ ఉల్ అజీమ్ దారుణ హత్యకు గురైనట్లు ఆ దేశ ప్రభుత్వం వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆయన అదృశ్యమై రోజులు గడుస్తున్నా ఇంతవరకు మృతదేహం లభ్యం కాలేదు. అయితే దర్యాప్తులో భాగంగా పలు కీలక విషయాలు వెల్లడవుతున్నాయి. బిధాన్‌నగర్, బైరక్‌పుర్ పోలీస్ బృందాలు, కేంద్ర ప్రభుత్వ బలగాలు, స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందాలు ఎంపి అదృశ్యం కేసు దర్యాప్తులో భాగమయ్యాయి. ఈ క్రమంలో వారు కోల్‌కతాలోని టౌన్‌హాల్‌కు చేరుకోగా అక్కడ రక్తపు మరకలు కనిపించాయి. కానీ, మృతదేహం ఆచూకీ మాత్రం దొరకలేదు. సమీపంలోని సిసిటివి దృశ్యాల్లో మే 13న ఆ నివాస సముదాయంలోకి అన్వర్‌తోపాటు ఇద్దరు పురుషులు, ఒక మహిళ ప్రవేశించారు. మే 13, మే 15న ఆ ముగ్గురు వేర్వేరు సమయాల్లో బయటకు వెళ్లిపోయారు. కానీ ఎంపి బయటకు వెళ్లినట్లు ఎక్కడా రికార్డు కాలేదని పోలీసులు తెలిపారు. వారిలో ఇద్దరు పెద్ద బ్యాగుల్ని వెంట తీసుకెళ్లడం కనిపించిందని చెప్పారు. వాటిల్లో ఏమున్నాయో తెలియాల్సి ఉంది. ఇదిలా ఉంటే బంగ్లాదేశ్ నుంచి వచ్చిన మహ్మద్ అన్వర్ మే 12న కోల్‌కతా శివారులో ఉన్న తన స్నేహితుడు గోపాల్ బిశ్వాస్ నివాసంలో బస చేశారు. బిశ్వాస్ వెల్లడించిన వివరాల ప్రకారం ఢిల్లీకి వెళ్లనున్నట్లు మే 13న అన్వర్ తనకు ఒక సందేశం పంపారన్నారు.

తాను ఢిల్లీకి చేరుకున్నానని, విఐపిలతో ఉండటంతో మాట్లాడటం కుదరదని మే 15న మరో మెసేజ్ చేసినట్లు చెప్పారు. ఆ నేత కుమార్తె ముమ్తారిమ్ ఫిర్దౌస్‌తో పాటు ఆయన వ్యక్తిగత సహాయకుడికి ఇలాంటి సందేశాలే వచ్చాయన్నారు. మే 16న ఎంపి ఫోన్ నుంచి పిఎకు కాల్ వచ్చింది. ఆ సమయంలో లిఫ్ట్ చేయలేకపోవడంతో వెంటనే కాల్ బ్యాక్ చేశారు. కానీ అవతలివైపు నుంచి ఎలాంటి స్పందన రాలేదు. మే 17న అన్వర్ కుమార్తె నాకు ఫోన్ చేసింది. తర్వాత నేను ఫిర్యాదు చేశాను బిశ్వాస్ తెలిపారు. ఇక ఈ ఘటనలో ఢాకా మెట్రోపాలిటన్ పోలీసులు ముగ్గురుని అరెస్టు చేశారు. వారు మహ్మద్‌తో పాటు భారత్‌కు వచ్చి ఉంటారని, హత్య తర్వాత తిరిగి బంగ్లాకు వచ్చేసి ఉంటారని ప్రాథమికంగా అంచనా వేశారు. ఎంపి మర్డర్ మిస్టరీలో మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. బెంగాల్ సిఐడి ప్రాథమిక దర్యాప్తు ప్రకారం ఈ హత్యకు ముందే ప్రణాళిక రచించారు. ఇందుకోసం ఆయన పాత స్నేహితుడు సుమారు రూ.5 కోట్లు వెచ్చించారు అని అధికారులు తెలిపారు. ఆ మిత్రుడు అమెరికా పౌరుడని, కోల్‌కతాలో ఒక ఫ్లాట్ ఉందని చెప్పారు. ఆ ఇంటిని ఫొరెన్సిక్ బృందం పరిశీలిస్తోందని చెప్పారు.

# మహిళా సైనికులపై చిత్రహింసలు



## వెలుగులోకి హమాస్ ఉగ్రవాదుల క్రూరత్వం!

**జెరుసలేం, మే 23 :** గతేదాడి అక్టోబరులో ఇజ్రాయెల్‌పై హమాస్ ఉగ్రవాదులు చేసిన దాడి తీవ్ర యుద్ధానికి దారితీసింది. అనేకమంది ఇజ్రాయెల్ పౌరులను బందీలుగా చేసుకున్న ఉగ్రవాదులు.. వారిని చిత్రహింసలకు గురిచేసి ప్రాణాలు తీస్తున్నారు. ఈ క్రమంలో ఐదుగురు మహిళా సైనికులను నిర్బంధించి, చిత్రహింసలు పెట్టిన మరికొన్ని విడియోలు తాజాగా బయటకు వచ్చాయి. ఈ దారుణ పరిస్థితులకు సంబంధించిన విడియోలను బాధిత కుటుంబాలు విడుదల చేసినట్లు సమాచారం. దీనిపై ప్రధాని నెతన్యాహు స్పందిస్తూ.. హమాస్ అంతం తప్పదని మరోసారి హెచ్చరించారు.

హమాస్ ఉగ్రవాదులు మొత్తం 250 మందిని బందీలుగా చేసుకోగా.. అందులో ఏడుగురు మహిళా సైనికులు ఉన్నారు. వారిలో ఒకరిని గాజాలో గ్రౌండ్ ఆపరేషన్ ఇజ్రాయెల్ ఆర్మీ రక్షించింది. మరో మహిళ మాత్రం ఉగ్రవాదుల నిర్బంధంలోనే చనిపోయారు. తాజాగా ఐదుగురు ఉన్న విడియో బయటకు వచ్చింది. తమ పిల్లలు కనిపించడంతో బాధిత కుటుంబాలు ఊపిరి పీల్చుకున్నాయి. కానీ, వారు తీవ్ర గాయాలతో కనిపించడం కలిచివేసింది. ముఖాలు తీవ్ర రక్తస్రావం కావడం, అందులో కొందరు నడవలేని స్థితిలో ఉన్నారు. చేతులు, కాళ్లు, కట్టేసి లాక్కెళుతున్న దృశ్యాలు భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. తుపాకులతో శబ్దం చేస్తూ.. వారిని జీపులోకి ఎక్కిస్తున్నట్లు కనిపించడం సంబంధీకులను తీవ్ర కలవరపాటుకు గురిచేస్తోంది. తాజా పరిణామాలపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పందించారు. ఆ విడియోలు తనను షాక్‌కు గురిచేశాయన్నారు. వారిని స్వదేశానికి తీసుకువచ్చేందుకు శాయశక్తులా కృషి చేస్తామన్నారు. వారి క్రూరత్వం చూస్తుంటే హమాస్‌ను అంతం చేయాలనే తన సంకల్పాన్ని మరింత బలోపేతం చేస్తోందన్నారు. అయితే, ఈ విడియో ఎప్పటిది. వారు ఇంకా బందీలుగానే ఉన్నారా, లేదా? అనే విషయంపై స్పష్టత లేదు. వీటిపై అటు హమాస్ కూడా స్పందించింది.

అటువంటి ఆపరేషన్ చేసినప్పుడు స్వల్ప గాయాలు సహజమేనని వెల్లడించింది. వారిపై ఎటువంటి భౌతిక దాడికి పాల్పడలేదని పేర్కొంది. ఈ నేపథ్యంలో సమయం వృథా చేయొద్దని.. తక్షణమే హమాస్‌తో చర్చలు జరపాలని ప్రధాని బెంజమిన్ నెతన్యాహును బాధిత కుటుంబాలు వేడుకున్నాయి. ఆలస్యం చేస్తే వారు బతికుండే అవకాశం తక్కువని ఆందోళన వ్యక్తం చేశాయి.

# 'పోల్' పదనిసలు



గురువారం న్యూఢిల్లీలో రాహుల్‌గాంధీ బహిరంగసభ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల భారీ ప్రదర్శన దృశ్యం

## మోడీ చేస్తున్న సేవలు 22 మందికే: రాహుల్



**న్యూఢిల్లీ, మే 23:** దేవుడు పంపిస్తే దేశ ప్రజలసేవ కోసం వచ్చానని చెపుతున్న మోడీ దేశంలోకేవలం 22 మందికోసం మాత్రమే పనిచేస్తున్నారని, నిరుపేదల సంక్షేమానికి ప్రధాని మోడీచేసిందేమీ లేదని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ విమర్శించారు. తాను జన్మతహా వచ్చినవాడిని కాదని, భగవంతుని ఆశీస్సులతో దేశప్రజల సేవకు వచ్చానని, ఆభగవంతుడే తనకు ఆశక్తిని ప్రసాదించాడని చెప్పే ప్రధాని ఆదాని, అంబాని శ్రేయస్సుకోసం మాత్రమే ఎక్కువ ప్రాధాన్యతనిస్తారని మండిపడ్డారు. వారు కోరితేచాలు అన్ని ప్రభుత్వ ఆస్తులుఅంటే రైల్వేలు, ఓడరేవులు, ఎయిర్‌పోర్టులు అన్నీ ఇచ్చేస్తారని, అదేసమయంలో నిరుపేదలు రుణమాఫీకోరినా, రోడ్లు, ఆసుపత్రులు, విద్యావసరులు పెంచాలనికోరినా నరేంద్రమోడీ కనీసం స్పందించరని దుయ్యబట్టారు. తూర్పుఢిల్లీ నియోజకవర్గ అభ్యర్థి కన్హయ్యకుమార్‌కు మద్దతుగా దిల్‌షాద్ గార్డెన్‌లో నిర్వహించినసభలో ఆయన మాట్లాడారు. బిజెపి నిరంతరం రాజ్యాంగాన్ని మార్చాలనే చూస్తోందని రాజ్యాంగప్రతులను చించివేసి పక్కనపడేసేందుకు బిజెపి తహతహలాడుతోందన్నారు. ఈసారి లోక్‌సభ ఎన్నికలు రాజ్యాంగపరిరక్షణకోసమే జరుగుతున్నాయన్నారు. బిజెపి నాయకులు ఎప్పుడూ కూడా రాజ్యాంగం అన్నా, జాతీయ పతాకం అన్నా ఇష్టపడరని అందువల్లనే వారు ఈరెండింటినీ సమూలంగా మార్చివేసే కుట్రలతో ఉన్నారన్నారు. ఈ ఎన్నికలు భారత రాజ్యాంగపరిరక్షణకోసం జరుగుతున్న ఎన్నికలని, రాజ్యాంగం అంటే కేవలం ఒక పుస్తకం కాదని, వేలాది సంవత్సరాల సైద్ధాంతిక వారసత్వ పీఠిక అని అన్నారు. గాంధీ, అంబేద్కర్, నెహ్రూజీల ఆధ్వర్యంలో వెలువడిన రాజ్యాంగం మార్చాలనుకోవడం ఎవ్వరివల్లకాదన్నారు. మార్చాలని, లేదా రద్దుచేయాలని ప్రయత్నించినా దేశంలో కోట్లాదిమంది ప్రజల ఆగ్రహాన్ని బిజెపి చవిచూస్తుందని హెచ్చరించారు. ఆరోవిడత ఎన్నికలకు గురువారంతో ప్రచారం సమాప్తం అయింది. ఢిల్లీఎన్నికలు ఈనెల 25వ తేదీ పోలింగ్ జరుగుతుంది. ఓట్లలెక్కింపు జూన్4వ తేదీ జరుగుతుంది. ఫలితాలు వరుసవెంబడి వెల్లడి అవుతాయి.

## ఒకే వ్యక్తికోసం పనిచేసిన మోడీ సర్కార్: మనీష్ తివారి



**చండీగఢ్, మే 23:** గత పదేళ్లలో బిజెపి ప్రభుత్వం కేవలం ఒకే ఒక వ్యక్తి కోసం పనిచేసిందని కాంగ్రెస్ సీనియర్ నేత, ఆ పార్టీ చండీగఢ్ అభ్యర్థి మనీష్ తివారీ ఆరోపించారు. దేశంలోని 140 కోట్ల మంది ప్రజల బాగు కోసం పనిచేసే ప్రభుత్వం రావాలని తాము కోరుకుంటున్నామని చెప్పారు. తన లోక్‌సభ నియోజకవర్గంలో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న తివారీ గురువారం మీడియాతో మాట్లాడారు. దేశ ప్రజలందరి కోసం పనిచేసే ప్రభుత్వాన్ని రాహుల్ గాంధీ కోరుకుంటున్నారని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల అనంతరం కేంద్రంలో విపక్ష ఇండియా కూటమి అధికార పగ్గాలు చేపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మోడీ సర్కార్ పట్ల ప్రజల్లో వ్యతిరేకత నెలకొందని ఆయన అన్నారు.

## నయవంచనతో బీహార్‌ను నట్టేట ముంచారు


### మోడీపై ఆర్జేడి అభ్యర్థి మిసా భారతి ఫైర్




**పాట్నా, మే 23:** ప్రధాని నరేంద్ర మోడీ నయవంచనతో బీహార్‌ను నట్టేట ముంచారని పాటలీపుత్ర లోక్‌సభ నియోజకవర్గ ఆర్జేడీ అభ్యర్థి మిసా భారతి ఆరోపించారు. మోడీ పాటలీపుత్ర రావడం స్వాగతిస్తున్నామని, ఆయన రాకతో ఆపార్టీకి రావాల్సిన మరో 5,000 నుంచి 10,000 ఓట్లు రాకుండా పోతాయని అన్నారు. బీహార్‌కు ప్రత్యేక రాష్ట్ర హోదా, ప్రత్యేక ప్యాకేజ్ ప్రకటిస్తామని కాషాయ పాలకులు ఊదరగొట్టి ఉసూరుమనిపించారని చెప్పారు. బీహార్‌లో యువతకు ఉపాధి పేరిట పలు కర్మాగారాలు ప్రారంభిస్తామని గొప్పలు చెప్పారని గుర్తుచేశారు. తేజస్వి యాదవ్ యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకువచ్చారని అన్నారు. 17 ఏళ్లుగా సాధ్యం కాని పనులను తేజస్వియాదవ్ 17 నెలల్లో సాధించారని చెప్పారు. తేజస్వి యాదవ్ కేవలం ఏడాదిన్నరలోనే 5 లక్షల ఉద్యోగాలను యువతకు అందించారని గుర్తుచేశారు. తేజస్వి యాదవ్ చేపట్టిన పనులతో ప్రజల్లో ఆయన పట్ల విశ్వాసం, నిలకడ ఉందని వెల్లడవుతోందని ఆమె చెప్పుకొచ్చారు.

## బిజెపి లోగోతో బెంగాల్ గవర్నర్ ప్రచారం

### ఎన్నికల సంఘానికి టిఎంసి ఫిర్యాదు



**కోల్‌కత్తా, మే 23:** రాష్ట్రగవర్నర్ ఆనంద్‌బోస్ రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉంటూ బిజెపి గుర్తును ధరించి ఆపార్టీకి ప్రచారంచేసారని తృణమూల్ కాంగ్రెస్ ఎన్నికల సంఘానికి ఫిర్యాదులుచేసింది. సిఇఒకు ఇచ్చిన ఫిర్యాదులో గరవ్నర్ తన ఛాతిపై బిజెపి లోగోను ధరించి కోల్‌కత్తాలోని రామ్ టెంపుల్‌లోజరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారని ఆరోపించింది. గురువారం గవర్నర్ సివి ఆనాంద్‌బోస్ రామ్‌టెంపుల్‌లోజరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్నారని, పైగా బిజెపి లోగోను ధరించి మరీ ప్రచారానికి వచ్చారని అరోపించింది. గవర్నర్ వైఖరి అప్రజాస్వామికమని, రాజ్యాంగ విలువలను అతిక్రమించినట్లయిందని అంతేకాకుండా ఈవైఖరి స్వేచ్ఛాయుత నిష్పాక్షిక ఎన్నికలకు విఘాతం కలిగిస్తుందని ఆరోపించింది. గతంలోకూడా గవర్నర్లపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకున్న సందర్భాలున్నాయని 1993లో ఎన్నికల సంఘం హిమాచల్‌ప్రదేశ్ మాజీ గవర్నర్ గుల్షేర్ అహ్మద్‌పై చర్యలు తీసుకున్నదని ఎన్నికలసంఘం చర్యల తర్వాత అహ్మద్ తన పదవికిరాజీనామాచేసారని టిఎంసి గుర్తుచేసింది. ఇటీవలే 2019లో రాజస్థాన్ గవర్నర్ కల్యాణ్‌సింగ్ నరేంద్రమోడీ ప్రధానిగా మళ్లీ ఎన్నికవుతారనిచేసిన వ్యాఖ్యలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు వెళ్లాయని, అలాగే రాష్ట్రపతికి కూడా ఫిర్యాదులుచేసారని గుర్తుచేసారు. ఇపుడు గవర్నర్‌కూడా నియమావళిని అతిక్రమించినందున క్రమశిక్షణ చర్యలుచేపట్టాలని కోరింది. గవర్నర్‌ను రాష్ట్రపతి నియామకం చేస్తారని, అంతేకాని కేంద్రంలో ఉన్న ప్రభుత్వ సిద్ధాంతాలు, రాజకీయ వ్యూహాలకు ప్రతినిధి కాదని టిఎంసి వెల్లడించింది. ఎన్నికలప్రక్రియలో జోక్యంచేసుకోకుండా ఆనంద్‌బోస్‌ను కట్టడిచేయాలని టిఎంసి డిమాండ్‌చేసింది.

# పౌర సరఫరాల శాఖ ఆరువేల కోట్ల అప్పు తొలి త్రైమాసికంలో తీర్చాం

### ధాన్యం కొనుగోలు డబ్బు మూడు రోజుల్లోనే చెల్లిస్తున్నాం

### తడి, పొడి ధాన్యం ట్యాగ్ చేసిన మిల్లులకు వేగంగా బదలీ చేస్తున్నాం

### పౌర సరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** సివిల్ సప్లయ్ శాఖకు చెందిన ఆరువేల కోట్ల అప్పును తొలి త్రైమాసికంలోనే తీర్చినామని మరోవైపు యాసంగి పంటను రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా వెంటవెంటనే సేకరణ చేస్తున్నామని పౌరసరఫరాలశాఖ కమీషనర్ డిఎస్ చౌహాన్ అన్నారు, గురువారం ఎర్రమంజిల్ పౌరసరఫరాల కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ళ కోసం మార్చి రెండో వారం నుంచి రాష్ట్రవాప్యంగా 7241కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం సేకరణ చేశామని గతంలో ఏప్రిల్ 1 వరకు కూడా కొనుగోలు కేంద్రాలు తెరిచేవారు కాదని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రంలో 83 శాతం ధాన్యం రైతుల నుంచి సేకరించామని ఆరైతులందరికి కూడా మూడురోజుల్లోగానే డబ్బులు కూడా చెల్లించడం జరిగిందిని ఆయన చెప్పారు. రైతులకు ఫోన్ చేసి కూడా ధాన్యం అమ్మిన మేరకు డబ్బులు వస్తున్నాయా ఎవరైనా మధ్యలో దళారులు సొమ్మును తగ్గించుకొని ఇస్తున్నారా అని కూడా ఫోన్ చేసి సంప్రదించానని రైతులు కూడా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం గన్నారం గ్రామానికి చెందిన పల్లా సందీప్‌కు నేను స్వయంగా ఫోన్‌చేసి వివరాలు తెలుసుకు న్నానని ఆయన తెలిపారు. సందీప్ మాట్లాడుతూ తనకు విక్రయించిన రెండురోజుల్లోనే మొత్తం డబ్బులు వేశారని ఏలాంటి "కడ్తా" కూడా కోతలు పెట్టి వసూలు చేయలేదని సంతోషం వ్యక్తంచేశారని డిఎస్‌చౌహాన్ స్వోత్కర్షలు చెప్పుకు న్నారు. అంతేకాదు సుమారు 78 కొనుగోలు కేంద్రాలను రాష్ట్రవ్యాప్తంగా ఆకస్మికంగా తనిఖీ చేసి కొనుగోలు తీరును కూడా ప్రత్యక్షంగా పర్యవేక్షించానని ఆయన తెలిపారు. రాష్ట్రంలో యాసంగి ధాన్యం కొనుగోళ్ళు వేగవంతంగా జరుగుతున్నాయని పౌరసరఫరాలశాఖ కమీషనర్ డిఎస్ చౌహన్ స్పష్టం చేశారు. ప్రైవేట్ భూముల్లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు అద్దెలు రైతులనుంచి వసూలు చేస్తున్న విషయం కొమరవెల్లి కొనుగోలు కేంద్రం తనిఖీ వెళ్ళినప్పుడు తెలియగానే వెంటనే ఇక రైతుపై అలాంటి భారం వేయకుండా సివిల్‌స్లయ్‌శాఖ నుంచి అద్దెలు చెల్లించాలని సిద్దిపేట కలెక్టర్‌కు ఆదేశాలు కూడా జారీచేశామని ఆయన తెలిపారు. ప్రతికూల వాతావర్ణం కాలంగా పొడి, తడి ధాన్యంను వెంటనే కొనుగోలు కేంద్రాల నుంచి ట్యాగ్ చేసిన రైస్‌మిల్లులకు బదలీ చేస్తున్నామని చౌహాన్ వివరించారు. ప్రతికూల వాతావర్ణంలో నష్టపోయిన రైతు నుంచి మద్దతు ధరకు వరి ధాన్యం సేకరణ చేస్తున్నామని చౌహాన్ తెలిపారు. ప్రతికూల వాతావరణంలో రైతుల ధాన్యం తడవకుండా ఉండేందుకు టార్పాలిన్‌లు, డ్రయ్యర్లు, ప్యాడీ క్లీనర్లు అందుబాటులో ఉంచామని ఇంకా ఎక్కడైనా కొరత వుంటే వెంటనే సమకూర్చు కోవాలని సివిల్‌సప్లయ్ డిఎస్‌వోలు, సివిల్‌సప్లయ్ డిఎంలు, అదనపు కలెక్టర్‌లు, కలెక్టర్లకు కూడా ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. తెలంగాణ బియ్యానికి ఒక బ్రాండ్ ఉందని దానిని నిలబెట్టుకోవడానికి రైతులు కూడా సగటు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని డిఎస్ చౌహాన్ కోరారు. ఎక్కడైనా ఒకటి రెండు చోట్ల పొరపాట్లు జరిగితే జరగవొచ్చు కానీ రైతుల మనోభావాలు దెబ్బతినేలా తప్పుడు ప్రచారం జరగడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.



పార్వతి బ్యారేజీని పరిశీలిస్తున్న అధికారులు

# పార్వతి బ్యారేజీని పరిశీలించిన సిడబ్ల్యుసిఆర్‌ఎ బృందం

### కుంగిన గడ్డర్లను తనిఖీ చేసిన అధికారులు

**మంథని - ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మంథని మండలం సిరి పురం వద్ద నిర్మించిన పార్వతి బ్యారేజీ, సరస్వతి పంప్‌హౌజ్‌ను గురువారం సెంట్రల్ వాటర్ పవర్ రీసెర్చ్ నిపుణులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు పార్వతిబ్యారేజీ కిందకు వెళ్లి గేట్ల కింద ఉన్న గిడ్డర్లను తనిఖీ చేశారు. అదేవిదంగా పంప్‌హౌజ్‌లో మిషనరీల పనితీరును పరిశీలించారు. బ్యారేజీలోని రెండు గేట్ల వద్ద గిడ్డర్ల దెబ్బతిన్న విషయాన్ని వారు గమనించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారులతో పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సెంట్రల్ వాటర్ పవర్ రీసెర్చ్ జియో టెక్నికల్ నిపుణులు జెఎస్‌డబ్ల్యూ పార్కర్, జియోఫిజికల్‌నిపుణులు డాక్టర్ ధనంజయ్ నాయుడు, డాక్టర్ ప్రకాశ్ పాలయ్ పరిశీలించారు. ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందించనున్నట్లు వారు తెలిపారు. వీరివెంట ప్రాజెక్టు అధికారులు ఉన్నారు.

# టీమ్‌గా మంత్రులు, కెప్టెన్‌గా రేవంత్

### ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వైట్ పేపర్‌లాంటి వాడు

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** తెలంగాణ మంత్రులు అంతా కలసికట్టుగా ఉన్నారని నేతల్లో ఎలాంటి విభేదాలు లేవని కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. గురువారం గాంధీభవన్ లో టిపిసిసి వర్కింగ్ ప్రెసి డెంట్ జగ్గారెడ్డి తన అనుచ రులైన మెట్టు సాయి కుమార్, గజ్జి భాస్కర్, దయాకర్, లింగం యాదవ్‌లతో కలిసి మీడియా సమావేశంలో మాట్లా డుతూ తమ కెప్టెన్ సిఎం రేవంత్‌రెడ్డి అని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మంత్రులు అంతా టీమ్‌వర్క్ ప్రజల కోసం చేస్తున్నదని జగ్గారెడ్డి వివరించారు. రేవంత్‌రెడ్డి ఐదేళ్ళు ముఖ్యమంత్రిగా కొనసాగుతారని అందులో సందేహాలు ఎవరికీ లేదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమీ లేదని తేల్చి చెప్పారు,.కొందరు కావాలనే ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. బిజెపిఎల్‌పి నేత మహేశ్వర్‌రెడ్డి బట్టకాల్చి ఉత్తమ్‌మీద వేస్తున్నారడని తూర్పు జయప్రకాశ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఉత్తమ్‌కుమార్ రెడ్డి వైట్ పేపర్ లాంటి వ్యక్తి ఆయనపై ఇంక్ చల్లకండి అని బిజెపిఎల్‌పి నేత మహేశ్వర్‌రెడ్డికి జగ్గారెడ్డి హితవు చెప్పారు. బిజెపి ఎల్‌పి నేత అయినా తగిన గుర్తింపు రావడంలేదని ఆరోపణలు చేస్తున్నారు ఒకవేళ మీ వద్ద ఆధారాలు ఉంటే మీడియా ముందు పెట్టు అని సవాల్ చేశారు. ఉత్తమ్‌ను ఇరుకున పెడితే నీకు వచ్చే ప్రయోజనం ఏంటని మహే శ్వర్‌రెడ్డిని జగ్గారెడ్డి ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలులో తెలంగాణ ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకొం టున్నది మహేశ్‌రెడ్డి సైలెంట్‌గా ఉండు అని ఆయన అన్నారు. అధికారపార్టీల మీద ప్రతిపక్షాలు బురదజల్లడం సహజమే అని అన్నారు. రైతులు రైస్‌మిల్లర్లు ఇబ్బంది పడొద్దని నష్టపోవద్దని కాంగ్రెస్ భావిస్తోంది అని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక వర్షాలు పడి ధాన్యం తడిసింది వాటిని ప్రభుత్వం కొంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. కాంగ్రెస్‌పార్టీ ప్రజలపక్షపాతి అని అన్నారు.

# ఎడ్ సెట్-2024 పరీక్షకు 87 శాతం హాజరు

### 33,879 మంది దరఖాస్తు.. 29,463 మంది..

### 79 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో 2 సంవత్సరాల బీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్-2024 పరీక్ష గురువారం ప్రశాంతంగా జరిఇంది. పరీక్షకి 87 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఎడ్ సెట్ పరీక్షను తెలంగాణతోపాటు.. ఆంధ్రప్రదేశ్‌లోనూ నిర్వహించారు. పరీక్షకి రెండు రాష్ట్రాల నుంచి 33,879 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 29,463 పరీక్షకి హాజరయ్యారని ఎడ్ సెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ మృణాళిని ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీలో విజయవాడ, కర్నూల్ నగరాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి సెషన్‌ను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించారు. మొదటి సెషన్‌కి 16,321 మంది కేటాయించగా వారిలో14,633 మంది పరీక్షకి హాజరయ్యారు. ఉదయం సెషన్‌లో 86 శాతం మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. రెండో సెషన్‌ను మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు నిర్వహించారు. రెండో సెషన్‌కి 16,950 మందిని కేటాయించగా.. వారిలో 14,830 మంది హాజరయ్యారు. రెండో సెషన్‌కి 87.49 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఓవరాల్‌గా ఎడ్‌సెట్-2024కి 33,879 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 29,463 మంది పరీక్షకి హాజరయ్యారు. పరీక్షకి దరఖాస్తు చేసుకున్న వారిలో 87 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఎడ్ సెట్-2024 పరీక్షని మహాత్మాగాంధీ యూనివర్సిటీ నిర్వహించింది. పరీక్షకి సంబంధించిన ప్రశ్నాపత్రం సెట్‌ను ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఇన్‌చార్జ్ వీసీ నవీన్ మిత్తల్, ఎడ్‌సెట్-2024 ఛైర్మన్, మహాత్మాగాంధీ వర్సిటీ మాజీ వీసీ ప్రొఫెసర్ సీహెచ్ గోపాల్‌రెడ్డి, కన్వీనర్ ప్రొఫెసర్ మృణాళిని, కోఆర్డినేటర్ డాక్టర్ పి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సోనియాను విమర్శిస్తే హరీశ్‌కు తగిన బుద్ధి చెబుతాం

### తెలంగాణ వ్యతిరేకులకు విందులు ఏర్పాటు చేసిన కెసిఆర్ ఫ్యామిలీ

### మహేశ్వర్‌రెడ్డి ఆరోపణలు ఆధారరహితం : పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** తెలంగాణ దేవత సోనియాగాంధీని మాజీ మంత్రి హరీశ్‌రావు మిమర్శిస్తే చూస్తూ ఉర్కోమని తగిన బుద్ది చెబుతామని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి హెచ్చరించారు. గాంధీభవన్‌లో మీడియాతో గురువారం ఆయన మాట్లాడుతూ సోనియాగాంధీ లేనిదే తెలంగాణ రాలేదని కుటుంబ సమేతంగా సోనియాగాంధీ నివాసానికి వెళ్లి ఆమె కాళ్లు మొక్కిన మీరు సోనియాగాంధీని దశాబ్ది ఉత్స వాలకు ఎలా ఆహ్వానిస్తారని హరీశ్‌రావు అనడం బాధాకరమని ఆయన అన్నారు. సోనియాగాంధీని దశాబ్ది ఉత్సవాలకు పిలవడానికి హోదా కావాలా హరీశ్‌రావు అని ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసి పోయారు జీతాలు ఇవ్వలేని స్థితికి రాష్ట్రాన్ని తీసుకొచ్చారని ఆయన దుయ్య బట్టారు. తెలంగాణ వ్యతిరేకులతో మీరు విందు బోజనాలు చేయడంలో లేని తప్పు సోనియా గాంధీ రాకలో ఉందా అని ఆయన ప్రశ్నించారు. బిజెపి వాళ్లు ముఖ్యంగా సుష్మాస్వరాజ్ కూడా తెలంగాణ విషయంలో సోనియాగాంధీని పొగిడేవారని ఆయన గుర్తుచేశారు. బిజెపి ఎల్‌పి నాయకుడు మహేశ్వర్‌రెడ్డి ఉనికి కోసం ఆరోపణలు చేస్తున్నారని ఇప్పటి వరకు ధాన్యం సేకరణ చేసిందే 30లక్షల మె.ట అయితే మహేశ్వర్‌రెడ్డి కోటి టన్నులని ఎలా నోటికి వచ్చిన సంఖ్య చెబుతున్నాడో ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు . రైతు వ్యతిరేక చట్టాలకు మద్దతు పలికిన బిఆర్‌ఎస్ సన్నబియ్యంకు బోనస్ ఇస్తామంటే విమర్శలు చేస్తుందని సన్నబియ్యంతో బోనస్ ప్రారంభిస్తామని తెలిపామని ఎక్కడ దొడ్డు వడ్లకు బోనస్ ఇవ్వమని చెప్పలేదని అన్నారు.



గాంధీభవన్‌లో గురువారం మీడియాతో మాట్లాడుతున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

# కన్హయ్య కుమార్ కోసం ఎమ్మెల్సీ వెంకట్ ఢిల్లీలో ప్రచారం

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** ఢిల్లీ నార్త్ ఈస్ట్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కన్హయ్యకుమార్ కోసం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ గురువారం ఢిల్లీ పురవీధుల్లో ప్రచారం చేశారు. ఢిల్లీ నార్త్ ఈస్ట్ పార్లమెంట్‌లోని ఇరుకైన గల్లీలలో ఆయన తిరిగి ప్రచారంచేశారు. పేదలు అత్యధికంగా నివసించే మురికి వాడలలో ప్రజాసమస్యలు తొలగాలంటే కన్హయ్యకుమార్‌కు ఓటు వేయాలని మహిళలను కలిసి వెంకట్ కోరారు. బల్మూరి వెంకట్ ప్రచారంలో యువతతో కలివిడిగా మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్‌పాలన రావాల్సిన ఆవశ్యకతను వివరించారు. అనంతరం రాహుల్‌గాంధీ సభ ప్రాంగణంలో ఎన్‌ఎస్‌యుఐ జాతీయ అధ్య క్షుడు వరుణ్‌చౌదరీ, జాతీయ ఇన్‌చార్జీ కన్హయ్య కుమార్‌తో ఆయన సమావేశమయ్యారు.

# చిత్రపురికాలనీ ప్లాట్ల కేటాయింపు అవకతవకలపై దర్యాప్తు ముమ్మరం

### త్వరలో మరిన్ని అరెస్టులు ఉంటాయంటున్న పోలీసులు

### వల్లభనేని అనిల్‌పై పిటి వారెంట్

**హైదరాబాద్ (గచ్చిబౌలి), మే 23, ప్రభాతవార్త:** మణికొండ చిత్రపురి కాలనీ ప్లాట్ల కేటాయింపు అవకతవకలపై రాయదుర్గం పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ కేసులో ఇప్పటికే తెలుగు చలన చిత్ర కార్మికుల సమాఖ్య అధ్యక్షుడు వల్లభనేని అనీల్‌కుమార్‌ను పోలీసులు అరెస్టు చేయగా, త్వరలో మరిన్ని అరెస్టులు ఉంటాయని పోలీసులు ప్రకటిస్తున్నారు. మరోవైపు అధ్యక్షుడు వల్లభనేని అనీల్ మీద రాయదుర్గం పోలీసులు రాజేంద్రనగర్ కోర్టులో పిటీ వారెంట్ దఖలు చేశారు. మణికొండలోని డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి చిత్రపురి కాలనీని తెలుగు సినీ పరిశ్రమలోని కార్మికుల కోసం ఏర్పాటు చేశారు. కాగా గతకొంత కాలంగా చిత్రపురి కాలనీలో ప్లాట్ల కేటాయింపులో అవకతవకలు చోటుచేసుకుంటున్నాయనే అరోపణలు వినిపించాయి. కొంతమంది అసోసియేషన్ సభ్యుల మీద పలువరు కోర్టుకు సైతం వెళ్లారు. కాగా చిత్రపురి కాలనీలో ప్లాట్ల కేటాయింపు కోసం డబ్బులు తీసుకొని ప్లాట్లు కేటాయించకపోగా, డబ్బు సైతం తిరిగి ఇవ్వలేదని పలువురు బాధితులు రాయదుర్గం పోలీసులను ఆశ్రయించారు. దీంతో కేసు నమోదు చేసుకున్న రాయదుర్గం పోలీసులు ప్లాట్ల కేటాయింపులో అవకతవకలకు బాధ్యుడిగా తెలుగు చలన చిత్ర కార్మికుల సమాఖ్య అధ్యక్షుడు వల్లభనేని అనీల్‌కుమార్‌ను బుధవారం అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అనీల్‌కుమార్‌తో పాటు కమిటీ సభ్యులు పరుచూరి వెంకటేశ్వరరావు, వినోద్ బాలా, చంద్రమధు, కాదాంబరి కిరణ్, మహానందరెడ్డిలతో పాటు చనిపోయిన మాజీ అధ్య క్షుడు కొమర వెంకటేష్‌ల మీద కేసు నమోదు చేశారు. ఈమేరకు రాయదుర్గం పోలీసులు ఈ కేసుపై సమగ్ర దర్యాప్తు చేపట్టారు. కాగా వల్లభనేని అనీల్ మీద మరో నాలుగు కేసులు నమోదు కాగా, బుధవారం ఓ కేసులో పోలీసులు అరెస్టు చేశారు. దీంతో రాయదుర్గం పోలీసులు అనీల్ మీద పిటీ వారెంట్ దాఖలు చేశారు. మరోవైపు చిత్రపురి కాలనీలో ప్లాట్ల కేటాయింపులు రద్దు, అక్రమ రిజిస్ట్రేషన్లు, కేటాయింపులో అవకతవకల మీద లోతుగా దర్యాప్తు చేపడుతున్న రాయదుర్గం పోలీసులు ఈ కేసులో మరికొంతమందిని అరెస్టు చేసే అవకాశం ఉందని తెలిపారు.

# 42 శాతానికి రిజర్వేషన్లు పెంచాకే 'స్థానిక' ఎన్నికలను నిర్వహించాలి

### బిసి రాజ్యాధికార సమితి రాష్ట సమావేశంలో డిమాండ్



సమావేశంలో పాల్గొన్న బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసుసురేశ్, విజిఆర్ నారగోపి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 23, ప్రభాతవార్త:** బీసీ రిజర్వేషన్‌లను 42శాతానికి పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ నాయకుల ముఖ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణించింది. గురువారం బాగ్‌లింగంపల్లిలోని సమితి కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఈ మేరకు పలు తీర్మాణాలను ఆమోదించారు. సమితి అధ్యక్షుడు దాసునురేశ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు తీర్మాణాలను ఆమోదించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను కాంగ్రెస్‌ప్రభుత్వం గౌరవించాలని, 42శాతం రిజర్వేషన్‌లను హామీని కాంగ్రెస్ నిలబెట్టుకోవాలని, రిజర్వేషన్‌ల పెంపులేని స్థానిక సంస్థల ఎన్నికలతో బీసీలకు తీవ్ర నష్టం ఉంటుందని సమావేశం అభిప్రాయపడింది. కులగణన లేకుండా స్థానిక సంస్థలను ఎన్నికలు నిర్వహిస్తే ప్రభుత్వానికి బీసీల వ్యతిరేకత తప్పదని హెచ్చరించింది. రిజర్వేషన్‌ల పెంపుకోసం బీసీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు పార్టీలకతీతంగా తమ గళాన్ని విప్పాలని సమావేశం డిమాండ్ చేసింది. ముఖ్యంగా వివిధ రాజకీయ పార్టీల అధిష్టానాలకు లేఖలు రాయాలని, బీసీల పక్షాన నిలవాలని, విస్మరిస్తే ప్రతిఘటన తప్పదని హెచ్చరించింది. దాసు సురేశ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం బీసీలకు తగిన రిజర్వేషన్ శాతాన్ని పెంచుతామన్న హామీతోనే బీసీలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మద్దతును అందించామన్నారు. బీసీ కార్పొరేషన్‌లు, ఫెడరేషన్‌లలో మృగ్యమైన బీసీ నాయకత్వాన్ని పునరుద్దరించుకోవడానికే బీసీలు కాంగ్రెస్ పక్షాన చేరారన్నారు. బహుజన సామాజికవేత్త వీజీఆర్ నారగోని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తానిచ్చిన హామీనే పరిగణలోకి తీసుకోకుండా పంచాయితీ ఎన్నికలను నిర్వహించే ప్రయత్నం చేస్తుందని, ఈ అంశంపై కాంగ్రెస్ అధిష్టానం వెంటనే స్పందించాలన్నారు. తెలంగాణలో సమగ్ర కులగణనకు అసెంబ్లీ సాక్షిగా ఆమోదం తెలిపినా ఆ ప్రక్రియ ఇంకా ఒక కొలిక్కి రాకపోవడం చూస్తే ప్రభుత్వ నిబద్ధత స్పష్టమవుతుందన్నారు. జాతీయ ఓబీసీనాయకురాలు భాగ్యలక్ష్మి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్న శ్రీకాంత్, ఎంబీసీ నాయకుడు మీనా గోపి, వెంకటేశ్‌గౌడ్, ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీకాంత్, మారేపల్లి లక్ష్మణ్, ప్రముఖ న్యాయవాది వంశీ కృష్ణ, మంద వెంకటస్వామి, కొండా యాదగిరి, బొమ్మ నరేందర్, బండారు పద్మావతి, గోశిక స్వప్న, పారసాని దుర్గేష్, వైద్యనాథ్, సమితి ఎపి విభాగం నాయకుడు రవీంద్రకుమార్, వివిధ రాజకీయ పార్టీల బీసీ, బహుజన, మైనారిటీ నాయకులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, వివిధ బీసీ కులపెద్దలు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల ఉద్యోగకల్పనకు చిత్తశుద్ధితో కాంగ్రెస్

### వంద రోజుల్లో 30వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత రేవంత్‌కే దక్కింది

### మాజీ ఎమ్మెల్సీలు మోహన్‌రెడ్డి, పూల రవీందర్

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** తెలంగాణలో నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన చేయాలనే చిత్తశుద్ధితో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఈనెల 27న జరుగబోయే పట్టభద్రుల ఉప ఎన్నికలలో కాంగ్రెస్ బలపరిచే అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఓటు వేయాలని మాజీ ఎమ్మెల్సీలు మోహన్‌రెడ్డి, పూల రవిందర్ అన్నారు.

గాంధీభవన్‌లో మీడియాతో వారు మాట్లాడుతూ వందరోజుల పాలనలో 30వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డికి మాత్రమే దేశంలో ఘనత లభించందని వారు కీర్తించారు. ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి కూడా ప్రభు త్వం కృషిచేస్తుందని ఆయన తెలిపారు. స్కూల్ విద్యార్థులకు యూనిఫారం, పుస్తకాలు ఇప్పటికే సరఫరాచేశారని తెలిపారు. పట్టభద్రులు ఎవరికి ఓటు వేస్తే న్యాయం జరుగుతుందో ఆలోచించి ఓటు వేయాలని మోహన్‌రెడ్డి కోరారు.

తీన్మార్ మల్లన్న నిరుద్యోగులకు ప్రభుత్వంకు అనుసంధానంగా ఉంటారని తీన్మార్ మల్లన్న మోహన్‌రెడ్డి అన్నారు. పూల రవిందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వడానికి త్వరలో ప్రభుత్వం కార్యాచరణ చేపడుతోంది అని తెలిపారు. పదేళ్ళలో నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన చెందారు.

# పారిశుధ్య కార్మికురాలిపై ఎస్‌ఎఫ్‌ఓ లైంగిక వేధింపులు

### సెలవు అడిగితే లంచం ఇవ్వాల్సిందే.. లేదంటే ఉద్యోగం ఉండదంటూ బెదరింపులు

### జిహెచ్‌ఎంసి పారశుధ్య విభాగంలో ఆరునెలలుగా లైంగికదాడులు



గాజులరామారం ఎఎస్‌ఎఫ్‌ఓ కిషన్(ఫైల్)

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), మే 23, ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పారిశుధ్య విభాగంలో శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్(ఎస్‌ఎఫ్‌ఎ) రాసలీలల బాగోతం తీవ్ర వివాదాస్పదంగా మారింది. గ్రేటర్ పరిధిలోని గాజుల రామారం సర్కిల్ 26 పారిశుధ్య విభాగంలో కిషన్ శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. కూకట్‌పల్లి సర్కిల్ నుండి బదలీపై వచ్చిన కిషన్ మొదటినుండీ స్థానికంగా వివాదాస్పదంగా మారడంతోపాటు పలుమార్లు ఇతనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు కూడా అందాయి. కూకట్‌పల్లి సర్కిల్ నుండి నాలుగేళ్లక్రితం గాజులరామారం సర్కిల్‌కు బదలీపై వచ్చిన కిషన్ తనకిందపనిచేసే పారిశుధ్య కార్మికులను శారీకరంగా, మానసికంగా తీవ్ర వేధింపులకు గురిచేసేవాడు. ఇదేతరుణంగా ఓ కార్మికురాలిని తీవ్ర మానసిక, శారీరక వేధింపులకు గురిచేయడమే కాకుండా ఆమెను వీడియోలు, ఆడియో రికార్డులుతీసి తాను ఎప్పుడు పిలిచినా రావాలంటూ హుకుం జారీచేసేవాడు. తీవ్ర ఆందోళనకు గురైన సదరు మహిళా పారిశుధ్య కార్మికురాలు కిషన్ ఫోన్‌లో నుండి తనకు సంబంధించిన విడిమోలను తన ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవడంతోపాటు అదే ఫోన్‌ద్వారా ఉన్నతాధికారులకు కూడా పంపింది. అనంతరం సహచర కార్మికులతో కలిసి ఉన్నతాధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదు వారం రోజులక్రితమే అందజేసింది. దీనికి స్పందించిన గాజులరామబారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి కిషన్‌పై సస్పెషన్ వేటువేసి విచారణకు ఆదేశించారు. కిషన్‌పై కఠినచర్యలకు అధికారులు చొరవచూపకపోతే యావత్ జి.హెచ్.ఎం.సి. వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

**మొదటి నుండే కీచకపర్వం..**

గాజులరామారం సర్కిల్ పారిశుధ్య విభాగంలో ఎస్‌ఎఫ్‌గా పనిచేస్తున్న కిషన్ తీరు మొదటినుండీ వివాదస్పదంగా వుండేదని పారిశుధ్య మహిళా కార్మికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. హజరు పట్టికను రోజువారీగా హజరైనవారివి జాబితా తయారుచేసి ఉన్నతాకారులకు పంపించడం కిషన్ విధి. నెలలో ఏరోజైనా విధులకు హజరుకాకపోతే ఉద్దేశపూర్వకంగా వేధింపులకు గురిచేయడంతో పాటు తనదారికి వచ్చేవరకు పథకం ప్రకారం మానసిక, శారీరక హింసలకు పాల్పడేవాడని కార్మికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఉన్నతాదికారులకు ఫిర్యాదు చేస్తే ఉద్యోగం, ఉపాధి ఎక్కడ పోతుందోననే భయంతో గత్యం తరం లేని పరిస్థితిలతో మహిళాకార్మికులు ఎస్‌ఎఫ్‌ఓ దౌర్జన్యాలను భరించాల్సి వచ్చిందననే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాను పిలిచిన చోటుకు ఎన్ని పనులున్నా వదులుకుని రావాలని లేదంటే విధుల నుండి తప్పిస్తానని, గైర్హాజరు వేస్తానని ఆందోళనకు గురిచేసేవాడని తెలిసింది. భవిషత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టి తమకు రక్షణ కల్పించాలని పారిశుధ్య కార్మికులు వేడుకుంటున్నారు.

**ఎస్‌ఎఫ్‌ఒపై చర్యలు చేపడతాం: ఎఎంహెచ్‌ఓ చంద్రశేఖర్‌రెడ్డి**

గాజులరామారం సర్కిల్ ఎస్‌ఎఫ్‌ఓ కిషన్‌పై వచ్చిన ఆరోపణలు, విడియోలతో సహ వచ్చిన ఆరోపణలపై పూర్తి విచారణచేసి తగిన చర్యలు చేపడతామని గాజులరామారం సర్కిల్ ఎఎంహెచ్‌ఓ చంద్రశేఖర్‌రెడ్డి మీడియా సమావేశంలో తెలిపారు. ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేశామని తదుపరి విచారణ అనంతరం కిషన్‌ను విధుల నుండి తొలగింపునకు చర్యలు చేపడు తున్నటున చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.

# టార్గెట్ ప్రపంచ కప్



## బెస్ట్ ప్లేయింగ్ ఎలివన్ విడుదల

## జట్టులో మార్పులు, చేర్పులు నిల్

## ఎవరికి ఏ బాధ్యత అనే దానిపై స్పష్టత

## మెగా టోర్నీకి భారత్ ఫైనల్ టీమ్ కన్ఫర్మ్

**ఢిల్లీ:** ప్రతిష్ఠాత్మక ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్-2024 జూన్ ఫస్ట్ నుండి ప్రారంభం కానుంది. రోహిత్ శర్మ నేతృత్వంలోని టీమిండియా ఈ మెగా టోర్నీకీ సిద్ధమైంది. గత 11 ఏళ్లుగా అందని ఐసీసీ కప్ ఈ సారైనా చే జిక్కించుకోవాల ని భారత్ జట్టు పట్టుదలతో సన్నద్ధమవుతోంది. అందుకు అనుగుణంగా బెస్ట్ ప్లేయింగ్ ఎలివన్‌ను విడుదలైంది. ఎవరు ఏ స్థానంలో ఎటువంటి బాధ్యతలు నిర్వర్తించాలనే దానిపై స్పష్టత వచ్చింది. ఇప్పటికే టీ 20 ప్రపంచ కప్‌లో పాల్గొనే టీమిండియా జట్టును భరత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ప్రకటించింది. ఈ జట్టులో మార్పులు, చేర్పులకు ఈ నెల 25 వరకూ ఐసీసీ అవకాశం ఇచ్చింది. ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లోని చివరి మ్యాచ్‌ల్లో ప్లేయర్ల పెరఫార్మెన్స్ ఆధారంగా టీమిండియా జట్టులో చోటు దక్కిన సంజూ శాంసన్ స్థానంలో రింకూ సింగ్‌ను మార్పు చేయాలని బిసిసిఐ సెలక్టర్ల కమిటీ ఆలోచన చేసింది. అయితే ఆ ప్రతిపాదనను విరమించుకున్నట్లు తెలుస్తోంది. ఇందుకు అనుగుణంగానే ప్రపంచ కప్ టోర్నీ కోసం భారత్ మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ టీమిండియా బెస్ట్ ప్లేయింగ్ ఎలెవన్‌ని తాజాగా విడుదల చేశాడు. టీ 20 వరల్డ్ కప్ టోర్నీకి యువరాజ్ సింగ్‌ను బ్రాండ్ అంబాసిడర్‌గా బిసిసిఐ నియమించింది. దీంతో ఈ సారి టీ 20 ప్రపంచ కప్ కోసం భారత్ జట్టు ప్లేయింగ్ ఎలెవన్ ఎలా ఉంటుందో వెల్లడించాడు. ఈ ఐపీఎల్, 17వ సీజనులో హార్దిక్ పాండ్య పెద్దగా ఆకట్టుకోలేదు. కానీ టీ 20 ప్రంచ కప్‌లో అతను రాణిస్తాన్న నమ్మకం ఉందన్నాడు. అతని బౌలింగ్ సామర్థ్యం, ఫిట్‌నెస్ రెండూ ముఖ్యమైనవని స్పష్టం చేశాడు. అలాగే యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ ప్రపంచ కప్‌లో ఓపెనింగ్ చేయాలని చెప్పాడు. ఇక విరాట్ కోహ్లి మూడో స్థానంలో నిలవాలని పేర్కొన్నాడు. సూర్యకుమార్ యాదవ్‌ను నాలుగో నంబర్‌లో పంపవచ్చని, తాను రైట్, లెఫ్ట్ హ్యాండ్ కాంబినేషన్‌లో వెళతానన్నాడు. ఇది ప్రత్యర్థి బౌలింగ్‌ను కష్టతరం చేస్తుందని తెలిపాడు. ఇక వికెట్ కీపర్ బ్యాటర్‌గా సంజు శాంసన్ లేదా రిషబ్ పంత్ అనే దానిపై స్పష్టత ఇస్తూ తాను ప్లేయింగ్ 11లో రిషబ్ పంత్‌ని తీసుకుంటానన్నాడు. అలాగే సంజు కూడా మంచి ఫామ్‌లో ఉన్నాడని, కానీ రిషబ్ ఎడమ చేతి వాటం కావడంతో భారత్‌కు మ్యాచ్ గెలిచే సత్తా ఎక్కువన్నాడు. గతంలోనూ చేశాడని, అటువంటి ఆటగాడే పెద్ద స్థాయిలో మ్యాచ్ విన్నర్ అవుతాడని చెప్పాడు. కాగా యుజువేంద్ర చాహల్‌ను జట్టులో చూడడం హ్యాపీ ఫీలవుతున్నాన్నాడు. టీ 20 వరల్డ్ కప్ రెండో భాగంలో పిచ్ నెమ్మదించే అవకాశం ఉందని, కాబట్టి జట్టులో కొన్ని ఎంపికలు ఉండటం అవసరమని స్పష్టత ఇచ్చాడు. జస్ప్రిత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, అర్షదీప్ సింగ్ ఉన్నారు కాబాట్టి ఇది నిజానికి బలమైన టీమిండియా జట్టని, కానీ దాన్ని మనం నిరూపించుకోవాల్సి ఉందని పేర్కొన్నాడు.

## ఐపిఎల్‌కు దినేశ్ గుడ్ బై



**ఢిల్లీ:** రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు బ్యాటర్ దినేశ్ కార్తీక్ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు గుడ్ బై చెప్పేశాడు. ప్రస్తుత ఐపీఎల్-2024 రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్ అతనికి చివరిది. ఇదే తన చివరి ఐపీఎల్ అని చెప్పిన కార్తీక్‌కు బుధవారం రాత్రి మ్యాచ్ ముగిసిన తర్వాత డ్రెస్సింగ్ రూమ్ వద్ద తోటి ప్లేయర్లు గార్డ్ ఆఫ్ హానర్ ఇచ్చారు. అలాగే ఐపీఎల్ డిజిటల్ బ్రాడ్ కాస్టర్ తన సోషల్ మీడియా పోస్టులో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు వికెట్ కీపర్‌కు విడ్కోలు చెప్పింది. చేతి గ్లౌజ్‌లను తీసి, తన జట్టు క్రికెటర్లు, అభిమానుల వైపు వాటిని చూపించాడు. స్టేడియం చుట్టూ తిరుగుతూ ప్రేక్షకులకు అభివాదం చేశాడు. తీవ్ర భావోద్వేగానికి లోనవుతున్న కార్తీక్‌ను స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ హత్తుకున్నాడు. దినేశ్ 16 ఏళ్ల క్రితం టీ 20 లీగ్‌లో ఎంట్రీ ఇచ్చాడు. ఈ ఫార్మాట్‌లో అత్యద్భుత ఫినిషర్‌గా అతడికి మంచి గుర్తింపు వచ్చింది. కాగా కార్తీక్ తన ఐపీఎల్ కెరీర్‌లో 257 మ్యాచ్‌లు ఆడి 4842 రన్స్ చేశాడు. దీంట్లో 22 ఫిఫ్టీలు ఉన్నాయి. 17 ఏళ్ల ఐపీఎల్ కెరీర్‌లో అతను 6 ఫ్రాంచైజీల తరపున ప్రాతినిధ్యం వహించాడు. 2011లో పంజాబ్, ఆ తర్వాత ముంబై ఇండియన్స్, గుజరాత్ లయన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, చివరిగా రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు తరపున ఆడాడు. 2008 తొలి ఐపీఎల్‌లో ఢిల్లీ డేర్‌డెవిల్స్ తరపున అతను ఆరంగ్రేట్రం చేశాడు.

## వరల్డ్ పారా అథ్లెటిక్స్‌లో సచిన్‌కు స్వర్ణం



**ఢిల్లీ:** ఇండియా పారా అథ్లెట్, డిఫెండింగ్ ఛాంపియన్ జలారి సచిన్ సర్జేరావు స్వర్ణ పతకాన్ని సాధించాడు. జపాన్‌లోని కోబోలో జరిగిన వరల్డ్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ఈ బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు. మెన్స్ ఎఫ్-46 షాట్‌పుట్‌లో సచిన్ ఇనుప గుండును 16.30 మీటర్ల దూరం విసిరి టాప్ ప్లేస్‌లో నిలిచాడు. దీంతో తన పేరిటే ఉన్న ఆసియా రికార్డు 16.21 మీటర్లను అధిక మించాడు. గత ఏడాది వరల్డ్ పారా అథ్లెట్ ఛాంపియన్‌షిప్‌లో ఈ రికార్డును నెలకొల్పాడు. మెన్స్ క్లబ్ త్రో ఎఫ్-51లో ధరంభీర్ బ్రాంజ్ మెడల్‌ను సాధించాడు. ఐదో రౌండ్‌లో ధరంభీర్ 33.61 మీటర్ల దూరం విసిరి మూడో ప్లేస్‌లో నిలిచాడు. ఓవరాల్‌గా ఇండియా ఖాతాలో 12 మెడల్స్ వచ్చినట్లయింది. వీటిలో 5 స్వర్ణం, 4 సిల్వర్, 3 బ్రాంజ్‌లు ఉన్నాయి. 2023 ఎడిషన్‌తో పోలిస్తే ఈ సారి అదనంగా రెండు గోల్డ్ మెడల్స్‌ను సాధించింది.

## అత్యధిక పరుగుల్లో కోహ్లి అగ్రస్థానం

### ఐపిఎల్ హిస్టరీలో ఏకైక ప్లేయర్‌గా రికార్డు



**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024 టోర్నీలో విరాట్ కోహ్లి రికార్డులు బ్రేక్ చేస్తున్నాడు. ఐపీఎల్‌లో 8000 పరుగులు చేసిన తొలి బ్యాటర్‌గా రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు స్టార్ బ్యాటర్ కోహ్లి రికార్డు సృష్టించాడు. ఐపీఎల్ కెరిర్‌లో 252 మ్యాచ్‌లో కోహ్లి ఈ ఘన సాధించాడు. ఐపీఎల్ లో ఇప్పటి వరకూ ఏ బ్యాట్స్‌మెన్ కూడా ఇలాంటి అరుదైన ఘనత సాధించ లేక పోయాడు. ఐపీఎల్‌లో 6000 పరుగల రికార్డును పూర్తి చేసిన తర్వాత ఇప్పటి వరకూ ఏ ఆటగాడు కూడా కోహ్లిని అధికమించలేకపోయాడు. ఐపీఎల్ చరిత్రలో కోహ్లి 8 సెంచరీలు, 50 అర్థ సెంచరీలు చేశాడు. ఐపీఎల్‌లో అతని అత్యుత్తమనఇన్నింగ్స్ 113 నాటౌట్. ఐపీఎల్-2024 టోర్నీలో ఇప్పటి వరకూ ఆడిన 15 మ్యాచ్‌ల్లో 738 పరుగులు, 5 అర్థ సెంచరీలు, ఒక సెంచరీ చేశాడు. ఇక ప్రస్తుత ఐపీఎల్-2024లో ఎలిమినేటర్‌కు సంబంధించి రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కోహ్లి తన స్థాయికి తగినట్లుగా ఆడలేకపోయాడు. 24 బంతుల్లో కేవలం 33 పరుగులు, 3 ఫోర్లు, ఒక సిక్స్ ఉన్నాయి. ఇక ఇండియన్ ప్రీమియర్ లీగ్ టోర్నీల్లో ఇప్పటి వరకూ జరిగిన మ్యాచ్‌లకు సంబంధించి అత్యధిక పరుగులు చేసిన టాప్ 10 బ్యాటర్ల జాబితాలో శిఖర్ ధావన్ 6769 పరుగులతో రెండో స్థానంలో ఉన్నాడు. అలాగే 6628 పరుగులతో రోహిత్ శర్మ మూడో సాథనంలో, 6565 పరుగులతో డేవిడ్ వార్నర్ నాలుగో స్థానంలోను, 5528 పరుగులతో సురేష్ రైనా 5వ స్థానంలో ఉన్నాడు. అలాగే 5243 పరుగులతో మహేంద్ర సింగ్ ధోనీ 6వ స్థానం, 5162 పరుగులతో ఏబీ డివిలియర్స్ 7వ స్థానం, 4965 పరుగులతో క్రిసన గేల్ 8వ స్థానం, 4952 పరుగులతో రాబిన్ ఊతప్ప 9వ స్థానం, 4831 పరుగులతో దినేష్ కార్తిక్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ టోర్నీల్లో అత్యధిక పరుగులు చేసిన టాప్ టెన్ బ్యాటర్ల జాబితాలో 10వ స్థానంలో ఉన్నాడు.

## వరల్డ్ కప్‌లో ఫైనల్స్‌లోకి జ్యోతి టీమ్



**ఢిల్లీ:** వరల్డ్ కప్ స్టేజ్-2లో ప్రపంచ నంబర్ వన్ ఇండియా ఆర్చరీ టీమ్ తమ సత్తా చాటింది. దక్షిణ కొరియాలోని యెచియాన్‌లో జరిగిన విమెన్స్ కాంపౌండ్ సెమీస్‌లో జ్యోతి సురేఖ-ఫర్నిత్ కౌర్-అదితి స్వామితో కూడిన ఇండియా త్రయం 233-229తో వరల్డ్ నాలుగో ర్యాంకర్ అమెరికాను ఓడించి ఫైనల్లోకి దూసుకెళ్లింది. క్వాలిఫయింగ్ రౌండ్‌లో రెండో ప్లేస్‌లో నిలిచిన ఇండియా టీమ్ క్వార్టర్ ఫైనల్లో 236-234తో ఇటలీపై నెగ్గింది. ప్రియాన్ష-ప్రథమేశ్-అభిషేక్ వర్మతో కూడిన ఇండియా మెన్స్ టీమ్ తృటిలో బ్రాంజ్ మెడల్‌ను మిస్ చేసుకుంది. ఆస్ట్రేలియాతో జరిగిన ఈ మ్యాచ్‌లో ఇండియా 133-133తో స్కోరును సమం చేసింది. దీంతో ఇరు జట్ల మధ్య షటాఫ్ నిర్వహించగా, ఆస్ట్రేలియా 10 స్టార్-10తో విజయం సాధించింది.

## ఆర్‌బిఐ 24 టన్నుల బంగారం కొనుగోలు!



**ముంబై, మే 23:** భారతీయ రిజర్వ్ బ్యాంకు 2024 జనవరి-ఏప్రిల్ మధ్య కాలంలో 24టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. 2023 యేడాదిలో చేసిన మొత్తం కొను గోళ్లు 16 టన్నుల కంటే ఇది చాలా ఎక్కువ. ఏప్రిల్ 26, 2024 నాటికి ఆర్‌బిఐ వద్ద విదేశీ మారక నిల్వల్లో భాగంగా 827.69 టన్నుల బంగారం ఉన్నట్లు ఆర్‌బిఐ నివేదించింది. 2023 డిసెంబర్ చివరి నాటికి అది 803.6 టన్నులుగా ఉంది. ఇండియా మొత్తం విదేశీ మారక నిల్వల్లో బంగారం వాటా డిసెం బరు 2023చివరి నాటికి 7.75 శాతంగా ఉందని ఆర్‌బిఐ చెప్పింది. అది ఏప్రిల్ 2024 చివరి నాటికి 8.7 శాతానికి పెరిగింది. ఇటీవల గోల్డ్ ధర పెరగడం తో రిజర్వ్ బంగారం విలువ అధికమైంది. అభివృద్ధి చెందుతున్న దేశాల సెంట్రల్ బ్యాంకుల మాదిరిగానే కరెన్సీ అస్థిరతను కట్టడి చేసేందుకు ఆర్‌బిఐ పసిడి నిల్వలను పెంచుకున్నట్లు తెలిపింది. 'పెరుగుతున్న అంతర్జాతీయ అనిశ్చితులు, భౌగోళిక అస్థిరతల వల్ల అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ ఆర్థిక వ్యవస్థను పటిష్టపరుచుకోవాలని భావిస్తున్నాయి. దాంతో సెంట్రల్ బ్యాంకులు తమ వద్ద ఉన్న క్యాష్ రిజర్వ్‌లను వివిధ మార్గాల్లో నిల్వ చేస్తున్నాయి. అందులో ప్రధానంగా బంగారంవైపు మొగ్గు చూపుతున్నాయి. 2024 మొదటి త్రైమాసికంలో ప్రపంచవ్యాప్తంగా సెంట్రల్ బ్యాంకులు 290 టన్నుల బంగారాన్ని కొను గోలు చేశాయి. మొత్తం ప్రపంచ పసిడి డిమాండ్‌లో నాలుగితంట ఒక వంతు వాటా ఈ బ్యాంకుల వద్దే ఉంది. ఏదైనా అనిశ్చితి ఎదురైతే దేశ ఆర్థిక వ్యవస్థను కాపాడేది బంగారమేనని అన్ని దేశాలు విశ్వసిస్తున్నాయి' అని ఆర్‌బిఐ ఆర్థికవేత్తలు నెలవారీ బులెటిన్ విడుదల చేశారు. భారత్ లో బంగారిన్న ప్రధానంగా వినియోగిస్తున్నప్పటికీ ఆర్‌బిఐ చాలా కాలం పాటు పసిడి నిల్వలను భారీగా కూడబెట్టలేకపోయింది. 1991లో విదేశీ మారకద్రవ్య సంక్షోభం సమయంలో బంగారం నిల్వల్లో చాలాభాగం తాకట్టుపెట్టి ఆర్‌బిఐ విమర్శలు ఎదు ర్కొంది. అప్పటి నుంచి క్రమంగా బంగారం రిజర్వ్‌లను పెంచుకుంటోంది. కరోనా తర్వాత 2022లో పసిడి కొనుగోలుపై దూకుడుగా వ్యవహరించింది. జనవరి 2024 నుంచి కొనుగోలు కార్యకలాపాలను మరింత పెంచింది.

## సరికొత్త గరిష్టాలకు సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, మే 23:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురు వారం భారీ లాభాల్లో ముగిసాయి. ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు, ఆర్‌బిఐ డివిడెండ్, ఐటి, బ్యాంకింగ్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో ఒక్కసారిగా భారీ లాభాల్లోకి దూసుకెళ్లాయి. ఈ క్రమం లోనే సెన్సెక్స్, నిఫ్టీ సరికొత్త జీవనకాల గరిష్టాలను నమోదు చేశాయి. సెన్సెక్స్ దాదాపు 12 పాయింట్లు లాభపడగా, నిఫ్టీ 22,900 పాయింట్ల ఎగువన ముగిసింది. చివరికి సెన్సెక్స్ 1196.98 పాయింట్లు పెరిగి 75,418.04 పాయింట్లు వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 369.85 పాయింట్లు పెరిగి 22,967.65 పాయింట్ల వద్ద నిలిచింది. ఇంట్రాడేలో నిఫ్టీ 22,993.60 పాయింట్ల వద్ద కొత్త రికార్డులను నెలకొల్పింది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి వంటి షేర్లు మినహా అన్ని షేర్లూ లాభపడ్డాయి. ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్ అంచనాలను మించి ఆర్‌బిఐ తాజాగా కేంద్రానికి డివిడెండ్ ప్రకటించడం సూచీల పరుగుకు కారణమైంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా



రూ.2.11 లక్షల కోట్లను ఆర్‌బిఐ ప్రభుత్వానికి అందిం చనుంది. ఈ మొత్తం కేంద్రం తన ద్రవ్య లోటు పూడ్చుకోవడానికి ఉపయోగపడనుంది. ఆర్‌బిఐ నుంచి రూ.లక్ష కోట్లు వస్తాయని మార్కెట్ ముందుగా అంచనా వేసింది. అంతకు డబుల్ డివిడెండ్ ఆర్‌బిఐ ప్రకటించడం విశేషం. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నిల సమయం తుదిదశకు చేరుకుంది. తొలినాళ్లలో పోలింగ్ తగ్గడం ఇన్వెస్టర్లలో ఆందోళన వ్యక్తమైంది. ఐదు దశల పోలింగ్ ముగిసిన నేపథ్యంలో మరోసారి స్థిరమైన ప్రభుత్వమే ఏర్పడొచ్చన్న అంచనాలు బలపడడం ఇన్వెస్టర్ల లో ఉత్సాహం నింపింది. ఇదే ఆందోళనలతో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు కూడా అమ్మకాలకు దిగారు. తాజాగా దేశీయ మార్కెట్లలో కొను గోళ్లకు దిగడం సూచీల పరుగుకు కారణమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. తాజాగా హెచ్‌ఎస్ బిసి వెలువరించిన డేటా కూడా సూచీలు రాణించ డానికి మరో కారణం. దేశంలో ఎగుముతలు పెరిగాయని, మే నెలలో ఉద్యోగ కల్పన 18యేళ్ల గరిష్టానికి చేరడమూ మరో పాజిటీవ్ అంశమని నిపుణులు భావిస్తున్నారు.

## సెన్సెక్స్‌లోకి అదానీ ఎంటర్‌ప్రైజెస్!




**ముంబై, మే 23:** బిఎస్ఇ సెన్సెక్స్ సూచీలో అదానీ ఎంటర్‌ప్రైజెస్ చోటు దక్కించుకునే అవకాశాలు బలంగా ఉన్నా యని ఐఐఎఫ్ఎల్ ఆల్టర్నేటివ్ రీసెర్చ్ వెల్లడించింది. సూచి అర్ధవార్షిక పునర్వ్యవస్థీకరణలో భాగంగా విప్రో స్థానంలో అదానీ కంపెనీ వచ్చి చేరే అవకాశం ఉందని అంచనా వేసింది. అదే జరిగితతే సెన్సెక్స్ సూచీలో చేరిన తొలి అదానీ గ్రూప్ కంపెనీగా ఎఇఎల్ నిలుస్తుం ది. మే 24న సెన్సెక్స్ సూచీలోని కంపెనీలో పునర్వ్యవస్థీ కరణపై అధికారిక నిర్ణయం వెలువడనుంది. జూన్ నుంచి ఈ మార్పులను అమలుచేస్తారు. వాస్తవానికి అదానీ ఎంటర్‌ప్రైజెస్ 2023లో సూచీలో చేరుతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేశారు. కానీ హిండెన్‌బర్గ్ నివేదిక దానికి గండి కొట్టింది. సెన్సెక్స్‌లో అదానీ చేరికతో ఈ ఇండెక్స్‌ను ట్రాక్ చేసే పాసివ్ ఫండ్స్ నుంచి దాదాపు రూ.వెయ్యి కోట్ల వరకు చేరే అవకాశం ఉందని ఐఐఎఫ్ఎల్ రీసెర్చ్ అంచనా వేసింది. ఎఇఎల్ స్టాక్ జనవరి నుంచి 10 శాతానికిపైగా పుంజుకుంది.

## ఓయో ఐపిఒ లేనట్లే?


**ముంబై, మే 23:** ఓయోమాతృ సంస్థ ఒరావల్ స్టే సెబీకి దాఖలు చేసిన డ్రాఫ్ట్ ప్రాస్పెక్టస్‌ను అధికారికంగా ఉపసంహ రించుకుంది. జపాన్‌కు చెందిన సాఫ్ట్‌బ్యాంకు ఒరావల్ స్టే పెట్టుబడి పెట్టింది. ఓయో మార్చి 2023లో సెబీకి కాన్ఫిడెన్షియల్ ఫైలింగ్ రూట్ కింద తన పత్రాల ను దాఖలు చేసింది. కానీ దరఖాస్తును వెనక్కు తీసు కుంది. కంపెనీ తనఐపిఒ దరఖాస్తును ఉపసంహరించుకోవడం ఇది రెండో సారి. ఇప్పుడు కంపెనీ ప్రైవేట్ పెట్టుబడిదారుల నుంచి పెట్టుబడులు సేకరించే అవకాశం ఉంది. ప్రైవేట్ ఇన్వె స్టర్లు ఈక్విటీని 4 బిలియన్ డాలర్ల వరకు పెంచడానికి కంపెనీని సంప్ర దించాలని ట్రావెల్ టెక్నాలజీ ప్లాట్‌ఫామ్ ఓయో వ్యవస్థాపకుడు రితేష్ అగర్వాల్ చెప్పారు. ఓయో స్నేహపూర్వక పెట్టుబడిదారులచే కూడా సంప్రదించింది. దాని రుణాన్ని తగ్గించడానికి, ఓయో ఒక చిన్న ఈక్విటీ రౌండ్‌ను 3-4 బిలియన్ డాలర్లు లేదా రూ.38-45 విలువతో సమీకరించాలని చూస్తోంది అని పేర్కొన్నారు. 2023 -24 సంవత్సరం సాఫ్ట్‌బ్యాంకు మద్దతుగల ఓయోకు మొదటి నికర లాభదాయక సంవత్సరం, దీనిలో రూ.99.6 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. మొత్తం ఆర్థిక సంవత్స రంలో ఓయో ఏకీకృత ఎబిటా రూ.888 కోట్లను నమోదు చేసిందని వర్గాలు తెలిపాయి. 2022-23 ఆర్థిక సంవత్స రంలో ఇది 274 కోట్ల రూపాయలుగా ఉంది. ఓయో తన ఐపిఒ ఆమోదం కోసం మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి వద్ద మళ్లీ ముసాయిదా పత్రాలను దాఖలు చేయాలని యోచిస్తున్నట్లు తెలిసింది.

## ఈ సిఇఒ వేతనం రూ.1,260 కోట్లు!

**వాషింగ్టన్, మే 23:** ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో అత్యధిక వేతనాలు పొందుతున్న సిఇఒల్లో భారత సంతతికి చెందినవారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. పాలో ఆల్టో నెట్‌వర్క్స్ సిఇఒ, భారత సంతతికి చెందిన నికేశ్ అరోరా 2023లో అమెరికాలో అత్యధిక వేత నం పొందిన సిఇఒగా రెండో స్థానంలో నిలిచారు. బ్రాడ్‌కామ్ సిఇఒ హాక్ టాన్ 162 మిలియన్ డాలర్ల వేతనంతో అగ్రస్థానంలో ఉండగా, రెండో స్థానంలో ఉన్న నికేశ్ అరోరా వేతనం 151.43 మిలియన్ డాలర్లు. వాల్ స్ట్రీట్ జర్నల్ ప్రచురించిన విశ్లేషణ ప్రకారం, అత్యధిక వేతనం పొందిన టాప్ 500 సిఇఒలలో 17మంది భారతీయ సంతతి వ్యక్తులు ఉన్నారు. అడోబ్‌కు చెందిన శంను నారాయణ్ అత్యధిక వేతనం పొందుతున్నభారతీయ సంతతి కి చెందిన సిఇఒగా రెండవ స్థానంలో ఉన్నారు. మొత్తంమీద 11వ ర్యాంకును పొందారు. నారాయణ్ వేతనం 44.93 మిలియణ్ డాలర్లు. ఇక మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ 24.40 మిలియన్‌డాలర్ల వేతనం పొందగా ఆల్ఫాబెట్ సిఇఒ భారత్‌లో జన్మించిన సుందర్‌పిచాయ్ 8.80 మిలియన్ డాలర్లు వార్షిక వేతనం అందుకున్నారు. ఢిల్లీ ఎయిర్‌ఫోర్స్ పబ్లిక్ స్కూల్‌లో చదువుకున్న నికేశ్ అరోరా మొట్టమొదటిసారిగా గూగుల్‌లో చీఫ్‌బిజినెస్ ఆఫీసర్‌గా అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించారు.

## 'టాటా ప్లే' ఇక పూర్తిగా టాటాలదే..డిస్నీతో డీల్!

**వాషింగ్టన్, మే 23:** టాటా ప్లేలో తమ పూర్తి వాటాలను విక్రయించేందుకు వాల్ట్ డిస్నీ సిద్ధమైంది. ఈ మేరకు ఇరు సంస్థల మధ్య ఒప్పందం కుదిరినట్లు వెల్లడైంది. అమెరికా మీడియా కంపెనీ వాల్ట్ డిస్నీ తమ భారత కార్యకలా పాలను రిలయన్స్ ఇండస్ట్రీస్ మీడియా వ్యాపారాల్లో విలీనం చేస్తున్న విషయం విదితమే. వాటిపై దృష్టి సారించడం కోసమే డిస్నీ ఈ నిర్ణయం తీసుకు న్నట్లు తెలిసింది. గత నెల టాటా ప్లేలో టాటా సన్స్ తమ వాటాను 70శాతానికి పెంచుకుంది. సింగపూర్ ప్రభుత్వ పెట్టు బడుల సంస్థ టెమాసెక్ నుంచి 100 మిలియన్ డాలర్లకు 10 శాతం వాటా లను సొంతం చేసుకుంది. ఈ పరి ణామం తర్వాత టాటా ప్లే, టాటాగ్రూప్, డిస్నీ మధ్య 70.30 జాయింట్ వెంచర్‌గా మారింది. తాజా ఒప్పందంలో భాగంగా డిస్నీ తమ ఆధీనంలోని 30 శాతం వాటాను టాటా గ్రూప్‌నకు విక్రయించి నట్లు తెలిసింది. దీంతో 'టాటా ప్లే' పూర్తి స్థాయి టాటాకంపెనీగా మారనుంది. టాటాప్లేను 2001లో టిఎఫ్‌సిఎఫ్‌తో కలిసి జాయిం ట్ వెంచర్‌గా ఏర్పాటు చేశారు. సెటాప్ బాక్స్ ద్వారా టివి ప్రసా




రాలు, యాప్ ద్వారా ఒటిటి సేవలను అంది స్తోంది. దేశవ్యాప్తంగా 2.3 కోట్ల కనెక్షన్లు ఉన్నట్లు టాటా సన్స్ వెల్లడించింది. కరోనా మునుపటితో పోలిస్తే టాటా ప్లే విలువ 3 బిలియన్ డాలర్ల నుంచి బిలియన్ డాలర్లకు పడిపోయింది. అయినప్పటికీ, ఆ గ్రూప్ కంపెనీల్లో కీలక వ్యాపారంగా కొనసాగుతోంది.

# వాణిజ్యం

## ఐటిసి నికరలాభాలు రూ.5120.55 కోట్లు

**ముంబయి, మే 23:** వినియోగరంగ ఉత్పత్తుల సంస్థ ఐటిసి గురువారం నాలుగో త్రైమాసిక ఫలితాలను వెల్లడించింది. నికర లాభాలు 5,120.55 కోట్లుగా నమోదుచేసింది. అంతకు ముందు ఏడాది ఇదేకాలంలో 5335.23కోట్లు ఆర్జించిన కంపెనీ ఈ ఏడాది స్వల్పంగా తగ్గు దల నమోదు చేసింది. కంపెనీ నికర రాబడు లు 19,484.50 కోట్ల నుంచి 19,446.49



కోట్లకు చేరింది. రాబడులు 0.2శాతం రాబడు ల్లో క్షీణత నమోదుచేసింది. కంపెనీబోర్డు తుది విడత డివిడెండ్‌ను 7.50 రూపాయలు ప్రకటిం చింది. ఒకరూపాయి షేరుకు 7.50 ప్రకటించి నట్లు వెల్లడించింది. తుదివిడత డివిడెండ్‌ను వచ్చే జులై 29నుంచి 31 తేదీల మధ్యలో పంపిణీచేస్తామని ప్రకటించింది. ఐటిసి షేర్లు 442.75 రూపాయలుగా బిఎస్ఇలో ట్రేడ్ అయ్యాయి. కంపెనీ నాలుగోవిడత త్రైమాసిక పలితాలు షేర్లపై కొంతమేర ప్రభావం చూపిం చాయని నిపుణుల అంచనా.

## ఇండిగో నికరలాభం రూ.1894.82 కోట్లు

**ముంబయి, మే 23:** ప్రైవేటురంగ త్రైమాసిక సంస్థ ఇండిగో నాలుగోత్రైమాసికంలో నికర లాభం 1894.82 కోట్లుగా ప్రకటించింది. అంతకుముందు ఏడాది ఇదేకాలంలో 919.20 కోట్లు ఆర్జించిన కంపెనీ ఈ ఏడాది గణనీ యంగా పెంచుకోగలిగింది. కంపెనీ రాబడుల్లో కూడా 25.9శాతం పెరిగి 14,160.06 కోట్ల నుంచి 17,825.27 కోట్లకు పెంచుకోగలిగింది. ఇండిగో కంపెనీషేర్లు ట్రేడింగ్ ముగిసే సమయా నికి రూ.4414.90లుగా కొనసాగుతున్నాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.